

website : www.yagnopaveetham.co.in e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
జూలై 2013 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-
లోపల 8 పేజీల వధూవరుల సమాచారం కలదు.
యజ్ఞోపవీతం పాఠకులకు "గురుపౌర్ణమి" శుభాకాంక్షలతో...
మయూర్
మయూర్ లిక్విడ్ బ్లూ వారి విశిష్ట ఉత్పత్తులు
ఉచితం



**శ్రీ సాయి సమాధి శతాబ్ది ఉత్సవాల సందర్భముగా సాయిసన్నిధి పత్రిక అందిస్తున్న కానుక !**

ఈ ఆఫర్ ఈ జూలై 18 వరకు మాత్రమే.

5 సం॥రాలు సాయిసన్నిధి మాస పత్రిక చందా రూ. 950/- చెల్లించిన వారికీ
శ్రీ పత్తి నారాయణరావు గారు రచించిన శ్రీ సాయి సచ్చరిత్రము పారాయణ గ్రంథం
+ బాబా కలర్ ఫోటో (రూ. 100/- విలువ చేసే) ఉచితంగా
మీకు కొరియర్ / రిజిష్టర్ పోస్టులో పంపబడును.

చిరునామా : సాయిసన్నిధి, 5/51, శివాలయం వీధి,
మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595 కు పంపగలరు.

SBI Online A/c. No. 30760713875 IFS Code : SBIN0012918 కు పంపవచ్చు లేదా
PAYTM - 9966250595 కు పంపవచ్చు. ఇదే నెంబరుకు మీ చిరునామా ను SMS చేయవచ్చు.

**యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.**



+



= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే** బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక**

**ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :**

| | |
|---|---|
| 1.దేశభక్తి | 2.హిందుత్వం |
| 3.ఆస్తికత్వం | 4.సదాచారాల సంరక్షణ |
| 5.వేదాల పరిరక్షణ | 6.శీలత |

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

**యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు**

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.Online A/C No:
నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No:
నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,
S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.60/- చెల్లించవలెను.

**యజ్ఞోపవీతం పత్రిక్కి చందా రూ.250/-**
**Paytm ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు!డి.డి.లు/చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**


వివరాలకు : యజ్ఞోపవీతం,
5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా.
సెల్: 9966250595/9440458966.
ప్రకటనదారులు కూడా పైచిరునామాను సంప్రదించగలరు.
సెల్:9440458966.
ఫోన్: 08596-222325./08596-222216.

ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.



**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

సంపుటి : 15(9) జులై - 2018 సంచిక : 4

## విషయసూచిక


| | |
|---|---|
| లేఖలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| ఆగష్టు ముహూర్తాలు,ఆగష్టు,సెప్టెంబరు,అక్టోబరు | |
| పండుగలు,సెలవులు | : 6 |
| తొలిపార్లమెంటు సభ్యులు శ్రీతిలక్ కన్నుమూత | : 7 |
| "కోట"రీలో ఏ.పి.బ్రాహ్మణ కార్పొరేషన్ | : 8 |
| పేపర్ టైగర్స్ | : 9 |
| తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ హీరో"శర్మాదిగ్రేట్" | : 10 |
| రమణదీక్షితులపై ఎందుకింత కక్ష తిరుమలేశా! | : 11 |
| ఇదేం పాలనబ్బా ఆనందసూర్యా! | : 12,13 |
| వార్తలు | : 14 |
| రెవిన్యూకు ఆలయాలు | : 15 |
| ధారావాహిక:బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 16 |
| యజ్ఞోపవీతం -వివాహ బంధం (8పేజీల అనుబంధం) | : 17 నుండి 24 వరకు |
| ధారావాహిక:: ఉపనిష్కథలు-శ్వేతకేతు-ప్రవాహణుడు | : 25,26,27 |
| ధారావాహిక:: వికాశమంత్రాలు | : 27 |
| ధారావాహిక: వ్యక్తిత్వ వికాసం- మునివర్యులు పట్టిన తిలదానం | : 28 నుండి 30 వరకు |
| ధారావాహిక: మహనీయులు: విజయకృష్ణగోస్వామి | : 31 |
| బిజినస్ ఐడియాలు మీకోసమే! | : 32 |
| ధారావాహిక:: మహిళాపేజి - అద్దం పుట్టుక | : 33 |
| ధారావాహిక:ఆరోగ్య యజ్ఞం-హార్ట్ ఎటాక్ వచ్చే నెలముందు | |
| మనలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి? | : 34 |
| ధారావాహిక: ఉద్యోగ సమాచారం | : 35 |
| ధారావాహిక: చిన్నారుల పేజి- ఎన్నడూ పరుష్యపుమాటలు మాట్లాడవద్దు | : 36 |
| ధారావాహిక: జులై నెల రాశిఫలాలు | : 37,38 |
| క్లాసిఫైడ్స్ | : 38 |


email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.co.in

గమనిక: ఈపత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి పబ్లిషర్‌కు గాని, ఎడిటర్‌కు గాని సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము. - సంపాదకులు

# యజ్ఞ లేఖలు

**ఆర్యా!** " మీ యజ్ఞోపవీతం జూన్ సంచికలో" **బ్రాహ్మణౌన్నత్యము** " శీర్షిక రచనలో భృగుమహర్షి గురించి వ్యాస రచన చేస్తూ త్రిమూర్తులలో బ్రహ్మ, రుద్రుల కంటే విష్ణువే గొప్పవాడని చెప్పినట్లు వ్రాశారు. త్రిమూర్తులు ఒకటే నన్న కనీస విషయ పరిజ్ఞానం కూడా లేదు. ఆ రచయిత త్రిమూర్తులకు మూలమైన శివుడే నిరాకారుడు. నిర్గుణుడు పరదైవం శివుడంటే ఎవరో కూడా తెలియని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ఒక కట్టు కథ. శివునికి గాని శివ లింగమునకు ఎటువంటి శాపములేదు. ఇది శివద్వేషులకట్టు కథ. శివలింగము స్వయంభువము. ఇక నైనా ఇటువంటి అజ్ఞానపూరితమైన వ్యాసాలను, రచనలను ప్రచురించవద్దని ప్రోత్సహించవద్దని కోరుచు న్నాము.
-శ్రీవెంకటనాగేంద్రప్రసాద్,హైదరాబాద్, **వీరి లేఖకు రచయిత శ్రీమేరకపూడి సీతాపతిరావుగారి ఈ సమాధానం-**

బ్రాహ్మణోన్నత్య శీర్షిక ఉద్దేశ్యము బ్రాహ్మణుల గొప్పదనం వివరిస్తూ ఇంత గొప్ప వారైన మనము సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని వివరిస్తుందేగాని ఎవరినీ కించపరచదు. తక్కువ చేయదు మరొక పేరెత్తదు. ముందుగా పాఠకులు విమర్శకులు దీనిని గమనించ కోరుతున్నాడీ రచయిత. భృగుమ విషయంలో చెప్పినది పురాణాల్లో ఉన్నదే. పద్మావతి శ్రీనివాసుల పరిణయానికి భృగుమ కథ ఆధారము. ఇదిలోక విదితం. శక్తి ఒకటే. అది మార్పు చెందినపుడు వివిధ రూపాలవుతుంది. ఆ రూపాలలో ఎక్కువ తక్కువలుండవచ్చు. ఏ దేవత పేరుతో ఉన్న పురాణం ఆ దేవత గొప్పదని మిగిలినవన్నీ ఆ దేవతకు తక్కువని వివరిస్తుంది. అంత మాత్రాన అతి తక్కువనిగాదు. శివుడు స్వయంభువే. ఎవరు కాదనరు. శివుడిని ప్రతిమా రూపంలో కంటే లింగరూపంలో అర్చించటమే గొప్ప ఫలితమిస్తుందని భారతంలో ద్రోణపర్వంతో కనిపిస్తుంది. ఋషుల ప్రతినిధిగా వెళ్లిన భృగువు త్రిమూర్తులను పరీక్షించిన కథలో కవి ఉతం. ఒకే కథ. ఒకే విషయం వివిధ పురాణాల్లో వివిధ విధాలుగా కనిపిస్తుంది. దేనిని నమ్మాలో పాఠకులే నిర్ణయించుకోవాలి. ఈ శీర్షికలో ఆధారికమైన విషయాలే ఉంటవి." **అర్థంలేని" రాతలుండవు.** పాఠకులు గమనించగలరు. శివుడు తక్కువని విష్ణువు ఎక్కువని ఈ రచయిత చెప్పదు. లోకంలో ప్రచారంలో ఉన్న కథే చెప్పబడింది. గమనించగలరు.

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

**శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924**
**శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.**
**శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.**
**శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.**
**శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.**
**శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.**

### విలేకరులు

**శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.**
**శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.**
**శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,**
**శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.**
**శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.**
**శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.**
**శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.**
**శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.**
**శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.**
**శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,నెల్లూరు,సెల్:9000744463**
**శ్రీఇసకపల్లి నాగరాజు,అద్దంకి,ప్రకాశం జిల్లా,సెల్:9700042625.**

***గమనిక:* ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.**

## యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వార్షిక చందాలు ఇక్కడ చెల్లించవచ్చు.

హైదరాబాద్‌లో - శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్ ,సెల్: **9963203924.**
హైదరాబాద్‌లో - చందానగర్,హైదరాబాద్,సెల్: **7702221053.**
తమిళనాడులో - పోరూరు,మద్రాసు,సెల్:**9500039386.**
నెల్లూరులో- శ్రీకామేశ్వరప్రసాద్-సెల్: **9492933026,8309768129.**
ఒంగోలులో -ఖద్దర్‌రోడ్ సెల్:**8886133123.**
వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

**జూన్ నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు**


మా ప్రతినిధి శ్రీలోకా రమేష్‌చంద్ర,కనిగిరి -2వార్షిక చందాలు
మా ప్రతినిధి శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి - 2వార్షిక చందాలు.
అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం,త్రిపురాంతకం--2 వార్షిక చందా.
వీరందరికీ ధన్యవాదాలు!

## యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు -

**S.B.I.Online A/C No:**
**నెం:30186257961For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No:**
**నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,**
**పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపవచ్చు లేదా**

**Paytm ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు! డి.డి.లు/ చెక్కులు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు. లేదా ఓరుగంటి అశ్వద్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం. **3038427696**,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును. ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు **9440458966** కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి,మీచిరునామా పంపండి!
-సంపాదకులు

గాయత్రీ యంత్రము






## సంపాదకీయం

# నిర్వీర్యమవుతున్న బ్రాహ్మణ సంఘాలు!

బ్రాహ్మణుల యోగక్షేమాలు పట్టకుండా రాజకీయపార్టీలు,బ్రాహ్మణ సంఘాల తారతమ్యాలు,వర్గబేధాలు చూసుకుంటూ,ఒకరినొకరిని తిట్టుకుంటూ బ్రాహ్మణ సంఘాలు నిర్వీర్యమవుతున్నాయని తెలుపడానికి చింతిస్తున్నాము.

ఇందుకు కారణం ఏమిటి? మనలో ఐకమత్యం కొరవడడమే. యాదవ కుల వినాశనానికి యాదవులే కారణమైంది. అది శాపం. మనకూ శాపమేమో మరి. ఇద్దరు బ్రాహ్మణులు ఒక అభిప్రాయానికి రారు. ఇలా ఏకాభిప్రాయం కదురితే అతను చెప్పిన మాట తాను సరే అనడానికి మనకు 'ఇగో" అడ్డొస్తుంది. దీనికి తోడు ఆనందసూర్యలాంటివారు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ కావవడంతో రాజకీయపార్టీ అతిగా పూసుకోవడంతో,అదేపార్టీకి చెందిన ప్రత్యర్ధి వర్గం పోరును సాగిస్తున్నారు. మరొక రాష్ట్రస్థాయి సంఘం మరోపార్టీకి కొమ్ముకాస్తుంది. ఇలా రకరకాల కారణాల చేత బ్రాహ్మణులు అతీగతీలేని స్థితి ఏర్పడింది.

రమణదీక్షితుల విషయంలో ఒక సంఘం ఆయన్ను సమర్ధిస్తే,మరొక సంఘం బండబూతులు తిట్టింది. ఒకరు తెలుగుదేశంపార్టీవారు,మరొకరు వై.యస్.ఆర్.పార్టీవారు ఇలా తామున్న పార్టీకి అనుకూలంగానే వ్యవహరించారు కానీ, మన బ్రాహ్మణుడిని మనం సమర్ధించడమనేది చేయలేకపోయారు. నిజంగా ఆలోచిస్తే ఒక్క బ్రాహ్మణుడిని ఇంతలా హింసించడం ఎంతవరకు సబబు? ఇలా అన్యకులాలు చేయగలవా?ఎన్నటికీ చేయరు. అంతెందుకు తిరుమల తిరుపతి దేవస్థాన ఛైర్మన్‌గా నియమితులైన పుట్టా సుధాకర్ అన్యమత ప్రచారకుడని ఎలుగెత్తి సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా విమర్శలు వచ్చాయి.టీ.విలలో చర్చలు జరిగాయి. శివస్వామి వంటివారు గళమెత్తి ఎలుగెత్తి విమర్శించారు. కానీ యాదవులు తమ కులస్థుడికి టి.టి.డి ఛైర్మన్ పదవి తొలిసారిగా వస్తే అన్యకులస్థులు,శివస్వామి వంటివారు అనవసరంగా విమర్శిస్తున్నారని, శివస్వామిపై దాడులు జరుపడానికి కూడా సాహసించారు.కానీ మన బ్రాహ్మణులు అలా లేరు. ఇది మన దౌర్భాగ్యం కాదా? రమణదీక్షితుల విషయంలో రాష్ట్రప్రభుత్వం,తెలుగుదేశంపార్టీ కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్నారు. ఇంది ఎంతవరకు ధర్మమో ఒక్కసారి ఆలోచించండి. ఇది మనల్ని మనం నిర్వీర్యం చేసుకోవడం కాదా? చింతమనేని ప్రభాకర్ అనే శాసనసభ్యుడు తమకు జరిగిన విషయాన్ని చెప్పుకోవడానికి వెళ్తే ఆయనపై దాడి చేయడం జరిగింది. పేద బ్రాహ్మణుడైన అతనిపై దాడి జరిగిందంటూ వాట్సాప్‌లో వీడియోలతో సహా సాక్ష్యాలు ఉంటే, తెలుగుదేశంపార్టీకి చెందిన వారు అతను బ్రాహ్మణుడు కాడని "ఫేక్ న్యూస్" అని అదే వాట్సాప్‌లో ప్రచారం చేశారు. అంటే మనం ఎంతో సిగ్గుపడాలి. దాడి చేయడం ఖండించాలి. అతను బ్రాహ్మణుడైతే ఎక్కువగా స్పందించాలి. బ్రాహ్మణుడు కాకపోయినా చింతమనేని ప్రభాకర్ దాడిని ఖండించరా? అంటే వారికి పార్టీ ముఖ్యం గానీ,మానవత్వ విలువలు అవసరంలేదా? ఇంతకంటే ఘోరం మరొకటి లేదు. తమస్వార్ధం కోసం తమ జాతిని తాకట్టుపెట్టడం కాదా? ఒక్కసారి మానవత్వంతో ఆలోచించండి మిత్రమా!



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకుడు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు yagnopaveetham@gmail.com పంపండి!



# ఆగష్టు నెల ముహుర్తాలు సెప్టెంబర్,అక్టోబర్ నెలల ,పండుగలు,

పంచాంగకర్త
డా॥శంకరమంచి

## ఆగష్టు-2018 - శ్రావణమాసం

15-8-2016 ఆదివారం శ్రావణ శుద్ధ పంచమి హస్త సింహ ఉ.7.42 వివాహం,వ్యాపారం,
అన్నప్రాశన,గృహారంభం.
శ్రావణ శుద్ధ పంచమి చిత్ర కుంభ రా.8.06 వివాహం,వ్యాపారం,గృహప్రవేశం,
శ్రావణ శుద్ధ పంచమి చిత్ర మీన రా.8.47 వ్యాపారం,గృహప్రవేశం.

16-8-2018 గురువారం శ్రావణ శుద్ధ షష్ఠి స్వాతి వృషభ రా.12.32 వివాహం.
శ్రావణ శుద్ధ షష్ఠి చిత్ర సింహ ఉ.7.38 వివాహం,వ్యాపారం,అన్నప్రాశన,
గృహారంభం,గృహప్రవేశం
శ్రావణ శుద్ధ షష్ఠి చిత్ర తుల మ.12.05 వివాహం,వ్యాపారం.
శ్రావణ శుద్ధ షష్ఠి స్వాతి కుంభ రా.8.02 వివాహం,వ్యాపారం.

19-8-2018 ఆదివారం,శ్రావణ శుద్ధ నవమి అనూరాధ కన్య ఉద॥ 9.02 వివాహం,వ్యాపారం
శ్రావణ శుద్ధ నవమి అనూరాధ కన్య ఉద॥ 9.02 అన్నప్రాశన,
శ్రావణ శుద్ధ నవమి అనూరాధ తుల ఉద॥ 11.54 వివాహం,వ్యాపారం

24-08-2018 శుక్రవారం,శ్రావణ శుద్ధ చతుర్ధశి శ్రవణం మీనం రాత్రి.8.11 వ్యాపారం,

25-08-2018 శనివారం,శ్రావణ పౌర్ణమి ధనిష్ఠ మీన రాత్రి.8.07 వ్యాపారం,గృహప్రవేశం

26-08-2018 ఆదివారం శ్రావణ పౌర్ణమి ధనిష్ఠ కన్య ఉద॥ 8.35 వివాహం,వ్యాపారం,అన్నప్రాశన
గృహారంభం.
శ్రావణ పౌర్ణమి ధనిష్ట తుల ఉద॥ 11.26 వివాహం,వ్యాపారం.

27-08-2018 సోమవారం శ్రావణ బహుళ పాడ్యమి శతభిషం కన్య ఉద॥ 8.31 వ్యాపారం,
అన్న ప్రాశన,గృహారంభం
శ్రావణ బహుళ పాడ్యమి శతభిషం వృశ్చిక మధ్యా॥ 12.21 గృహారంభం,
గృహప్రవేశం

29-08-2018 బుధవారం శ్రావణ బహుళ తదియ ఉత్తరాభాద్ర కన్య ఉద॥ 8.23 వ్యాపారం,అన్నప్రాశన
గృహారంభం.
శ్రావణ బహుళ తదియ ఉత్తరాభాద్ర తుల ఉద॥ 11.14 వివాహం,
ఉపనయనం,వ్యాపారం
శ్రావణ బహుళ తదియ రేవతి మీన రాత్రి॥ 7.52 వ్యాపారం,గృహప్రవేశం

30-08-2018 గురువారం శ్రావణ బహుళ పంచమి అశ్వని,మేష రాత్రి 10.10 వ్యాపారం.
శ్రావణ బహుళ చవితి రేవతి తుల ఉద॥ 11.11 వివాహం,వ్యాపారం
శ్రావణ బహుళ చవితి రేవతి వృశ్చిక మధ్యా॥ 12.09 వివాహ,గృహారంభం
గృహప్రవేశం.
శ్రావణ బహుళ చవితి రేవతి మీన రాత్రి.7.48 వ్యాపారం,గృహప్రవేశం.

31-08-2018 శుక్రవారం శ్రావణ బహుళ పంచమి అశ్విని కన్య ఉద॥ 8.15 వివాహం,వ్యాపారం,
అన్నప్రాశన,గృహారంభం.
శ్రావణ బహుళ పంచమి అశ్విని తుల ఉద॥ 11.07 వ్యాపారం.
శ్రావణ బహుళ పంచమి అశ్విని వృశ్చిక మధ్యా॥ 12.05 వివాహం,
గృహారంభం
శ్రావణ బహుళ పంచమి అశ్విని మీన రాత్రి.7.44 వ్యాపారం.

## ఆగష్టునెలపండుగలు,సెలవలు

3వతేది ఆశ్లేషకార్తె
5వతేది ఫ్రెండ్‌షిప్‌డే
9వతేది మాసశివరాత్రి
12వతేది చంద్రదర్శనం
15వ తేది భారతదేశం
స్వాతంత్ర్యదినోత్సవం
24వతేది వరలక్ష్మివ్రతం
26వతేది
గురుపౌర్ణమి,జంధ్యాలపూర్ణమి
28వతేది శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన
కార్యక్రమాలు ప్రారంభం

## సెప్టెంబరునెలపండుగలు,సెలవలు

2వతేది స్మార్తమధ్వ శ్రీకృష్ణాష్టమి
5వతేది టీచర్స్ డే
8వతేది మాసశివరాత్రి
12వతేది వరాహ జయంతి
13వతేది వినాయక చతుర్థి
14వతేది ఋషిపంచమి,ఉత్తరకార్తె
21వతేది మొహరం.
22వతేది శని త్రయోదశి
23వతేది అనంతపద్మనాభవ్రతం.
25వతేది మహాలయ తద్దె
28వతేది సంకష్టహర చతుర్థి

## అక్టోబరునెలపండుగలు,సెలవలు

2వతేది మహాత్మాగాంధి జయంతి.
7వతేది మాసశివరాత్రి
8వతేది మహాలయ అమావాస్య
10వతేది దేవీనవరాత్రులు ప్రారంభం
11వతేది భీమానది పుష్కరాలు
18వతేది విజయదశమి
21వతేది శుక్రమూఢమి
31వతేది శుక్రమూఢమి త్యాగం.

# తొలి పార్లమెంటు సభ్యులు శ్రీతిలక్ కన్నుమూత



తొలితరం పార్లమెంట్ సభ్యుడు, స్వాతంత్ర్య సమర యోధుడు కందాల సుబ్రహ్మణ్య తిలక్ (98) ఇటీవల విశాఖలో కన్నుమూశారు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 1920 జూలై 15న జన్మించిన ఆయన 1952 నుంచి 1957 వరకూ నడిచిన తొలిపార్లమెంట్‌కు విజయనగరం నుంచి సోషలిస్టు పార్టీ తరపున ఆయన ప్రాతినిధ్యం వహించారు. అంతకు ముందు స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్నారు. 1942ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థినాయకునిగా పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. విలు వలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే తొలితరం నాయకులలో ఒకరైన తిలక్ ప్రజాస్వామ్య వాది. మూడేళ్ల క్రితం విశాఖలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా తిలక్ ఘన సన్మానం అందుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియచేశారు.

# సీఎం కేసీఆర్ బ్రాహ్మణుల పక్షపాతి

–ప్రభుత్వ సలహాదారులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ డైరెక్టర్ వేణుగోపాలచారి

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బ్రాహ్మణుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ బ్రాహ్మణుల పక్షపాతిగా చరిత్రలో నిలచిపోయారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ డైరెక్టర్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. ఇటీవల పద్మారావునగర్‌లో **బ్రాహ్మణ స్త్రీ శక్తి** ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒకరోజు హస్తకళల ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శాసన మండలి సభ్యుడు పురాణం సతీష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటుచేసి 100 కోట్ల నిధిని సమకూర్చారని, దారి ద్వారా బ్రాహ్మణుల అభివృద్ధి పొందడానికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి. మనోభావాలను గౌరవిస్తున్న సీ ఎం కేసీ ఆర్‌కు బ్రాహ్మణుల ఆశీర్వాదాలు. లభించి బంగారు తెలంగాణ కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తెలంగాణ బ్రాహ్మణ స్త్రీ శక్తి అధ్యక్షురాలు టి. అనూరాధ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో 11 వ హస్తకళల ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నెల రెండవ ఆదివారం వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రదర్శనలో బ్రాహ్మణ మహిళలు ఏర్పాటు చేసిన చిన్న మధ్య,తరహా కుటీర పరిశ్రమల ద్వారా తయారుచేసిన వస్తువుల ప్రదర్శన అమ్మకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ కే. హేమలత, రౌతా సంస్థల చైర్మన్ డాక్టర్ కౌతా లఖిత్ మనోహర్. ఆధ్యాత్మిక గురువు చైతన్య స్వామిజీ, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు జగన్మోహన్ శర్మ, మహిళా అధ్యక్షురాలు కే.వాణి, బ్రాహ్మణ స్త్రీ శక్తి. సంస్థ కార్యదర్శి కే.లతలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించాలి.

రైల్వేకోడూరు, బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ. 500కోట్లు కేటాయించాలని **ఏపీ బ్రాహ్మణ అభ్యుదయ సేవాసంఘం** రాష్ట్ర అధ్యక్షుడు బండాత్మకూరు సుదర్శన్ శర్మ జూన్ 25న తెలపారు. రైల్వేకోడూరులో బ్రాహ్మణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండు చేశారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం మరిన్ని నిధులు కేటాయించాలని, పక్కాగృహాలు, ఇంటిస్థలాలు, వ్యవసాయభూములు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు తదితర వాటిని మంజూరు చేయాలని కోరారు. నూతనకార్యవర్గం ఎన్నికలు, పేదబ్రాహ్మణులు, సమస్యలపై ప్రధానంగా సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో సంఘనాయకులు ఏఎల్ఎన్ శాస్త్రి, శ్రీనివాస శర్మ, శివప్రసాద్, మారుతీశర్మ, నరసింహులు, చంద్రకాంత్, యోగీశర్మ, పాల్గొన్నారు.

# "కోట"రీలో ఏ.పి బ్రాహ్మణ కార్పొరేషన్



ఆనందసూర్య బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సాంవత్సరీక వేడుకలో పాల్గొన్న కోట శంకరశర్మ

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ మరియు బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులిరువురూ కోటరీని ఏర్పాటు చేసుకున్నారేమో అని మీరు వెంటనే భావించ వచ్చు. అయితే... ఇదే కాదు. . . .


బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన శర్మ కోట శంకరశర్మ దంపతులను సత్కరిస్తున్న ఫోటో.

ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ప్రస్తుత ముఖ్య సలహాదారు కోట శంకరశర్మగారు గురించే మనంచెప్పుకొచ్చే విషయం. శంకరశర్మగారు ఏ.ఐ.బి.యఫ్‌కే కాదు ఇటీవల ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్‌కు మరియు బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీకి కూడా ముఖ్య సలహాదారులుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఆనందసూర్యతో ఆయన ఎక్కడ వుంటే ఈయన అక్కడే వుంటున్నారు. సభలు,సమావేశాలకు హాజరవుతున్నారు. ఆనందసూర్య మరి శంకరశర్మ సలహాలను ఎంతవరకు పాటిస్తున్నారో తెలియడం లేదు కానీ, ఆనందసూర్య ఎదుర్కొనే విమర్శనల విషయాలపై కోట వాట్సాప్‌లో ఆనందసూర్యను సైడ్‌చేస్తూ ఆయనకు అనుకూలమైన వివరణలు ఇచ్చారు.


ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో ఆనందసూర్య,కోట శంకరశర్మలు


ఆంధ్రముఖ్యమంత్రి చంద్రబాబుతో జయచంద్రనాయుడు.కోటశంకరశర్మ, ఆనందసూర్య

ఏ.ఐ.బి.యఫ్ సమావేశాలలో ఆనంద సూర్య మమేకమై కార్యక్రమాలలో పాల్గొంటు న్నారు. ఇది వారి అనుబంధానికి తార్కాణం. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆయన కార్యాలయంలో ఆనంద సూర్య దంపతులు పాదాక్రాంతుడైన వీడియోను పలు వాట్సాప్ గ్రూపులకు వచ్చింది. దీన్ని చూసి పలువురు ఖంగుతిన్నారు. తీవ్ర ఆవేదనకు గురైనవారూ లేకపో లేదు. బ్రాహ్మణ ఆత్మ గౌరవాన్ని ఆనందసూర్య చంద్రబాబు కాళ్లకు తాకట్టుపెట్టారని విపరీతమైన విమర్శలు వచ్చాయి. తాను చేసింది మంచిదో కాదో ఆయనైతే సమాధాన మిచ్చు కోలేదు. అయితే ఆయన తరుపున కోటావారు వాట్సాప్ లో వివరణ ఇవ్వడం ఆయనతో ఆయనకున్న అనుబంధాన్నే కాదు, ఆయన ఆనందసూర్యపై ఉన్న ఆక్రోశమును కోటాపై కూడా ప్రబలింది. ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా చేసిన వ్యక్తి, ప్రస్తుతం ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారుడుగా ఉన్న ఆయనకు ఇది తగింది కాదని చాలా మంది బ్రాహ్మణులు విమర్శిస్తున్నారు. బ్రహ్మగర్జనతో దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న శంకరశర్మ, ఆ తర్వాత పరిణామాలలో ఆయన శ్రీకాంత్, సతీష్‌లను చేరదీసి వారికి ఒక కేడర్ ఇచ్చి,వారితో ఘర్షణపడడం,వారు ఆయనపై ఎదురుతిరగడం,ఇపుడు ఆనందసూర్యను వెనకేసుకొని ఆయన్ను సమర్థించడంతో రాష్ట్రంలో ఆయనపై ఉన్న అభిమానం తగ్గుతున్నది. ఆనందసూర్య అవకాశవాది.తన స్వార్దం కోసం దేనికైనా వెనుకాడని వ్యక్తిత్వంతో ముందుకు పోతున్నారు. తెలుగుదేశంపార్టీలోని బ్రాహ్మణ వర్గం ఆనందసూర్య చర్యలను విమర్శించడం,చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతున్నది. అయితే...ఎన్నికలు ఒక ఏదాది కూడా లేని కారణంగా ఇపుడు ఆయన్ను మార్చడానికి సంశయి స్తున్నట్లు తెలుస్తున్నది. ఆనందసూర్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటికీ ఆయన అనుచిత చర్యలవల్ల ఐ.వైఆర్‌ను తలుచుకోని బ్రాహ్మణ సోదరులు లేరనే చెప్పాలి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా ఆనందసూర్య ఛైర్మన్‌గా కొనసాగలేరని, ఒకవేళ వై.యస్.ఆర్.వస్తే మళ్ళీ ఐ.వై.ఆర్ ఛైర్మన్ అవుతారని పలువురు భావిస్తున్నారు. •


ఏ.ఐ.బి.యఫ్ సమావేశంలో ప్రసంగిస్తున్న ఆనందసూర్య ప్రక్కనే కోటశంకరశర్మ



# పేపర్ టైగర్స్



ఆంధ్రప్రదేశ్‌లో కొంచెం ఫోర్సు అనేకంటే యాక్టివ్‌గా ఉన్న ఏకైక రాష్ట్రస్థాయి సంఘం బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య. ఈ సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అధ్యక్ష కార్యదర్శులు జ్వాలాపురి శ్రీకాంత్,కోనూరి సతీష్‌లు. అయితే వీరికి ఇటీవల **"పేపర్ టైగర్స్"**గా పేరుతెచ్చుకున్నారు. మీడియాలో వీరు చండశాసనులుగా ఖ్యాతి గడించారు. లేస్తే మనిషిని కాదు అన్న ధోరణిలో వీరు వ్యవహరిస్తున్నారు. బ్రాహ్మణుల ఏ సమస్యయైనా వారి దృష్టికి వచ్చినా, వెంటనే వారు స్పందిస్తూ పేపర్లలో స్టేట్‌మెంట్,ప్రెస్‌మీట్లు,ఎలక్ట్రానిక్ మీడియాలో స్పంధించడం జరుగుతుంది. అంతే తప్ప వారు ఏసమస్యపట్ల అంకితభావంతో కృషిచేయడం లేదనే చెప్పాలి. బ్రాహ్మణుడు నిత్యం ఎదుర్కొనే సమస్యలు అనేకం వాటిపట్ల స్పందించి పత్రికల్లో స్టేట్‌మెంట్లు ఇచ్చినంత మాత్రాన జరిగేది ఏమీలేదు. బహుశా ఇది తెలిసే అంతటితో వారి చర్యను ఆపుతున్నారని అనిపిస్తుంది. తాము ఆ సంఘానికి ప్రాతినిధ్యం వహించిన తర్వాత వారికి ఫ్లెక్సీలు,సన్మానాలు తప్ప ఏం సాధించగలిగామో వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ఇటీవల బ్రాహ్మణులకు సమస్యలు ఎక్కువయ్యాయనే చెప్పాలి. వెనుకటి మాదిరిగా మనం చలామణి కావడానికి వీలు లేదు. అలా వుంటే బ్రాహ్మణులమనే వటవృక్షాన్ని మన చేతులారా మనం నరుక్కుంటున్నట్లే భావించాలి. మేం ఇది సాధించగలిగామనే ఒక్క విషయం ప్రకటించినా ఆ సంఘం నాయకత్వం పదికాలాలపాటు చరిత్రలో మన గలుగుతుంది. అలాకాకపోతే బ్రాహ్మణ పదవి కావాలనే నిరుద్యోగులకు పదవి లభించడం,మరికొందరికి ఉపాధి కలగడమే అవుతుంది.

ఈ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకత్వం పేపరు స్టేట్‌మెంట్లు ఇచ్చి మేము స్పంధించాం అని సరిపెట్టుకుంటున్నారు. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. సమస్య పరిష్కారమయ్యేంతవరకు కృషి చేయాల్సి ఉంది. రమణదీక్షితులు విషయంలో ఆయనకు సపోర్టుగా పేపరు స్టేట్‌మెంటు ఇచ్చారు. ఇక తమ పని అయిపోయిందని సరిపెట్టుకున్నారు. ఆయన్ను కలిసి ఆయనకు ధైర్యమిచ్చి,న్యాయపోరాటం చేయాల్సిందిపోయి అలా సమస్యను వదివేయడం చాలామంది బ్రాహ్మణులను కలిచివేసింది. అంతేకాదు ఒక అన్యకులస్దుడు బ్రాహ్మణులను బండబూతులు తిట్టి వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో హల్‌చెల్ చేస్తే ఆయనపై కంటితుడిపుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వదిలేసారు. ఇది మరీ దారుణం. ***ఇక ఇటీవల జరిగిన పరిణామం***: సంఘ ప్రధాన కార్యదర్శి సతీష్ వై.యస్.ఆర్ పార్టీకి చెందిన క్రియాశీలక కార్యకర్త. ఈయన జగన్ పాదయాత్రలో భాగంగా గుంటూరు,విజయవాడ,విజయనగరంలో తమ బ్రాహ్మణసంఘ ప్రతినిధులతో జగన్‌ను కలవాలని, ఆయనకు తమ సమస్యలు విన్నవించాలని ఒక నిర్ధిష్ట ప్రణాళిక లేక ఆయన ఫెయిల్యూర్ అయి, బ్రాహ్మణులంటే జగన్‌కు లెక్కలేదని,నిర్లక్ష్యమని తెలుగుదేశం పార్టీవారు విమర్శించేందుకు కారకులయ్యారు.బహుశా విజయనగరంలో వై.యస్.ఆర్.పార్టీ మాజీ శాసనసభ్యులు బ్రాహ్మణుడైన మల్లాది విష్ణుని గానీ లేదా వై.యస్.పార్టీ ఏకైక బ్రాహ్మణ శాసనసభ్యుడైన కోన రఘుపతిని కలిసి జగన్ అపాయింట్‌మెంట్ తీసుకోకుండా, ఎవరో ఇచ్చిన సమాచారం మేరకు ఒక చర్చిలో రాత్రి బస చేస్తారని అక్కడ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ ప్రతినిధులతో బహిరంగ సభ ఏర్పాటు చేసి, ఆ బహిరంగ సభ విషయం జగన్ నోటీసుకు పోనందున ఆయన ఆగకుండా పాదయాత్ర కొనసాగించడం జరిగింది. సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు అక్కడికి రాష్ట్రనలుమూలలనుండి వచ్చిన బ్రాహ్మణ్యం తీవ్ర అసంతృప్తి చెందారు. దీనివల్ల సమాఖ్య అభాసుపాలు కావడమేగాక,జగన్‌ను తీవ్రంగా తెలుగుదేశంపార్టీవారు విమర్శలకు గురిచేశారు. సమాఖ్య నాయకులు ఇలా వుంటే దీనిపై చొరవ చూపి బ్రాహ్మణుల ఓట్లు పొందాలనుకునే బ్రాహ్మణ మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు,ప్రస్తుత వై.యస్.ఆర్.పార్టీ శాసనసభ్యులు కోన రఘుపతి చొరవచూపి,జగన్‌పై పడ్డ నిందను పోగొట్టడానికి,జగన్ దృష్టికి ఈ విషయం తెలిపి,అపాయిమెంట్ తీసుకొని బ్రాహ్మణ ప్రతినిధులను కలపడానికి ప్రయత్నించకపోవడం వల్ల వై.యస్.ఆర్.పార్టీకి తీరని నష్టమనే చెప్పాలి. ముఖ్యంగా బ్రాహ్మణ ఓటు బ్యాంకుకు గండి ఏర్పడగలదు. ఈ విషయం సమాఖ్యనాయకులు మరియు వై.యస్.ఆర్.పార్టీ బ్రాహ్మణ నాయకులు గుర్తించవలసి ఉంది.

# తెలుగు రాష్ట్రాల ఏకైక బ్రాహ్మణ హీరో శర్మ ది గ్రేట్ !



**తె**లుగు రాష్ట్రాలలో శ్రీయం.వెంకటరమణశర్మ (దర్శనం శర్మ)గురించి తెలియనివారు ఎవరూ ఉండరని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు.అలాంటి సేవను ఆయను చేస్తున్నారు. ఆయన ఉన్నది తెలంగాణా రాష్ట్ర రాజధాని కావడం ఆయనకు ఉన్న ప్లెస్‌పాయింట్.హిందూమతం పట్ల ఎంతటి గౌరవం, అభిమానం,భక్తి ఉన్నదో,అదేరీతిలో ఈయనకు బ్రాహ్మణుడ్ని ఎవరైనా కించపరిస్తే ఆయన శక్తికిమించి పోరాటం సాగిస్తున్నారు. ఆయన్ను తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాల నేతలు చూసి సిగ్గుపడాలి. శర్మ ఏ సమస్యపైనైనా అంకితభావంతో,పోరాటపటిమతో,ఎంతటి కష్టనష్టాలైనా ఎదుర్కొని సమస్య పరిష్కారమయ్యేంతవరకు కృషిచేస్తారు. ఆయనలోని ఈ సుగుణం మరెవరికీ లేదనే చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. నేడు బ్రాహ్మణ సంఘ నేతలమని చెప్పుకొని విజిటింగ్ కార్డులకు,



లెటర్‌ప్యాడ్‌లకు,బ్యానర్లకు అంకితమయ్యేవారి సంఖ్యే ఎక్కువయ్యిందని తెలపడానికి తోటి బ్రాహ్మణునిగా నేనూ సిగ్గుపడుతున్నాను.



ఇటీవల జరిగిన పలు సంఘటలకు బ్రాహ్మణుల పట్ల పెద్ద దిక్కుగా ఆయన నిలిచారు. బ్రాహ్మణుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐలయ్యను శర్మగారు ఒక శక్తిగా నిలదీయగలిగారు.ఆయనచే **"సారీ"** చెప్పించగలిగారు. వేదపాఠశాల నిర్వహిస్తున్న ఒక వేదపండితుడిని అనుచితంగా దుర్భాషలాడిన వ్యక్తిని బయటకీడ్చి ఆయనచే **"సారీ"** చెప్పించగలిగారు. అంతేకాదు నిన్న మొన్న ఒక అన్యకులస్థుడు బ్రాహ్మణులను బండబూతులు తిడ్తే, వాడిచే లైవ్‌లో క్షమాపణలు చెప్పించి, లక్షలాది మంది బ్రాహ్మణుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. **"బ్రాహ్మణ అమ్మాయి-నవాబు అబ్బాయి"**అను షార్ట్ ఫిలిం టైటిల్ మార్చాలని పట్టుబట్టి ఆ దర్శకుడిచే ఆ టైటిల్‌ను మార్చుతామని హామీని టి.వి స్టూడియోలోనే పరిష్కరింపబడడంలో ఆయన చొరవ అపురూపమైనది.


ఘర్షణలు పడడం,మరొకరిని తూలనాడడం ఆయన నైజం కాదన్నది ఆయనతీరులో వెల్లడయ్యింది. తమ సమస్య-పరిష్కారంవైపునే పోరాడ్డం ఆయన శైలి. అందుకే ఆయన చేపట్టిన ప్రతి విషయంలో అద్వితీయమైన విజయాలను ఆయన పొందడమే గాక,బ్రాహ్మణుల గౌరవాన్ని కాపాడగలిగారు. నేటి తరంలో ఇలాంటి వారు బ్రాహ్మణ సమాజానికి ఎంతో అవసరం.

బ్రాహ్మణ సంఘ నేతలు ఇన్నాళ్ళుగా మనవాళ్ళకు మనం ఏమిచేయగలిగామని ఆత్మవిమర్శ చేసుకొని వ్యవహరించాలి. పేపర్‌టైగర్స్ మనవాళ్ళు చాలామంది ఉన్నారు. సమస్యపరిష్కారానికి ఎలా కృషిచేసి సాధించాలన్నది ఇప్పటి బ్రాహ్మణ సంఘాల నాయకత్వం వారికి లేకపోవడం శోచనీయం. ఎవరినీ ప్రత్యేకంగా విమర్శించాలన్నది నా అభిమతం కాదు. శర్మగారిలా మనం అంత చొరవ,పట్టుదల కొరవడ్డామే మనకు శాపమని గ్రహించాలి. ఇటీవల సంఘటనలలో **బ్రాహ్మణుల పరువును కాపాడింది ఒక్క శర్మగారి వల్లే సాధ్యమయ్యింది.** దీన్ని ఎవరు అవునన్నా,కాదన్నా **"యజ్ఞోపవీతం"** దృఢంగా నమ్ముతుంది. యజ్ఞోపవీతం 15ఏళ్ల ప్రస్థావనలో ఇంతలా కీర్తించింది ఒక్క శర్మగారినే.

ఎందరో బ్రాహ్మణుల అభ్యున్నతికోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి తోటి బ్రాహ్మణులకు ఇతోధికంగా సహకరించమంటే రెండు తెలుగురాష్ట్రాలలో ఇద్దరుచైర్మన్లూ విఫలమయ్యారని చెప్పుటకు విచారిస్తున్నాం. తెలంగాణాలో రమణాచారి నేతృత్వంలో కార్పొరేషన్ నిధులు పేదబ్రాహ్మణుని వరకు చేరని పరిస్థితి అయితే, ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఆశ్రితపక్షపాతం,అధికార దుర్వినియోగం వంటి వాటికి చైర్మన్ పాల్పడ్డంతో పేదబ్రాహ్మణుల దరికి సంక్షేమ పథకాలు అందని పరిస్థితి ఏర్పడింది. బ్రాహ్మణ సంఘాలకు రాష్ట్ర నేతలు మనపై జరిగే దాడులను సింపుల్‌గా పేపర్లలో ఖండించడం తప్ప,తదుపరి చర్యలు ఉండవు. అవకాశం దొరికితే దాడులు జరిపిన వారితో వీరు మమేకమై వారు వ్యక్తిగతంగా లబ్ధిపొందుతున్న వారూ మనలో ఉన్నారు. ఇలాంటి ఎంతోమంది నేతల్ని తలదన్నేలా శర్మగారు ఒక్కడే తమ జాతిపై జరిగే దాడిపై తన గళాన్ని ఎలుగెత్తి పోరాడ్డం ఇప్పటివరకు శర్మగారి వల్లే జరిగింది. అందుకే మనం **"శర్మ ది గ్రేట్"**గా అభివర్ణిస్తున్నాం. ఈసందర్భంగా శర్మగారికి **"యజ్ఞోపవీతం"** కృతజ్ఞతలతో కూడిన అభినందనలు తెలుపుతుంది.

# రమణదీక్షితులపై ఎందుకంత కక్ష తిరుమలేశా!







తిరుమల తిరుపతి దేవస్థాన ప్రధాన అర్చకులైన రమణ దీక్షితునిపై తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గానికి,అధికార గణానికి,రాష్ట్రప్రభుత్వానికి మరియు తెలుగుదేశం పార్టీవారికి ఎందుకింత కక్ష. వంశపారంపర్య హక్కును అందరూ కలసి కాలరాశారు. తరతరాల నాలుగు కుటుంబీకుల వంశస్థులు శ్రీవేంకటేశ్వరునికి అనాదిగా సేవలందిస్తున్నారు. జీతభత్యాల గురించిగానీ,వారి భవిష్యత్తు గురించి గానీ ఆలోచించకుండానే వారు శ్రీవేంకటేశ్వరస్వామికి అంకితమయ్యారు.వారు కేవలం శ్రీస్వామివారికి ఆగమశాస్త్రప్రకారం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడమే వారి పని.ఇలా అంకితభావంతో పనిచేస్తున్న రమణ దీక్షితులను తొలగించడం ఎంతవరకు సబబు? వారినేగాక అర్చకులందరికీ 65సంవత్సరాలకే పదవీ విరమణ అని వెల్లడించడం జరిగింది. ఈ నిర్ణయాన్ని అందరూ ఖండిస్తూనే ఉన్నారు.

దీక్షితులును ఏకాకిని చేయడం జరిగింది. ఆయన వెల్లడించిన విషయాలపై సి.బి.ఐ విచారణ జరపాలని ఆయనకోరుతున్నారు. కానీ రాష్ట్రప్రభుత్వంగానీ,తిరుమల తిరుపతి దేవస్థానం గానీ దానికి ససేమిరా అంటున్నారు. ఇందులోని మర్మం తిరుమలేశునికే ఎరుక!.తుదకు జులై 3వతేదీన రమణదీక్షితులు సి.బి.ఐవారిని కలిశారు. శ్రీవేంకటేశ్వరస్వామి నగలు మరియు పోటు త్రవ్వకాలపై విచారణ జరిపి శ్రీవేంకటేశ్వరుని ఆస్థులను రక్షించాలని కోరుతున్నారు.రాజకీయంగా అభివర్ణించి రమణదీక్షితులు వెను బి.జే.పి ఉందని ఒకవైపు,మరోవైపు వై.యస్.ఆర్ పార్టీ ఉన్నదని ఆరోపిస్తున్న తెలుగుదేశం పార్టీ లేదా టి.టి.డి లేదా రాష్ట్రప్రభుత్వం "సి.బి.ఐ విచారణకు" ఎందుకు జంకుతున్నారో తెలియడం లేదు. రమణదీక్షితులకు ఇప్పటి వరకు మేము మీకు అండగా ఉన్నామనే రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘంలేదు,ఏ బ్రాహ్మణ నాయకులు లేరు. అంతేకాదు భారతీయజనతాపార్టీవారు గానీ లేదా వై.యస్.ఆర్ పార్టీ వారు కూడా పత్రికల్లో స్టేట్‌మెంట్ ఇచ్చి కిమ్మనకుండా ఉన్నారుగానీ, ఆయనకు ప్రత్యక్ష్యంగా సహాయం చేసినవారు ఎవరూ లేరు.ఇంత దారుణం మరో సాధారణ వ్యక్తికి కూడా ఉండదు. అన్యాయాన్ని అన్యాయమని నోరెత్తి ఏకరువుపెట్టే ఆదుకొనేవారే కరువయ్యారు.

# బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్‌కు చేదు అనుభవం.



మదనపల్లె: ఏపీ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్యకు చిత్తూరు జిల్లా మదనపల్లెలో పరాభవం ఎదురైంది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో– ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 7వ శాటిలైట్ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి పట్టణానికి వచ్చిన ఆయనతో గౌరవపూర్వకంగా చిప్పిలిలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో సొసైటీ సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కార్పొరేషన్ విధి విధానాలు, పథకాలు, సంస్థ ఆశయాలపై చర్చించకుండా సభా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రధాని మోదీ, ప్రతిపక్ష నాయకుడు వైఎస్.జగన్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను నిందిచడం ప్రారంభించారు. చంద్రబాబు బ్రాహ్మణులకు ఏవేవో చేస్తున్నారని, ఆయన లేకపోతే నేడు బ్రాహ్మణులంతా ఏమైపోయేవారంటూ స్వామిభక్తి ప్రదర్శించారు. ఆద్యంతం సీఎంను పొగిడేందుకే సమయాన్ని వెచ్చిస్తూ బ్రాహ్మణులంతా చంద్రబాబును బలపరిచి టీడీపీకే ఓటు వేయాలని సూచించారు. టీటీడీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు, మాజీ చైర్మన్, సీఎస్. ఐవైఆర్. కృష్ణారావుపై పలు విమర్శలు గుప్పించారు. దీంతో సమావేశానికి హాజరైన బ్రాహ్మణులు కొందరు సొసైటీ సమావేశంలో రాజకీయాలు మాట్లాడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే పథకాల గురించి చెప్పుకాని, ఫలానా వారికే ఓటు వేయమని చెప్పేందుకు నీవెవరంటూ నిలదీశారు. చంద్రబాబు కాళ్లమీద సాష్టాంగపడి బ్రాహ్మణత్వానికే అవమానం చేసిన నీకు రమణదీక్షితులను, ఐవైఆర్. కృష్ణారావును విమర్శించే స్థాయి లేదంటూ అడ్డుకున్నారు. పరిస్థితి ఎదురుతిరిగిందని గమనించిన ఆనందసూర్య సమావేశం మధ్యలోనే నిష్క్రమించారు. అనంతరం ఇరువర్గాల మధ్య సుమారు ముప్పావు గంటసేపు వాదోపవాదాలు జరిగాయి.




**కోస్తా ఎన్ కౌంటర్,కాకినాడ ప్రతినిధి:** అసలు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఎలా ఉండాలి అన్న దానిపై గతంలో పనిచేసిన మాజీ ఐఎస్ అధికారి ఐ.వి. కృష్ణారావును చూస్తే ఇట్టే అర్ధమయిపోతుంది. ఐవైఆర్ కృష్ణారావు చైర్మన్‌గా ఉన్నప్పటి పాలనా తీరు ఇప్పుడు ఆనంద సూర్య చైర్మన్‌గా నడిపిస్తున్న పాలనాతీరు చూస్తుంటే బ్రాహ్మణులలో భరోసా అనేది కానరాకుండా పోతుందన్నది బ్రాహ్మణ సంఘాలు ఆరోపిస్తున్న మాట. ఒక వ్యవస్థను నడిపిస్తున్న తీరును బట్టి ఆయనకున్న సామర్థ్యాన్ని చెప్పవచ్చు. తీసుకుంటున్న నిర్ణయాలు. వివిధ వర్గాల నుంచి స్వీకరిస్తున్న సలహాలు అలాగే సంబంధిత వర్గాల సమస్యలపై పూర్తి అవగాహన ఏర్పరచుకొంటున్న విధానాన్ని బట్టి ఆయన పని తీరును అంచనా వేయవచ్చు. దాని ప్రకారం ఈ పదవికి అర్హుడు అని చెప్పవచ్చు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా వేమూరి ఆనంద సూర్యకి ఇవేమీ లక్షణాలు లేవన్నట్లుగా బ్రాహ్మణ సంఘాలలో వినిపిస్తున్న చర్చ. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ పేరు చెబితే ఇప్పుడు బ్రాహ్మణులు భగ్గుమంటున్నారు. **బ్రాహ్మణునికి బ్రాహ్మణుడే శత్రువని పదేపదే నిరూపిస్తూ** పేద బ్రాహ్మణుల కడుపుకొట్టడం కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్యకు పరిపాటిగా మారిందన్నది వీరి వాదన.ఇక్కడ వారు చెబుతున్న వాదన ఏమిటంటే పరిపాలలో ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు అది దీర్ఘాలికంగా ఎటువంటి మార్పులకు చోటులేని విధంగా ఉండాలి. కానీ ఆయన తీసుకున్న నిర్ణయాలే అతికొద్ది కాలంలోనే మారిపోతుండటం ఆయన పనితనానికి నిదర్శనమంటున్నారు. కొన్ని నెలల క్రితం ఆనంద సూర్య పరిపాలనకోసం సిసిలు. డిసిల వ్యవస్థను రద్దుచేసి ఆయన సొంతంగా నోటిమాటలతో డిఎల్ఓ, ఎంఎల్ఓగా కొంత మందిని తీసుకున్నారు. అయితే ఇప్పుడు డిఎల్ఓలను ఉంచి ఎంఎల్ఓలను తీసేసి బ్రాహ్మణ మిత్ర అంటూ కొత్త వారిని తీసుకునేందుకు బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అసలు ఎంఎల్ఓలను ఎందుకు తొలగిస్తున్నా రన్నది ఇప్పుడు అందరిలోనూ ఉత్పన్నమవుతున్న ప్రశ్న. ఒకసారి నోటిద్వారా గానీ, రాతపూర్వకంగా గానీ తీసుకున్నప్పుడు వారిని అర్ధాంతరంగా తొలగించడంపై మండిపడుతున్నారు. ఎంఎల్ఓను తీసుకునేటప్పుడు అప్లికేషన్‌తో పాటు ఎంఎల్ఏ దగ్గర నుంచి రికమండేషన్ లెటర్ ( అది కూడా టిడిపి ఎమ్మెల్యేలు అయితేనే) తీసుకొని అలాగే అభ్యర్థుల ఆధార్‌కార్డు. బ్యాంక్ అకౌంట్ నెంబరు తీసుకున్నారు. నెలానెలా కొంత గౌరవ భత్యంగా కొంత మొత్తాన్ని బ్యాంకులో జమచేస్తామంటూ చెప్పుకొచ్చారు. కానీ ఎంఎల్ఓగా ఫోన్ ద్వారా నియమించేస్తామని చెప్పేసి, నెలనెలా డబ్బులు మాత్రం గత ఆరు నెలల నుంచి ఒక్క పైసా కూడా వేయలేదు. ఇప్పుడేమో వీరిని రద్దు చేసి కొత్త వారిని తీసుకోవడం బట్టి. ఈయన చేస్తున్న అక్రమ పాలన అర్థమవుతోందంటున్నారు. ఇప్పుడు ప్రకటించిన **బ్రాహ్మణ మిత్ర** కూడా ఇలాగే ఉంటుందేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఐవైఆర్ చైర్మన్‌గా ఉన్నప్పుడు జిల్లా, డివిజన్ స్థాయిలో సిసిలను, డిసిలను నియమించారని చెబుతున్నారు. వారందరికీ అధికారికంగా లెటర్లు కూడా ఇచ్చి కొంత మొత్తంలో గౌరవభత్యంగా జీతాలు కూడా. ఏర్పాటు చేస్తారని దాంతో కొంతమంది బ్రాహ్మణులకు ఉపాధి దొరికిందని చెబుతున్నారు. ఇప్పుడేమో ఎంఎల్ఓ వ్యవస్థను రద్దు చేసి **బ్రాహ్మణ మిత్ర**ను తీసుకువస్తున్నారని అంటున్నారు. సిసిలను, డిసిలను తొలగించినప్పుడు ఏడాదికి 52 లక్షలు ఖర్చువుతోందని అది కార్పోరేషన్‌కి భారంగా ఉందని అందుకే వాటిని రద్దుచేస్తామని చైర్మన్ చెప్పారని, కానీ ఇప్పుడు డిఎల్ఓ, ఎంఎల్ఓ పేరుతో గత ఎనిమిది నెలల్లో 57 లక్షలు ఖర్చుచేసారని ఇదేం పద్ధతి అంటూ వారు ఆరోపిస్తున్నారు. ఐవైఆర్ కృష్ణారావు సమయంలో సిసిలు, డిసిలు 150 మంది వరకూ ఉండేవారని వారికి జీతాలు కింద 52 లక్షల రూపాయలు సంవత్సరానికి ఖర్చుచేస్తే ఇప్పుడు డిఎల్ఓ, ఎంఎల్ఓ పేరుతో అంతమంది కూడా లేదని కానీ సంవత్సరంలోపే 57 లక్షలు ఖర్చు చేయడం ఎంతవరకూ సమాంజసమని దీనిలో అవినీతి లేదా అని ప్రశ్నిస్తున్నారు. పైగా **25 పార్లమెంటు స్థానాలకు ఏర్పాటు చేసిన డిఎల్ఓ వ్యవస్థను 33 మంది డిఎల్ఓలను నియమించడం** ఆయన నియమిస్తున్న విధానాన్ని అర్థం పడుతోందంటున్నారు. మరోవైపు డిఎల్ఓ, ఎంఎల్ నియమిస్తున్న విధానాన్ని అద్దం పడుతోందంటున్నారు. మరోవైపు డిఎల్ఓ, ఎంఎల్ఓలుగా నియమించిన వారిని బ్రాహ్మణ కార్పొరేషన్ నుంచి నేరుగా కాకుండా తన బినామీ సంస్థ అయిన ఇన్‌స్పైడ్ ల్యాబ్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చి, అక్కడ నుంచి ఈ నియామకాలు చేపట్టినట్టు ఆ సంస్థకు వీరి జీతాలను చెల్లిస్తున్నామన్న పేరుతో తమకు బిల్లులు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇక్కడే పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని వారు చెబుతున్నారు. అసలు నియామకాల గురించి కానీ, ఎంత మంది నియమించారన్న దానిపై చైర్మన్ కి తప్ప అక్కడున్న సిబ్బంది తెలియదని అసలు ఆ వ్యవస్థల పనితీరు , గురించి గానీ వారికి ఎటు వంటి అవగాహన లేదనటంపై ఆశ్చర్యం కలిగించక మానదని అంటున్నారు.

మిగతా ప్రక్కపేజీలో . . .

12వ పేజీ తరువాయి....



***అసలు కిటుకు:*** ఇంత అర్ధాంతరంగా బ్రాహ్మణ మిత్రలు వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడానికి కారణం కూడా చెబుతున్నాయి బ్రాహ్మణ సంఘాలు అసలు కార్పోరేషన్‌ను పూర్తిగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి దానికి సంబంధించిన వ్యక్తులకే పెద్దపీట వేస్తూ వ్యవహారాలను నడిపిస్తున్నారని అంటున్నారు. అందులో భాగంగానే ఇదీ కూడా జరుగుతోందంటున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాలో మండలానికి ఒకరిని చొప్పున 676 మందిని కొత్తగా బ్రాహ్మణ మిత్ర పేరుతో నియమించుకొని భారీస్థాయిలో కార్పొరేషన్‌కు సిబ్బంది చూపించి సిఎం దగ్గరు మార్కులు కొట్టేయడానికే ఈ పనికి పూనుకొన్నారని అంటున్నారు. త్వరలో సిఎం చంద్రబాబుతో మీటింగ్ ఉన్నందున ఆ సమయంలో బల ప్రదర్శనతో ముఖ్యమంత్రిని ఆకట్టుకోవడానికే ఈ తతంగమంటున్నారు. వీటికి కూడా షరా మూమూలుగానే పచ్చ మార్కు ఉన్న ఎంపిలు,ఎంఎల్ఏలు లెటర్లు కావాలంటున్నారని చెబుతున్నారు.

**మరో ఎత్తుగడ:-** వేమూరి ఆనంద సూర్య మొన్నటివరకూ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అనే సంస్థకు ఛైర్మన్‌గా వ్యవహరించేవారు. ఎప్పుడైతే కార్పొరేషన్ ఛైర్మన్ పదవి వచ్చిందో ఆర్‌బిఎస్‌కు రాజీనామా సమర్పించి వేరొకరిని ఆసంస్థ బాధ్యతలను అప్పగించారు. అయితే పైకి బాధ్యతలు అప్పగించారుగానీ లోపల అంతా ఆయన ఆధ్వర్యంలోనే నడుస్తుందంటున్నారు. ఇప్పుడు ఆసంస్థకు ఆంధ్రప్రదేశ్‌లో బలమైన క్యాడర్ లేదు. ఆ కేడర్‌ను సంపాదించుకొనే పద్దారు. ఆనంద సూర్య దీనికోసం ఇప్పుడు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను బ్రాహ్మణ మిత్ర పేరుతో కొత్త నియమించుకొంటున్నారని అంటున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కి వీరిని నియమించుకొని తద్వారా తన మానససంస్థ అయిన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన బలోపేతం చేసుకొనే పనిలోపడ్డారని చెబుతున్నారు. బయటకు కార్పొరేషన్ నియమింపబడినా లోపల తన సంస్థకు పనిచేయించుకునే విధంగా స్కెచ్ గీసినట్లు తెలుపుతున్నారు. మొత్తానికి బ్రాహ్మణ కార్పొరేషన్‌లో ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య తీసుకుంటున్న నిర్ణయాలు చాలా ఇబ్బందికరంగా పరిణమిస్తాయంటున్నారు. తాను చేయదలచుకున్న పనిని ఒక పద్ధతి ప్రకారం ముందు చూపుతో చేయకపోవడం కార్పొరేషన్ మనుగడకే ప్రశ్నార్ధక మవుతుంది. ఐవైఆర్ కృష్ణారావు ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు దూరదృష్టితో ఉంటే ఆనంద సూర్య తీసుకుంటున్న నిర్ణయాలు వక్రదృష్టితో ఉన్నాయంటున్నారు. ఏది చేసినా తన భవిష్యత్ కోసమే అన్నట్లుగా కార్పొరేషన్ నడిపిస్తున్నారేగాని సంస్థను బలోపేతం చేసేదిశగా అడుగులు వేయడం లేదని బ్రాహ్మణులు చేస్తున్న ఆరోపణలు.

## చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే <u>దయచేసి ఫోన్లు చేయకుండా</u>,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరో కాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. ***పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.*** ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

**గమనిక:** గ్రంథ సమీక్ష కొరకు 2ప్రతులు మా కార్యాలయానికి పంపిన సమీక్షను ప్రచురించగలము -సంపాదకులు.

మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీమాన్ చంద్రబాబుగారు గత 4సం॥లుగా ప్రభుత్వ నిధులను అనవసరంగా ఖర్చుచేసిన వివరాలు ఇవి:-

రూ.5.5 కోట్లతో సీఎం కోసం ప్రత్యేక బస్సు కొనుగోలు చేశారు

| | |
|---|---|
| ప్రత్యేక విమానాలు ప్రయాణానికి... | రూ.100.00కోట్లు. |
| హైదరాబాద్ సీఎం కార్యాలయానికి (ఎల్‌బ్లాకు) | రూ.14.63 కోట్లు |
| హైదరాబాద్ తొలుత సీఎం కోసం హెచ్ బ్లాకుకు | రూ. 6.29 కోట్లు. |
| లేక్ వ్యూగ గెస్ట్‌హౌస్‌కు (హైదరాబాద్) | రూ.9.47కోట్లు. |
| సీఎం కార్యాలయ ఫర్నిచర్ ఖర్చు | రూ. 10.00 కోట్లు |
| మదీనాగూడ ఫాంహౌస్ జూబ్లిహిల్స్ అద్దె ఇంటికి | రూ. 4.37 కోట్లు |
| ఇరిగేషన్ గెస్టెహౌస్, సీఎం క్యాంపు ఆఫీస్ విజయవాడ | రూ. 42.00 కోట్లు. |
| సీఎం ప్రత్యేక బస్సు | రూ. 5.50 కోట్లు. |
| రాజధాని ప్రధాన శంకుస్థాపనలకు | రూ. 250.00 కోట్లు. |
| ఆ తరువాత మూడు శంకుస్థాపనలకు | రూ. 100.00 కోట్లు |
| హైదరాబాద్ -విజయవాడ మధ్య అధికారుల ప్రయాణం | రూ. 120.00కోట్లు. |
| రాజధాని ప్రధాన శంకుస్థాపనలకు | రూ.120.00 కోట్లు. |
| రాజధాని కన్సల్టెంట్లు | రూ.300.00 కోట్లు. |
| తాత్కాలిక సచివాలయం, ఇతర మరమ్మతులు | రూ.1100.00 కోట్లు. |
| జన్మభూమి కార్యక్రమాలు | రూ. 125.00 కోట్లు. |
| నవనిర్మాణ దీక్షలకు | రూ. 80.00 కోట్లు. |
| విదేశీ పర్యటనలు, రోడ్డు పోలు( అందరూ కలిపి) | రూ.120.00 కోట్లు. |
| పోలవరం బస్సు యాత్రలకు | రూ 22.50 కోట్లు |
| హ్యాపీ సీటిస్ సదస్సు | రూ. 61.00 కోట్లు. |
| భాగస్వామ్య సదస్సులు | రూ. 150.00 కోట్లు |
| మొత్తం | రూ. 2,620,76 కోట్లు |

# కే.సి.ఆర్ అంటే భక్తి,చంద్రబాబు అంటే చులకనా?


గుంటూరు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావుతో పాటు చిలుకూరి బాలాజీ దేవాలయ అర్చకులు రంగరాజన్ తదితరులకు కేసీఆర్ అంటే భక్తి. చంద్రబాబు అంటే చులకనా అని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కో- కన్వీనర్ సిరపురపు శ్రీధర్ ప్రశ్నించారు. ఇటీవల స్థానిక బ్రాడీపేటలోని చైతన్య వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో శ్రీధర్ మాట్లాడారు. తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి ఎ ఇంద్రకిరణ్‌రెడ్డి నియోజకవర్గంలోని నిర్మల్ పట్నంలో హనుమాన్ భక్తులకు ఘోర అవమానం జరిగిందన్నారు. నిర్మల్‌పట్నంలోని భైంసా రోడ్డులోని శివాజీనగర్‌లో గల హనుమాన్ దేవాలయంలో శనివారం ఆంజనేయస్వామి దర్శనానికి భక్తులు వస్తారని కావున రంజాన్ పండుగను పుస్కరించుకుని దేవాలయానికి దూరంగా మసీదు ఉందనే కారణంతో ప్రభుత్వ అధికారులు, పోలీసుశాఖ అర్చకులు, భక్తులను పూజలు జరగకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆలయానికి తాళాలు వేసి అవమానించారన్నారు. భక్తులపై దౌర్జన్యం జరిగితే హైదరాబాద్‌లో ఉండి ఆంధ్రాలో ఉన్న టీడీపీ, అర్చకుల సమస్యలపై నానా యాగీ చేసే ఐవైఆర్, రంగరాజన్, స్వరూపానందేంద్ర స్వామి, బీజేపీ ఎంపీ జివిఎల్ నరసింహారావు తదితరులు కళ్లకు గంతలు కట్టుకున్నారా అని ప్రశ్నించారు. నిర్మల్‌లో జరిగిన దారుణంపై వారు నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. ఘటనపై తక్షణమే తెలంగాణ బ్రాహ్మణ అర్చక సంఘాలు, స్వామీజీలు, బీజేపీ నాయకులు, స్పందించాలని డిమాండ్ చేశారు.

## వరంగల్‌లో జులై 1వతేదీన 70మందికి సామూహిక ఉపనయాలు



తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘు ఆధ్వర్యంలో జులై 1వతేదీన వరంగల్‌లో 70మందికి సామూహిక ఉపనయనాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సుమారు మూడు వేల మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు వి.జగన్‌మోహనశర్మ ఆధ్వర్యం వహించగా,వరంగల్‌జిల్లా బ్రాహ్మణ సంఘం సహకరించారు. స్థానిక శాసన సభ్యులు వినయ్‌భాస్కర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

## ఇంటర్‌నెట్‌లో హల్‌చెల్ చేస్తున్న ఫోటో ఇది-




## భగవద్గీతపై యు.కె.ప్రధాని అభిప్రాయం ఇది.

మరుజన్మంటూ ఉంటే నేను హిందువుగానే పుట్టాలి. అదీ భారతదేశంలోనే పుట్టాలి. నాకు బైబిలుపైన నమ్మకంపోయింది.

భగవద్గీతలో మొత్తం 700 శ్లోకాలున్నాయి. అందుకని ఆంగ్లంలోని భగవద్గీతను 700సార్లు చదివాను. చదివిన ప్రతిసారి క్రొత్త అనుభూతిని పొందాను. నాజన్మ ధన్యమైంది.

_యు. కె. ప్రధానమంత్రి థెరిస్సా మే.





# రెవిన్యూకు ఆలయాలు!

ఆంధ్రప్రభ సౌజన్యంతో...




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పథకం ప్రకారం దేవాదాయ శాఖను నీరుగార్చేస్తోంది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రధానార్చకులుగా పనిచేసిన రమణ దీక్షితులకు రిటైర్‌మెంట్ ఇచ్చిన తర్వాత రాజుకున్న కుంపటి ఇంకా చల్లార లేదు.తాజాగా మరో అగ్నికి ప్రభుత్వం ఆజ్యం పోసింది. దేవా దాయశాఖకు చెందిన ఆలయాలను రెవెన్యూ శాఖకు అప్పగించేసి ఈ శాఖను పూర్తిగా స్వాధీనం చేసుకునే ఎత్తుగడకు తెరతీసింది. దీనిపై దేవాదాయశాఖ అధికారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించేం దుకు సమాయాత్తమయ్యారు. తాడో పేడో తేల్చుకుంటామని తెగేసి చెబుతున్నారు. తమ శాఖలో గ్రేడ్ 1 ఇఓ నుంచి అదనపు కమీషనర్ వరకు పదోన్నతులు ఇవ్వకుండా తమకు దక్కాల్సిన పదవులు రెవెన్యూకు ఎలా ఇస్తారంటూ వారు మండిపడుతున్నారు. ఇదో పెద్ద రాద్ధాంతంగా మారనుంది.

పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకాతిరుమల దేవస్థానం రాష్ట్రంలోనే అతి పెద్ద మూడో ఆలయం. ఈ ఆలయ ఆదాయం కోట్లు దాటింది. అయితే ఈ ఆలయ ఈవోగా పనిచేస్తున్న ఆ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాధరావు కాకినాడ మల్టీజోన్-1 రీజనల్ జాయింట్ కమీషనర్‌గా బదలీ చేసి, అదే ఆలయానికి ఇన్‌చార్జి ఈవోగానూ నియమించింది. ఇది జరిగి పది రోజులు కాకముందే మరోసారి ఆ ఉత్తర్వులు మార్చేసి త్రినాధరావును ఆర్ జెసిగా పరిమితం చేసి ద్వారకా తిరుమల దేవస్థానం ఈవోగా రెవెన్యూశాఖకు చెందిన డిప్యూటీ కలెక్టర్ డి పెద్దిరాజును నియమించింది. అలాగే శ్రీకాళహస్తి దేవస్థానం ఈవోగా పనిచేస్తున్న ఆర్‌జేసీ క్యాడర్ అధికారి డి. భ్రమరాంబను బదిలీ చేసి ఆమెకు పోస్టింగ్ ఇవ్వకుండా ఆమె స్థానంలో కర్నూలు జేసీ-2గా పనిచేస్తున్న ఎస్. రామస్వామిని నియమించారు. దీంతో మనస్థానానికి గురైన భ్రమరాంబ తన ఈ శాఖలో పనిచేయలేనం టూ, వీ.ఆర్.ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రెండు ప్రధాన దేవాలయాలను దేవాదాయశాఖ ఈవోలకు కాకుండా రెవెన్యూ శాఖకు అప్పగించడంపై తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే అన్నవరం దేవస్థానం ఇఓగా రెవెన్యూకే చెందిన డీఆర్‌వో క్యాడర్ అధికారి మారిశెట్టి జితేంద్ర వ్యవహరిస్తున్నారు. పిఠాపురం శ్రీపాదసంస్థానం ఈవోగానూ ఆయనే ఉన్నారు. అలాగే శ్రీశైలం దేవస్థానం రెవిన్యూ అధికారికే అప్పగించారు. తాజాగా విజయ వాడ కనకదుర్గ ఆలయ ఇఓగా ఐఎఎస్ అధికారి పద్మను నియమిం చారు. గతంలో కర్నూలు దేవాదాయశాఖ డిప్యూటీ కమీషనర్‌గా కూడా రెవెన్యూ అధికారినే నియమించారు. వాస్తవానికి ద్వారకా తిరుమల ఈవో పోస్టు కోసం దేవాదాయ శాఖకు చెందిన విశాఖ, కర్నూలు డీసీలు ప్రయత్నించారు. వారిని కాదని రెవెన్యూకే అప్పగించారు.రెవెన్యూశాఖకు దేవాదాయ శాఖను కట్టిపెట్టి త ద్వారా ఆలయాల ఆదాయాన్ని దారిమళ్ళించే ప్రయత్నమే ఇదంటూ దేవాదాయశాఖ ఈవోలు ఆరోపిస్తు న్నారు . దేవాదాయశాఖకు చెందిన ఆలయాల్లో నిత్య దీప ధూప నైవేద్యాలు, ఉత్సవాలు, కల్యాణాలు ఎలా చేయాలి. అర్చకులు రానపుడు ప్రత్యామ్నాయంగా ఏం చేయాలి తదితర అంశాలు, పూజాదికాల గురించి తమశాఖకు తెలుస్తుంది తప్ప దేవాదాయశాఖ నుంచి రెవిన్యూకు అప్పగిస్తే ఏం జరుగుతుందో కనకదుర్గ గుడిలో జరిగిన క్షుద్ర పూజలే నిదర్శనమని ఈవోలు ఆరోపిస్తున్నారు.

అలాగే అన్నవరంలో పాత ఇఓగా పనిచేసిన రెవిన్యూ అధికారి ఉండగా రోజూ అక్కడ ఘర్షణలు జరిగేవి. వ్రత పురోహితులుతో రోజూ తగాదానే. ఇక్కడ నుంచి బదిలీ అయ్యాక ఆయన ఏసీబీకి దొరికేసారు. దేవుని ఆదాయంపై కన్నేసిన ప్రభు త్వం దొడ్డిదారిన తమ శాఖలోకి రెవెన్యూ అధికారులను పంపు తోందని తిరుమల తరహాలోనే ఇక రోజూ ఆలయాల్లో గొడవలు, వివాదాలు జరగడం ఆనవాయితీగా మారుతుందని ఇఓలు ఆరోపి స్తున్నారు.కాగా దీనిపై న్యాయస్థానంలో సవాల్ చేసేందుకు అధికా రులు సమాయాత్తమయ్యారు.

ఇక దేవాదాయశాఖా పరంగా చూస్తే 12 సంవత్సరాల నుంచి డీపీసీ (డిపార్టుమెంట్ ప్రమోషన్ కమిటీ)ని వేయలేదు. దేవాదాయశాఖలో ఇఎఎస్ అధికారి అయిన కమీషనర్ క్రింద రెండు అదనపు కమీషనర్‌లు, 9 జాయింట్ కమీషనర్; 12 డిప్యూటీ కమీషనర్, 68 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు ఉన్నాయి. జాయింట్ కమీషనర్‌లకు సంబంధించి ప్రధాన కార్యాలయంలో ఎస్టేట్ ఆఫీ సర్, కాకినాడలో ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ అధికారితో ఆటు అన్న వరం, శ్రీకాళహస్తి, సింహాచలం, ద్వారకాతిరుమల, పెనుగంచి ప్రోలు, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గ ఆలయాల ఇఓ పోస్టులు కూడా జాయింట్ కమీషనర్‌లకే ఇవ్వాలి. అయితే ఇపుడీ పోస్టులు ఒక్కొక్కటిగా రెవెన్యూకు అప్పగించేస్తున్నారు.

రాష్ట్రంలో 40 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.తూర్పు గోదావరి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వాడ పల్లి, ఐనవిల్లి, అంతర్వేదిలతోపాటు ఇతర జిల్లాలోని పెనుగంచి ప్రోలు,సింహాచలం, తదితర ఆలయాలను రెవెన్యూకు అప్పగించేం దుకు ఫైలు సిద్ధం చేసినట్లు సమాచారం.ఇప్పటికే కాకినాడ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ పోస్టు రెవిన్యూకే ఇచ్చారు. చిత్తూరు జాయింట్ కమీషనర్ పోస్టు ఖాళీగా ఉండడంతో శ్రీకాళహస్తి ఇఓగా నియమి తులైన రెవెన్యూ అధికారినే ఆ పోస్టులో ఇన్‌చార్జిగా కొనసాగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పైగా కమీషనర్ అసలు తమను ఈశాఖకు చెందిన అధికారులుగా కాక పురుగుల్లా చూస్తున్నారంటూ ఈవోలు మండిపడుతున్నారు. తమకు పదోన్నతులు ఇవ్వకుండా, తమకు రావల్సిన పోస్టులు కూడా రెవెన్యూకు ఇచ్చేస్తే తామెందుకని తమకు వి.ఆర్.ఎస్ ఇచ్చి పంపేయాలని వారు కోరుతున్నారు.●



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి
సీతాపతిరావు,గుంటూరు

## దుర్వాసుడు

ఋషులలో ప్రత్యేకించి పేర్కొనదగినది దుర్వాసుని. ఈయన అత్రిఅనసూయల వర పుత్రుడు. త్రిమూర్తులభార్యలు అనసూయ పాతివ్రత్య మహిమనెరుగ గోరి తమ భర్తలను అన సూయ దగ్గరకు పంపించారు. ఆ సమయంలో అత్రి మహర్షి తపస్సాచరిస్తున్నాడు. అత్రి అనగా త్రిగుణములగు సాత్విక,రాజసిక, తామసిక గుణములకతీతుడని అర్థము. అట్లాగే మూడు సంఖ్యతో వచ్చే అన్నిటికి అతీతుడని భావము. ఇక అనసూయ అనగా అసూయలేనిదని అర్థము. త్రిగుణాతీతుడు, అసూయకతీతురాలు దుర్వాసమహర్షి తల్లిదండ్రులు. త్రిమూర్తులు అనసూయ దగ్గరకు వచ్చి తమకు ఆకలిగా ఉన్నదని ఆహారం కావాలని అడిగేరు. ఆమె సరేనన్నది. తీరా ఆమె వారికి ఆహారం ఈయటానికి సిద్ధపడి నప్పుడు వారామెను నీవు శరీరం పైన వస్త్రములు లేకుండా మాకు ఆహారమీయమని కోరేరు. ఆమె తన భర్తను మనసులో తలచి ఆయన అనుజ్ఞతో త్రిమూర్తులపై మంత్రించిన నీళ్లు చల్లింది. మరుక్షణం వాళ్లు చిన్న పిల్లలుగా కొద్దిదినాల క్రింద జన్మించిన వారిగా మారిపోయారు. ఆమె వారి కోరికననుసరించి శరీరంపై వస్త్రాలు లేకుండా వారికి పాలిచ్చి ముగ్గురిని ఉయ్యాలలో పండుకోబెట్టింది. కొద్దికాలంలోనే అత్రిమహర్షి ఆశ్రమానికి వచ్చాడు. అనసూయ దగ్గరకు వెళ్లిన భర్తలు తిరిగిరాలేదని త్రిమూర్తుల భార్యలు అనసూయ దగ్గరకు వచ్చి తమ భర్తల సంగతి అడిగేరు. ఆమె ఉయ్యాలలో ఉన్నచిన్న పిల్లల ను చూపిం చింది . విషయం తెలిసిన త్రిమూర్తుల భార్యలు అత్ర అనూయలను తమ భర్తలను అనుగ్రహించమని ప్రార్థించారు. వారు చిన్న పిల్లలను త్రిమూర్తులుగా మార్చేరు. వీరి శక్తిని గ్రహించిన త్రిమూర్తులు అత్రి అనసూయలను వరం కోరమన్నారు. వారు మీ అంశతో మాకు సంతానాన్నిమ్మన్నారువారే దత్తాత్రేయుడు, దుర్వాసుడు, చంద్రుడు. తల్లిదండ్రుల అనుమతితో చంద్రుడు ఆకాశంలోకి చేరి వెన్నెలకు కారకుడైనాడు. దత్తాత్రేయుడు తపశ్శక్తితో యోగాన్ని సాధించి చాలా మందికి యోగం బోధించాడు. ఇక దుర్వాసుడు తపస్సాధన చేశాడు. గొప్పతపశ్శక్తిని పొందేడు. ముక్కోపిగా లోకం లో పేరు పొందేడు. భారత, భాగవతాల్లో మరికొన్ని చోట్ల దుర్వా సుని విషయం ప్రస్తావనకు వస్తుంది.

యాదవ వంశరాజు శూరుడు, ఆయన పెద్ద కూతురు ప్రథ. ఈమె వసుదేవుడి చెల్లెలు. శూరుడి మేనత్తకొడుకు కుంతి భోజుడు. కుంతి భోజుడికి సంతతిలేకపోతే శూరుడు ప్రథను కుంతిభోజుడికి పెంచుకోవటానికి ఇచ్చాడు. ఆమెకు కుంతి అని పేరు పెట్టి పెంచుకున్నాడు. ఇక్కడ మనం ఒక విషయం గ్రహిం చాలి. క్షత్రియులలో చాల తెగలవారున్నారు. అవియదు, వృష్ణి, భోజ, కుకుర, అంధక వంటి పేర్లతో ఉంటవి. వాటిలో యదువంశం ఒకటి. ఆయన వంశానికి సంబంధించిన వాడే శ్రీకృష్ణుడు. కనుకనే ఆయనను యాదవుడని గూడా పిలిచేవారు. ఇక ప్రస్తుతానికి వస్తే కుంతి సంతానమే కౌంతేయులు. ఆమెకు ప్రథ అనే పేరు కూడా ఉన్నది కనుక ఆమె సంతానం పార్థివులు. అర్జునుడు పార్థుడగా అందరికీ పరిచయమే. ధర్మరాజును గూడా పార్థుడం టారు.

ప్రథ తండ్రి దగ్గర పెరుగుతున్నప్పుడే ఆయన ఇంటికి చాలామంది మునులు వచ్చేవారు. ఆమె తండ్రి ఆనతితో వాళ్లందరికి చక్కని భోజనం ఏర్పాటు చేసేది. ఒకనాడు దుర్వాసుడు కుంతి భోజుడి ఇంటికి వచ్చి తనకాహారం కావాలన్నాడు. కుంతి ఆయన కోరిన భోజనం పెట్టి ఆయనను సంతృప్తిడిని చేసింది. ఆయన పోతూ పోతూ కుంతికి ఒక మంత్రం ఉపదేశించి ఈ మంత్రంతో నీవు కోరిన దేవతను ప్రత్యక్షం చేసుకోవచ్చు. ఆ దేవత వరంతో సంతానం కనకవచ్చన్నాడు. ఋషులు క్రాంత దర్శనులు. అంటే ముందుగా జరుగబోయే దానిని ఇప్పుడే చూడగలరు. పాండు రాజుకు శాపం కలుగుతుందని, ఆయనకు సంతానం కావాలంటే కుంతికి వరం ఇవ్వాలని భావించి దుర్వాసడామెకు మంత్రం ఉపదేశించాడని మనం భావించాలి . తరువాత ఆమె భర్త అను మతితోనే ఈ మంత్ర ప్రభావంతో ముగ్గురు పిల్లలను కనటమేగాక ఆ మంత్రాన్నే తన సవతికి కూడా ఉపదేశించి ఆమె సంతానం పొందటానికి సహకరించింది. దుర్వాసుడు తన తపః ప్రభావంతో పొందిన శక్తి వల్ల కుంతికి మంత్రోపదేశం చేసి మహాభారత యుద్ధానికి తన వంతు సహకారం చేశాడు. కుంతి మంత్రోపదేశం పొందగానే దానిని పరీక్ష చేయాలని కోరి సూర్యుడిని ప్రత్యక్షం చేసుకోనటం, ఆయన కర్ణుడుని ఇవ్వటం ఆమె ఆ పిల్లవాడిని నదిలో వదలి పెట్టటం, సూతుడికి అతడు దొరకటం, కర్ణుడి కారణంగా భారత యుద్ధం జరగటం ఇదంతా మనం ఎరిగినదే. త్రిమూర్తులలో శివాంశతో జన్మించినవాడు దుర్వాసుడు. ఆయన ప్రభావమెక్కువ. ఆయనకు కోపమూ ఎక్కువే. కొన్ని సమయాలలో ఆయన కోపం వల్ల అందరికి కీర్తి పెరగటం మనం చూడవచ్చు. ఇది అంబరఘుని విషయంలో కనిపిస్తుంది.

మిగతా వచ్చే సంచికలో . . .

"సజ్జనులతో మైత్రి సాయం కాలపు నీడలాంటిది"



# యజ్ఞోపవీతం + వివాహబంధం

## ప్రతినెలా 8పేజీల అనుబంధం

### జులై - 2018



## నియోగి - వధువులు

**1. ఆరువేల నియోగులు,గోత్రం-కాశ్యపస,** చామర్తి దివ్య మానస,23/10/1992,ఉదయం 9-50ని॥లకు,,గుంటూరు , ఉత్తర-2,ఎత్తు 5'1" తెలుపు, చదువు:- బిటెక్,(సిఎస్ఇ) ,ఎమ్‌బిఎ ఫైనాన్స్ ,కావలసినవి:-సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ లేదా గవర్నమెంట్ ఉద్యోగం,2-5 సంవత్సరముల తేడా ఉండాలి. అడ్రస్: సిహెచ్. ఆంజనేయ ప్రసాద్, 1-12/5, శ్రీ వెంకట రెసిడెన్సీ బాలాజినగర్, తాడిగడప, విజయవాడ ,.సెల్:-9885409759.

**2. ఆరువేల నియోగులు, గోత్రం:- లోహిత,**చింతపల్లి లక్ష్మీ సావిత్రి మౌనిక,17/02/1994,రాత్రి 5-37ని॥లకు , నరసరావుపేట భరణి-3, 5'6" తెలుపు,ఉద్యోగం -సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, పోలారిస్ , హైదరాబాద్ నెలకు10,000రూ॥ **కా.వి.**:- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ లేదా గవర్నమెంట్ ఉద్యోగం,2-5 సంవత్సరముల తేడా ఉండాలి. **చిరునామా:**-సి. సోమసుందరరావు వేదాద్రి, జగ్గయ్యపేట, మండలం, కృష్ణ జిల్లా సెల్:। 9052117828,7799786981.:

**3. ఆరువేల నియోగులు,గోత్రం:- భారద్వాజస** కోపల్లె సాయి సౌమ్య చదువు:- బిటెక్, 22/02/1994 ఆరుద్ర-3, ఉదయం 2-08 ని॥లకు, రంగు ఎరుపు ఉద్యోగం: Manager, (Scale 1)APCOB, Vja (Govt), కా.వి.: Govt/Bank/ CA,near Vja, 2-4 సంవత్సరముల తేడా ఉండాలి. **చిరునామా:**కె. వెంకటేశ్వర రావు ఫ్లాట్-107, నీలగిరి బ్లాక్,ప్రకృతి విహర్ అపార్ట్‌మెంట్స్ , నారాయణపురము కాలని, పోరంకి ,విజయవాడ. సెల్:9866383870.

**4.ఆరువేల నియోగులు, గోత్రం:- హరితస.** క్రోవ్విడి. శ్రీదేవి,(రెండవ వివాహం పిల్లలు లేరు) 16/03/1970, 2-00 ఉదయం, గుడివాడ ఆరుద్ర -2,ఎత్త:- 5',రంగు:- చామన్‌చాయ **కా.వి.**:- డిగ్రీ, గవర్నమెంట్/ప్రైవేట్ జాబ్, నెలకు రూ. 30,000/-,***అడ్రస్:***- కె.వి.కె. నగేష్ కుమార్. 5-17, వేణుగోపాల స్వామి గుడి వీధి, గొల్లపూడి, విజయవాడ. సెల్:- 9177522722.

**5.ఆరువేల నియోగులు, గోత్రం:- కన్వస,** తుర్లపాటి శశికళ, 01/07/1993, రాత్రి 11-45ని॥లకు,జ్యేష్ఠ-1వ పాదం, విశాఖపట్నం, ఎత్తు:5-4, ఎరుపు చదువు:బిబిఎమ్, ఎమ్ఎ లియర్ కా.వి:- గవర్నమెంట్ /బ్యాంక్/సాఫ్ట్‌వేర్ జాబ్,నెలకు రూ. 50,000/-, 4-5 వయస్సు తేడా. ***అడ్రస్:*** టి. శ్రీనివాసరావు, ఎస్ ఎఫ్-4, సాయి నివాస్ అపార్ట్‌మెంట్స్ కేతినేని వారి స్ట్రీట్, కరెన్సీ నగర్, విజయవాడ. సెల్:-9618369526

**6.ఆరువేల నియోగులు,గోత్రం:- భారద్వాజ,** రావినూతల శ్రీరమ్య, 02/06/1993, 6-45ని॥లకు ఎఎమ్, పామర్రు, స్వాతి నక్షత్రం-3వ పాదం, ఎత్తు 5-2 రంగు: చామన్ ఛాయ, బి.టెక్. (ఇసిఇ) ,ఉద్యోగం:-టి.సి.ఎస్,చెన్నై సంవత్సరానికి రూ. 5.25 లక్షలు **కా.వి:**- సాఫ్ట్‌వేర్ ,బి.టెక్, 3-4 సంవత్సరముల వయసు తేడా, **అడ్రస్:** ఆర్. వెంకటేశ్వర రావు, 5-77,వేణు గోపాల స్వామి గుడి రోడ్ ఎదురు అంగాలకుదురు తెనాలి. సెల్:-9440071797

మిగతా ప్రక్క పేజీలో . . .

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా,సెల్:9966250595.

## వధువులు వధువులు

**7.ఆరువేల నియోగులు, గోత్రం:-కౌశికస,**చావలి మహాలక్ష్మీ, 11/01/1991,రాత్రి 1-05 ని॥లకు మచిలీ పట్నం, అనురాధ-1, ఎత్తు 5'2", రంగు:- చామన్ ఛాయ చదువు:-బి.టెక్(ఇఇఇ) **కా.వి:-**ఇంజనీర్, ఎస్‌బి, అడ్రస్:- సి.హెచ్. వి. సుబ్రమణ్య శర్మ, 28/487-2, వేచావరి స్ట్రీట్, సర్కిల్ పేట్, మచిలీపట్నంసెల్:- 9959808540.

**8.ఆరువేల నియోగులు, గోత్రం:-కౌండిన్యస** మద్దాలి కిరణ్మయి, 19/01/1992,ఉదయం00-30 ని॥లకు గుంటూరు ఆరుద్ర-3, ఎత్తు:- 5'7", తెలుపు చదువు:- బి.టెక్. కా.వి :- గవర్నమెంట్/ప్రైవేట్ రూ.70,000/ నెలకు ఉండాలి. అడ్రస్: ఎమ్.వి. రామారావు, 76-8/2-4/31. మున్నులూరు సుబ్బరాయుడు స్ట్రీట్, భవానిపురం విజయవాడ.సెల్:- 9491543794,.

**9. .ఆరువేల నియోగులు, గోత్రం:-కౌండిన్యస,** పొత్తూరి మంజూష, 13/04/1992,ఉదయం 6-20, మాచర్ల మఖా నక్షత్రం -2 వపాదం ఎత్తు 5-3, రంగు : తెలుపు, చదువు:-బి.కామ్, ఎమ్‌బిఎ, సిఎ ఇంటర్, ఎమ్‌సిఎ ఫైనల్ , కా.వి:- సిఎ లేదా బ్యాంక్ ఉద్యోగం ఇఎమ్‌పి, 2-3సం॥ల తేడా వుండాలి. అడ్రస్: పి. జగదీష్ బాబు, 41-4-24ఎ, మెటల్ బజార్, కృష్ణలంక, విజయవాడ-13.సెల్:- 9848299309

**10.ప్రధమ శాఖ నియోగులు, గోత్రం:-శ్రీవత్సస ,** టి.పి.వి.ఎన్. విశాలాక్షి, 10/01/1991, ఉదయం 9-03 ని॥లకు ,ఒంగోలు, విశాఖ-1, ఎత్తు:5', రంగు:తెలుపు, చదువు:బి.టెక్, ఉద్యోగం:- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ , టి.సి.ఎస్, హైదరాబాద్ సంవత్సరానికి 9.5 లక్షలు. **కా.వి:-**సాఫ్ట్‌వేర్ లేదా బ్యాంక్, **అడ్రస్:** ఎ.వి. శ్రీనివాస రావు, 26-33-18, ఎ.టి. అగ్రహారం, గుంటూరు. సెల్:- 8008342263

## వైదికి - వధువులు

**1.వైదికి-భారద్వాజస-**కందుల గాయత్రి-18-10-1987-ఉద॥4గంట॥-మద్రాసు-మఖ-2వ పాదం, బి.యస్.సి., కంప్యూటర్స్-5.7" **-కా.వి:** యం.టెక్/యం.సి.ఏ/బి.టెక్/యం.బి.ఏ,ఉద్యోగి-**కాంటాక్టు:** కె.సుందరరామశర్మ,సి-406, ఏ.ఆర్.కె.హెూమ్స్,బొల్లారం,సికింద్రాబాద్,సెల్:9492056379.

**2.వైదికి వెలనాడు,కౌశికస,** ధూళిపాళ శ్రీవల్లి సాయి దుర్గ,12/07/1995, ఉదయం 11-36 విజయవాడ, పూర్వాషాడ-3, ఎత్తు:5'3", రంగు:చామన్‌ఛాయ,చదువు:-బి.ఎస్.సి (కంప్యూటర్స్) **కా.వి :-** సెటిల్‌డ్ జాబ్, ఎస్‌బి, **అడ్రస్:** డి. మురళీ, 2-2/1-7ఎ గ్యాస్ కో స్ట్రీట్, బాలాజి నగర్ నిడదవోలు, సెల్:- 9440569883, 9398561241.

**3. వైదికి వెలనాడు,గోత్రం:- భారద్వాజస,** చోదవరపు శ్రీజ్యోతి,, 27/03/1990, సాయంత్రం 4-32 తణుకు,రేవతి-1 వ పాదం, ఎత్తు 5'5" రంగు: తెలుపు చదువు:-బి.టెక్ (ఇసిఇ),**కా.వి :-** బి.టెక్/ ఎమ్.టెక్/ బ్యాంక్, ఎస్‌బి, **అడ్రస్:-** సి.హెచ్. విఠల్‌రావు, 31-13-13, పొతినేని వారి స్ట్రీట్, మాచవరం, విజయవాడ-4.సెల్:- 8008313098

**4.వైదికి వెలనాడు,గోత్రం:-కౌండిన్యస,** రాళ్లబండి శాంతిలత , 25/05/1988, ఉదయం 12-55 ని॥లకు విజయవాడ,పుబ్బ నక్షత్రం-2 వపాదం ఎత్తు:5'4" రంగు :తెలుపు చదువు:-బిఎ,ఎల్‌ఎల్‌బి, ఉద్యోగం:- లాయర్ నెలకు 20,000రూ.**కా.వి:-** గవర్నమెంట్/ప్రైవేట్ జాబ్, రూ.50,000/-నెలకు,**అడ్రస్:** ఆర్. సుబ్రహ్మణ్యం , 20-6-3-1, అయోధ్యనగర్, విజయవాడ.సెల్:- 80960146241.

**5.వైదికి వెలనాడు,గోత్రం:- గౌతమస,** కావూరి శ్రీలక్ష్మీచిత్ర, 30/09/1991,ఉదయం 6-50ని॥లకు , విజయవాడ,

మిగతా ప్రక్క పేజీలో . . .

# వధువులు

మృగశిర-3,ఎత్తు 5'1", రంగు: తెలుపు చదువు:-బిఇ(ఇఐఇ), ఉద్యోగం:- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బెంగుళూరు సంవత్సరానికి రూ. 8లక్షలు. **కా.వి:-** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయ్యుండి బెంగుళూరులో వుండాలి. ఎస్‌బి, **అడ్రస్.** కె. కల్యాణ రావు, బి7/12, ఫస్ట్ ఫ్లోర్,శేష మహల్ కాలని, కామచ్చ, వారణాసి, సెల్:- 9415302727.

**6.వైదికి వెలనాడు,గోత్రం:- హరితస,** గోర్తి కల్పన, 23/05/1990, ఉదయం 4-45 ఆకివీడు భరణి-1, ఎత్తు:-5'1", రంగు:- తెలుపు చదువు:-బి.ఎస్.సి. ఎమ్ సి ఎ, కా.వి :- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ /గవర్నమెంట్ జాబ్, 4సంవత్సరాల వయస్సు తేడా ఎస్‌బి, అడ్రస్: జి. కామేశ్వర రావు,104, లహరి టవర్స్, శ్రీరామపురము, జువ్వాలపాలెం రోడ్, భీమవరం. సెల్:6 08816-221163, 9290836203.

**7. వైదికి వెలనాడు,గోత్రం:-కౌశికస,** చావలి మంగళ శ్రీమహలక్ష్మి, 05/06/1990, సాయంత్రం:- 4-35 , విశాఖపట్నం,స్వాతి నక్షత్రం:-4వ పాదం, ఎత్తు 5'4" రంగు:తెలుపు చదువు:బి. టెక్. (ఇఇఇ), (ఎమ్‌బిఎ), ఉద్యోగం: ఇన్‌ఫోసియన్ హైదరాబాద్, సంవత్సరానికి రూ. 9లక్షల **కా.వి :-** ఎమ్‌బిఎ సాఫ్ట్‌వేర్, ఎస్‌ఎన్‌బి, **అడ్రస్:-** సిహెచ్.వి. రామశేషయ్య, 4-2-693, వరదయ్య నగర్ ఖమ్మం.

**8.వైదికి వెలనాడు,గోత్రం:- హరితస,** మల్లాది భావన, 01/01/1995, సాయంత్రం: 5-45 ని॥లకు విజయవాడ, పూర్వాషాడ-2, ఎత్తు: 5'6" రంగు :తెలుపు చదువు:- బి.ఫార్మసి, **కా.వి :-** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కార్పోరేట్ కో, ఫారన్ ఎస్‌ఎన్‌బి **చిరునామా:-** ఎమ్ కృష్ణ కుమార్, 23-11-30, కాకరపర్తి వారి వీధి, ఎస్‌ఎన్ పురము, విజయవాడ సెల్:-9703729195.

**9.వైదికివెలనాడు, గోత్రం:-శ్రీవత్సస,** గుంటూరి శ్రీతేజ , 15-04-1991, ఉదయం 6-00గం॥ల ని॥లకు విజయవాడ అశ్విని నక్షత్రం -2 వపాదం, ఎత్తు-5'4" రంగు:తెలుపు చదువు:ఎమ్‌టెక్. **కా.వి :-**సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ లేదా ఏదైనా మంచి ఉద్యోగం, ఎస్‌బి. **చిరునామా:-** జి.వి కృష్ణమూర్తి ఫ్లాట్ నెం:- 186, ఆర్‌టిసి కాలని, రోడ్ నెం:- 4 పడమట, విజయవాడ. సెల్:8977042194.

**10. వైదికివెలనాడు గోత్రం:- శ్రీవత్సస,** మంత్రాల గిరిజ, 20/03/1993ఉదయం 8-55 ని॥లకు విజయవాడ ధనిష్ఠ నక్షత్రం -3 వ పాదం ఎత్తు 5'5", రంగు : చామన్ ఛాయ, చదువు:బిటెక్ (ఇఇఇ) **కా.వి:-** బిటెక్/ ఎమ్‌టెక్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ , **చిరునామా:-** ఎమ్.దుర్గప్రసాద్, 42-60/1-9 బ్లాక్ నెం:7 సింగ్ నగర్ ,విజయవాడ. సెల్: 8297571206.

## నియోగి-వరులు

**1.గోత్రం:-గౌతమస,** మద్దాలి వెంకట రవికాంత్, 25-6-1988, సాయంత్రం 6-00గం॥లకు బాపట్ల, స్వాతి నక్షత్రం-1 వపాదం, ఎత్తు -5'11", రంగు:- ఎరుపు చదువు:- బి.ఎస్.సి(కంప్యూటర్స్)ఎమ్‌సిఎ, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్‌ఇంజనీర్ క్లిక్ టెక్నాలజి కంపెనీ, హైదరాబాద్ నెలకు 40,000 రూ.,కా.వి:- తెలుపు రంగు , బిటెక్ లేదా ఎమ్‌బిఎ ఉద్యోగం చేస్తుండాలి. చిరునామా:- ఎమ్ సత్యనారాయణ, బిఎస్‌ఎల్‌ఎన్ కాలని, ఎ-1,మాచవరం రోడ్ చుట్టు గుంట ఏలూరు రోడ్ విజయవాడ సెల్:- 9494533593.

**2.గోత్రం:- ఆత్రేయస,** పంచలవరపు యోగేష్ హేమంత్ 15-12-1989 సాయంత్రం 6-43 ని॥లకు రాజమండ్రి పుష్యమి నక్షత్రం-2 వపాదం ఎత్తు : 5'9" రంగు:తెలుపు, చదువు:బి.ఫార్మసి ఉద్యోగం:- సినీయర్ ఎగ్జిక్యూటివ్, ఆప్టిమస్ ఫార్మ,కో, సంవత్సరానికి 3లక్షల 60.000రూ. కా.వి:- ఏదైనా డిగ్రీ చేసి ఉద్యోగం చేయాలి. రంగు తెలుపు చిరునామా:- ఆర్. కామేశ్వర శర్మ , ఇందిర రెసిడెన్సీ డోర్ నెం-21-4-18, అల్లూరిసీతారామరాజు వీధి ముత్యాలంపాదు విజయవాడ. సెల్:- 9951756190.

మిగతా ప్రక్క పేజీలో . . .

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా, సెల్:9966250595.

## వరులు

**1.వైదికి-తెలగాణ్యులు-హరితస-**శ్రిష్టి శీతారామరవికృష్ణ -5-9-1989-ఉద॥ 2.20 ని॥లకు-స్వాతి-1వ పాదం-బి.టెక్-ఆంధ్రాబ్యాంకు మేనేజరు-నెలకు రూ.50వేలు-**కా.వి:** బి.టెక్/బి.యస్.సి., /యం.బి.ఏ/ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం/ బ్యాంకు ఉద్యోగి - **కాంటాక్ట్:** శ్రిష్టి వెంకట సుబ్రహ్మణ్యశర్మ,త్రిపురాంతకం-పోస్టు,ప్రకాశంజిల్లా, సెల్: 9959578581/8333015096.. .(6-4)

**4.వైదికి-తెలగాణ్యులు-**వెంగల వెంకట సాయి కృష్ణ సందీప్-10-11-1990-శ్రీవత్సస-ఆశ్లేష-4వ పాదం-బి.టెక్- 5.8”-సాఫ్టువేర్ ఇంజనీర్-ఒరికల్ ప్రైవేట్ కంపెనీ-నెలకు రూ.70వేలు-**కా.వి:** సంప్రదాయం,బి.టెక్ చదివి ప్రొఫెసర్ ఉద్యో గం లేదా ఉద్యోగి. **కాంటాక్టు:** వి.శ్రీనివాస మూర్తి,ఇం.నె.1జ508,జానకిరామ్ పేట,గూడూరు-524101సెల్: 7989506898, 94733 54453.(6-6)

**5.ఆరువేల నియోగి-భారద్వాజస- (ద్వితీయ వివాహం,ఒక మగపిల్లవాడు కలదు)** -తాడువాయి శివశంకర్ -5-11- 1975-అనూరాధ-2వ పాదం-యం.ఏ.,బి.ఇ.డి.,- 5.6”-ఎయిడెడ్ స్కూలులో టీచర్-గుంటూరు-నెలకు రూ.45 వేలు-**కా.వి:** సాంప్రదాయక కుటుంబం,.**కాంటాక్టు:** శివప్రసాదరావు,రిటైర్డ్ టీచర్, ఇం.నె.1-408, పోలేరమ్మగుడి దగ్గర,పాతూరు,మాచర్ల,గుంటూరుజిల్లా, సెల్:9959585105/996328 9156.(6-5)

**6.ఆరువేలనియోగి-కణ్వస-**భాస్కర్ చిలకపాటి-26-3-1989-ఉద॥ 6.30ని॥లకు-ఒంగోలు,విశాఖ-3వ పాదం-యం.ఏ.,(సోషయాలజి)-5.6’’-తెలుపు-మైనంపాడులో వి.ఆర్.ఏ-నెలకు.రూ.15వేలు-**కా.వి:** సాంప్రదాయ కుటుంబీకం- **కాంటాక్టు:** చలప్పాలెం-గ్రామం,మైనంపాడు-పోస్టు,సంతనూతలపాడు మండలం,ప్రకాశంజిల్లా,సెల్: 7893033787 (రామకృష్ణ).(6-4)

**7.వైదికి-తెలగాణ్యులు-హరితస-ఆలశ్యవివాహం-**కందర్ప శ్రీధర్-8-11-1975-ఉద॥ 8.15-పూర్వాభద్ర-2వ పాదం-బి.యల్.,5.3”-చామనచాయ-స్వయం ఉపాది-నెలకు రూ.10వేలు,**కా.వి:** 10వ/ఇంటర్/డిగ్రి,వయసు తేడా 10సం॥లు ఉనాంన ఫర్వాలేదు,**కాంటాక్టు:** కె.సూర్యభాస్కర్,ఇం.నెం.17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్,రాజమండ్రి- 533105, సెల్: 73822 87199.(6-3)

**8.ఆరువేలనియోగి-పరాశరా-**మద్దాలి వంశీకృష్ణ-1-12-1986-నెల్లూరు-యం.టెక్-5.10”-అసిస్టెంట్ ప్రొఫెసర్-నెలకు రూ.40వేలు-**కా.వి:** మంచి కుటుంబం,ఆధ్యాత్మిక చింతన,కలుపుగోలుతనం కలిగిన,ఉద్యోగం చేసినా/చేయకపోయినా ఫర్వాలేదు, **కాంటాక్టు:** యం.రేవతి,కేరాఫ్ యం.వంశీకృష్ణ,303,సాహితీ అవెన్యూ,రైల్వేగేట్ రోడ్,వేదాయపాలెం,నెల్లూరు-524004,సెల్: 7097452344.(3-2)



**9.ఆరువేలనియోగి-**బురుగుబండ్ల హనుమత్ వెంకట శేషగిరిరావు-2-10-1983-ఉద॥ 9.46లకు-పుష్యమి-4వ పాదం-డిగ్రీ-5.7”-కంప్యూటర్ హార్డువేర్-నెలకు రూ.35వేలు,-స్వంత ఇల్లు భూములు కలవు,**కాంటాక్టు:** బి.వి.నరసింహా రావు,6-2-95.2వ లైన్,5వ క్రాస్ రోడ్డు,అరండల్‌పేట,నారాయణ స్కూలు ఎదురుగా,గుంటూరు,సెల్:9908356060, (6-2)

**10.వైదికి-కౌండిన్యస-**పర్యం చెంచు శ్రీధర్,16-6-1988-రేవతి-డిగ్రీ-5.8”-తెలుపు-పూజారి మరియు మెకానిక్-నెలకు రూ.25వేలు,**కా.వి:** 10వ తరగతి/ఇంటర్,తగిన సంబంధం,గృహిణి,**కాంటాక్టు:** పర్యం చెంచుమణి,సంతవేలూరు-పోస్టు, చిత్తూరుజిల్లా-517645,సెల్:9666523627.(6-2)

**11.ఆరువేల నియోగులు-భారద్వాజస-**చంద్రశేఖర్-21-11-1985-పూర్వాభాద్ర-1వ పాదం-తెల్ల॥.4గం॥లకు-బి.టెక్., పి.జి (డిప్లొమా ఇన్ బ్యాంకింక్) -5.5”-చామనఛాయ-కాలేజిలో ఫ్యాకెల్టీ-నెలకు రూ.లక్ష-**కా.వి:** 4లేదా సం॥ల వయసు తేడా,బి.టెక్ లేదా యం.బి.ఏ లేదా ఏదైనా డిగ్రి,,**కాంటాక్టు:** బి.భానుప్రసాద్,23-11-56,రామమందిరం,సత్యనారాయణ పురం,విజయ వాడ,-530011,సెల్: 0866-2539163,9985164200(1)

**12.యజుశ్శాఖ-శ్రీవత్సస-**భూమరాజు సాయి వంశీ-**(ద్వితీయ వివాహం)**-26-5-1989-శ్రవణ-4వ పాదం-రాత్రి.9.00, పదవ తరగతి,5.2”-ఎరుపు-నెమలిగుండ్ల రంగనాయకస్వామి దగ్గర వేదపండితులు,నెలకు రూ.11వేలు,**కా.వి:** కన్యలేదా డైవర్సీ,ఎరుపు లేదా తెలుపురంగు,పిల్లలు లేని రెండవ వివాహిత,**కాంటాక్టు:** అన్నవరం సత్యనారాయణాచార్యులు,జెల్లివారి పుల్లలచెర్వు,రాచర్ల మండలం,ప్రకాశంజిల్లా,సెల్:9908695939.(6-1)

మిగతా ప్రక్క పేజీలో . . .

**“లక్ష్యంలేని జీవితం చందమామలేని జీవితం వంటిది”**

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా, సెల్:9966250595.

## వరులు-

**13.కరణకమ్మ**-శ్రీవత్సస-అరిపిరాల మోహన్ - 10-1-1977- పుబ్బా-యం.బి.ఏ.,-5.6"-తెలుపు- సేల్స్‌మేనేజర్ -సూర్యన్ యఫ్.యం.సన్‌టి.వి. నెట్ వర్క్-జీతం నెలకు రూ.60వేలు-**కా.వి:** ఏదైనా డిగ్రీ చేసి,ఉద్యోగం చేసినా చేయకపోయినా ఫర్వాలేదు.-**కాంటాక్టు:** అరిపిరాల మోహన్,5,కనియప్పవీధి,దివ్యాకాంప్లెక్స్,3వ బ్లాక్,వడపళని, చెన్నైయ్-600026, సెల్:044-23622585.9840389012.(1)

**14.వైదికి-వెలనాడు**-కౌసికస-అన్నంగి వెంకట ఫణి, 20- 9-1986- అశ్విని-1వ పాదం-5.5"-యం.యస్.సి., (కెమిస్ట్రీ) - సీనియర్ కెమిస్ట్-మైలాన్ లాబరేటరి-వార్షికంగా రూ4.3లక్షలు-**కా.వి:** ఇంటర్ లేదా డిగ్రి, -**కాంటాక్టు:** సూర్యనారాయణమూర్తి,ప్లాట్ నెం.705,రెయిన్‌ట్రీ అపార్టుమెంట్స్,ఆపోజిట్ రైల్వేస్టేషన్,లంగంపల్లి,హైదరాబాద్-500019 సెల్:9703248345.(1)

## వధువులు-

**1. వైదీకులు**- కౌండిన్యస-మొక్కపాటి బాల భవాని రేణుక- 17-5-1991-ఆరుద్ర-బి.టెక్,-4.11"-తెలుపు-సాఫ్టువేర్,-జీతం నెలకు రూ. 35వేలు-**కా.వి:** బి.టెక్/యం.టెక్,సాఫ్టువేర్ ఇంజనీర్,బ్యాంకు,ప్రభుత్వ ఉద్యోగి .-**కాంటాక్టు:** యం.సత్యనారాయణ,27-8-7,జీడిగుంటవారి వీధి,తణుకు-534211.పశ్చిమగోదావరి జిల్లా,ఫోన్ 08819226310 ,సెల్:9441556986.(1)

**2.ఆరువేలనియోగులు**-కౌండిన్యస-పొత్తూరి వెంకట లక్ష్మీ ఉమ - 7-2-1994- పూర్వాషాడ-2వ పాదం -బి.టెక్,-5.4"-ఎరుపు-సాఫ్టువేర్ ఇంజనీర్ క్యాబ్జిమెని,-వార్షికంగా రూ. 4లక్షలు-**కా.వి:** యం.టెక్/బి.టెక్,కేంద్రప్రభుత్వ ఉద్యోగి, పి.యస్.యు ఉద్యోగం ప్రాధాన్యం,-**కాంటాక్టు:** పి.శ్రీనివాసరావు,ప్లాట్ నెం.బి-5,సాయిసౌమ్య రెసిడెన్సీ,పిన్నమనేని టీచర్స్ కాలని,నియర్ మన కళ్యాణ వేదిక,కానూరు,విజయవాడ-సెల్:9652327262.(1)

**3.వైదిక-తెలగాణ్య- భారద్వాజస**-అవ్వారి వేంకట శారద-7-2-1993-తెల్ల॥ 4గంట-(తెల్లవారితే 7వతేదీ)-ఆశ్లేషా-3వ పాదం-యం.యస్.సి.,(మాథ్స్)-5.2"-తెలుపు-**కా.వి:** వైదిక తెలగాణ్యులు అయిన,మంచి ఉద్యోగం కలిగినవారు.**కాంటాక్టు:** అవ్వారి వేంకటప్పయ్యశాస్త్రి,ఇంనెం.25-18-90బి,శ్రీశారద పరమేశ్వరీ ప్రసాదము,శివాలయం ఆర్చ్ వద్ద,మెయిన్‌రోడ్,సంపత్‌నగర్,గుంటూరు-522004,సెల్:9963234568.(6-1)

## వైదికి- వరులు-

**1.గోత్రం:- భారద్వాజస,** రేవూరు అనిల్ కుమార్ 5-9-1989, తెల్లవారుఝామున 2-49 ని॥లకు కాకినాడ స్వాతి నక్షత్రం-2 వపాదం ఎత్తు 5'11'రంగు ఎరుపు, చదువు:- బిటెక్, ఉద్యోగం:- కస్టమ్స్ ఆఫీసర్, కోచిన్ కేరళ,(సెంట్రల్ గవర్నమెంట్) సంవత్సరానికి 7.50లక్షలు **కా.వి:-** ఏదైనా డిగ్రీ రంగు:తెలుపు. ఎత్తు :5'5"ఉండాలి. **చిరునామా:-** ఆర్.వెంకట ఫణీకుమార్, ఎఫ్-2, చక్రి అపార్ట్‌మెంట్స్, 6/2 చంద్రమౌళి నగర్ గుంటూరు.సెల్:- 9440758228

**2.గోత్రం:-శ్రీవత్సస,** ఎలవర్తిపాటి శ్యామసుందర్, 15-10-1990, మధ్యాహ్నం 12-12 ని॥లకు విజయవాడ, పుబ్బ నక్షత్రం-2 వపాదం ఎత్తు:5'6", రంగు ఎరుపు, చదువు:బిటెక్, ఉద్యోగం:- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, పేటిఎమ్, బెంగుళూరు, సంవత్సరానికి 13లక్షల **కా.వి:-** రంగు తెలుపు, చదువు: బిటెక్, ఏదైనా ఉద్యోగం బెంగుళూరులో చేస్తూవుండాలి **.చిరునామా:-**వై. రఘురాం ఎర్రబాలెం, శ్రీనగర్‌కాలని, మంగళగిరి, గుంటూరుజిల్లా సెల్:7396380859.

**3. గోత్రం:- భారద్వాజస,**తుర్లపాటి మల్లిఖార్జున వెంకట పట్టాభి, 12-6-1989 ఉదయం-7గం॥లకు విజయవాడ ఉత్తర నక్షత్రం-2 వపాదం, ఎత్తు:5'4" రంగు తెలుపు, చదువు:బి.కామ్. అకౌంట్స్, ఉద్యోగం:జూనియర్ అసిస్టెంట్స్ తమిళనాడు కోఆపరేటివ్, విజయవాడ నెలకు 14000రూ.**కా.వి:-** ఏదైనా డిగ్రీ చేసి సంప్రదాయకుటుంబంలో వుండాలి. రంగు :తెలుపు, **చిరునామా:-** టి.కృష్ణమూర్తి, డోర్ నెం:22బి-11-17 సుసర్లవారి వీధి పవర్‌పేట్, ఏలూరు సెల్:- 7396406409

# ఉచిత వివాహ సమాచార కేంద్రం

శ్రీఏ.సుదర్శనరావు, బి-13,యఫ్-2,కేంద్రీయ విహార్, మియాపూర్,
హైదరాబాద్-500049, సెల్:9963203924,040-23046192.

## వధువులు     వధువులు

**1.ఆరువేల నియోగి-శ్రీవత్సస**-ముల్పూరి కల్యాణ సుజన- 9-8-1987-సాయ॥4.40ని॥లకు-శ్రవణం-4పా 5.4"- హైదరాబాద్-బి.టెక్ యం.యస్.,యు.యస్.ఏ-బిజినెస్ యలాలసిస్ట్.,**అమెరికా-కా.వి:**- అమ్మాయి చదువుకు సమాన మైన చదువు,ఉద్యోగం అమెరికాలో ఉన్న వారికి ప్రాధాన్యం-,**కాంటాక్ట్:** తండ్రి - యల్.సుబ్రహ్మణ్యం, హైదరాబాద్- సెల్:9908508998.

**2.వైదికి-వెలనాడు-కౌండిన్యస**-వారణాసి అలేఖ్య-23-12-93- రాత్రి.28-హైదరాబాద్-బి.టెక్-హెచ్.సి.ల్,హైదరాబాద్- **కాంటాక్ట్:** తండ్రి: విఠల్‌సత్యనారాయణ,హైదరాబాద్,సెల్: 9391145825.

**3.ఆరువేలనియోగులు-హరితస**-బి.స్వాతిరత్న-23-8-1993-ఉద॥11.03-తెనాలి-బి.టెక్.,ఇసిఇ,**కాంటాక్ట్:** తండ్రి బి.వి. గిరి కుమార్, గుంటూరు-6,సెల్:7842548951.

**4.ఆరువేలనియోగులు-హరితస**-అన్నలూరి నీలిమ-6-8-1995-అనూరాధ-5.2"-చామనఛాయ-బి.టెక్.,-ఇ.ఇ.ఇ.- ఐ.బి.యం. బెంగుళూరు- **కా.వి:**సాఫ్టవేర్,గవర్నమెంటు/బ్యాంకు బి.టెక్‌పై చదువు,**కాంటాక్ట్:** దశరధరామమూర్తి,జెర్రిపల్లి రాపూరం, సెల్:97053 28182.

**5.కీర్తి-వార్దులస-ద్వితీయ వివాహం**-సాఫ్టవేర్-5.4"-26-2-1987- నెలకు రూ.50వేలు- తెలుపు- **కా.వి:**- వెల్‌సెటిల్డ్,మొదటి/ద్వితీయ వివాహం చేసుకొనేవారైనా-**కాంటాక్ట్:** 9397925375.

**6.పల్లేర్ల ఋచిక శరణ్య-శ్రీవత్సస-ఉత్తరాభాద్రా**-7-6-1991-5.9"-తెలుపు-యం.బి.బి.యస్-యన్.ఆర్.ఐ.గుంటూరు,**కా.వి:** పి.వి.రాజగోపాల్,యస్.బి.ఐలోఉద్యోగం,తల్లి: ఉషారాణి,కెనరాబ్యాంకులో ఉద్యోగం,**కాంటాక్ట్:** 9949663613/9440822502.

**7.వారణాశి అలేఖ్య-కౌండిణ్యస-అశ్వని**-23-12-1993-మధ్యా॥ 1.28-హైదరాబాద్-5.6"-తెలుపు,బి.టెక్-హెచ్.సి.యల్, హైదరాబాద్‌లో ఉద్యోగం-**కా.వి: కాంటాక్ట్:** 9391145825.

**8.ఆరువేలనియోగులు-హరితస-బి.స్వాతిరత్న**-23-8-1993-ఉద॥ 11.03-తెనాలి- 5.3"- విశాఖ-1వ పాదం,బి.టెక్(ఇ.ఇ.ఇ),**కాంటాక్ట్:** బి.వి.గిరికుమార్,కృష్ణనగర్,2వ వీధి,గుంటూరు-6,సెల్:7842548951.

**9.**వాదులస-**అన్నపూర్ణ-1986**-ఇంటర్-5.5"-**కాంటాక్ట్:** పతంగి ఆదినారాయణ,సెల్: 7702578187.

## వరులు     వరులు

**1.వైదీకి- ములకనాడు - కౌండిన్యస** - సాధు రాఘవేంద్ర- 8-6-1983- రేవతి-4పా॥-5.6"-యం.బి.ఏ.,-హెచ్.ఆర్- మౌరిటెక్- వార్షి కంగా రూ.8లక్షల **కా.వి:**-శాఖాభేదం లేదు. అందం,డిగ్రీపైన **కాంటాక్టు:**తండ్రి సుబ్రహ్మణ్యం,హైదరా బాద్,సెల్: 9247284632.

**2.ఆరువేల నియోగి-కాశ్యప**-సీతంరాజు వేణుగోపాల్ -10- 4-1980-ఉద॥10.05ని॥- విజయవాడ- 5.6"- మృగశిర-3,పా॥ - యం.కామ్.,యకనెట్స్ మేనేజరు,వార్షికంగా రూ.6లక్షలు-**కా.వి:**-శాఖాభేదం లేదు,డిగ్రీ,అందంగల అమ్మాయి , **కాంటాక్టు:**తండ్రి: యస్.ఆర్.యస్. ప్రసాద్, సికింద్రా బాద్,సెల్:9968306932/040-48518751.

**3.ఆరువేల నియోగి-కాశ్యపస**-సీతంరాజు జయమణి కుమార్-29-12-1998-ఉద॥.10.40-విజయవాడ-యమ్.బి.ఏ.,బి.కామ్.,రెసిడెంట్ మేనేజరు తర్ఫో ఇంజనీరింగ్ సర్వీసువార్షికంగా రూ.24లక్షలు **కా.వి:**-తెలుపలేదు-**కాంటాక్టు:** యస్.ఆర్. యస్.ప్రసాదు,సికింద్రాబాద్, సెల్:996830 6932/040-48518751.

**4.ఆరువేలనియోగులు-కాశ్యపస**- సీతంరాజు సుథాకర్- 14-10-1986-ఉద॥ 6.58ని॥లకు,శతభిషం-2పా॥ -5.4"-బి.టెక్., -పి.జి- సీనియర్ ఇంజనీరు వార్షికంగా రూ.8లక్షలు, **కా.వి:**- డిగ్రీ,శాఖాభేదం లేదు.అమ్మాయి అందంగా ఉండాలి. **కాంటాక్టు:** తండ్రి- యస్. ఆర్.యస్.ప్రసాదు,సికింద్రా బాద్,సెల్:9908306932/040-4818751.

**5.ఆరువేల నియోగి-భరద్వాజస**-అనంతరాజ్ జయ వర్ధన్-18-8-1986-ఉద॥ 8.25-జగదేవి (పామూరు వద్ద)-ఉత్తరాషాడ- 5.11"- యం.సి.ఏ,న్యూస్ రీడర్, యల్.ఐ.సి. ఏజెంట్,నెల్లూరు- **కా.వి:**- గృహిణి, శాఖాభేదం లేదు,డిగ్రీ,- **కాంటాక్టు:** తండ్రి-మాలకొండేశ్వరరావు, నెల్లూరు, సెల్:9491452599.

**6.వైదీకి-వెలనాడు-కాశ్యపస**- వారణాశి రాహుల్ కృష్ణ- 20-8-1992-రాత్రి.9.50ని॥-5.10"-కృత్తిక-1పా॥- యమ్.ఫార్మశి- అరవిందో రీసెర్చి అసోసియేట్,హైదరాబాద్, నెలకు.రూ.25వేలు-**కా.వి:**-ఫార్మశి/డిగ్రీ,శాఖా బేధం లేదు **కాంటాక్టు:** వి.యస్.బాలాజి, ఒంగోలు, సెల్:9441269175/08592-256895.

**మిగతా ప్రక్క పేజీలో . . .**

# ఉచిత వివాహ సమాచార కేంద్రం

శ్రీ ఏ.సుదర్శనరావు,బి-13,యఫ్-2,కేంద్రీయ విహార్,మియాపూర్,
హైదరాబాద్-500049, సెల్:9963203924,040-23046192.

## వరులు వరులు

**7.**ద్రావిడ-కౌండిన్యస-అయిలా సోమయాజుల శ్రీకాంత్- 25-10-1987-విజయనగరం-5.6"-సాఫ్టువేర్ ఇంజనీర్ - వార్షికంగా. రూ. 9లక్షలు,హైదరాబాద్- **కా.వి:-** శాఖాబేధ: లేదు,ఉద్యోగిని,అందం ఉండాలి.,**కాంటాక్టు:**తండ్రి: రామ మూర్తి ,హైదరాబాద్, సెల్: 995900634/ 8977953313.

**8.వైదీకి-వెలనాడు-శ్రీవత్సస**-పిల్లుట్ల సతీష్ కుమార్- 5.10"- బి.టెక్,యం.బి.ఏ.- ప్రవేట్ ఉద్యోగం- నెలకు. రూ. 35వేలు, **కా.వి:-** డిగ్రి, అందమైన,శాఖాబేధం లేదు **కాంటాక్టు:** రామకృష్ణరావు,హైదరాబాద్,సెల్:9703140045.

9.**ఆరువేల నియోగి-భారద్వాజస**-వుండవల్లి వేణుమాధవ్- 4-10-1988- రాత్రి. 11.50ని॥-గుంటూరు-పుబ్బా- 3పా॥- 5.11"- బి.టెక్.,మెకానికల్-ఇన్ఫోసిస్-సాఫ్టువేర్,75కె నెలకు,**కా.వి:-** శాఖాబేధం లేదు, యం.సి.ఏ./యం.బి. ఏ., **కాంటాక్టు:**తండ్రి: వి.వి.యన్.ప్రసాదు, ఉండవల్లి, సెల్:9949364203/08645-272312.

**10.ఆరువేల నియోగి- కౌండిన్యస-** పొత్తూరి వెంకట శ్రీరామ్-20-10-1988-ఉద॥ 4.30ని॥-గుంటూరు- శ్రవణా- 4పా॥- 5.11"- బి.టెక్-(సి.యస్.సి)-సాఫ్టువేర్- అమెరికా-నెలకు.75వేలు, **కా.వి:-** బి.టెక్/యం.బి.ఏ., వీ.సా కలిగిన అమ్మాయి, **కాంటాక్టు:**తండ్రి: పూర్ణచంద్ర రావు, గుంటూరు,సెల్: 9849668985/0863-2253678.

**11.ఆరువేల నియోగి-కౌండిన్యస**-పంగులూరి చంద్రశేఖర్-27-12-1981-రాత్రి.10.15ని॥-ఏలూరు-పూర్వాషాఢ-4పా॥- 5.11"- అందం-బి.టెక్-మేనేజర్ ప్రవేట్ కంపెని-నెలకు రు.40వేలు-**కా.వి:**-డిగ్రి,శాఖా బేధం లేదు,అందమైన అమ్మాయి, **కాంటాక్టు:** శేషగిరి రావు,హైదరాబాద్,సెల్:9848334399.

**12.వైదికి-వెలనాడు-హరితస**-వేంపాటి వంశీకృష్ణన్-23-7-1991-రాత్రి.3.42గం॥లకు-జ్యేష్ఠ-4- అందం-హైదరాబాద్- యం.టెక్ -సాఫ్టువేర్-కెనరాబ్యాంకు ఆఫీసరు-**కాంటాక్టు:** వేంపాటి ఫణిరాజు-8-6-210/2/2,సాయికృష్ణ కాలని,ఓల్డు బోయనపల్లి, సికిందరా బాద్,సెల్:9441462449.

**13.వైదికి-వెలనాడు**-కౌసికస-కప్పగంతుల రవికుమార్-7-11-1987-ఉద॥7.05-మృగశిర-4--5.7"-యం.సి.ఏ-సీనియర్ ఇంజ నీర్-కాంటాక్టు:-జె.పి.నగర్-హైదరాబాద్,హైదరాబాద్-500049,సెల్: 9885558187,9703448196.

**14.వైదికి-వెలనాడు-హరితస**-దేవళ్ళ.వి.చంద్రశేఖర్-29-11-1987-రాత్రి॥ 2.37-పూర్వాభద్రా-3-ఇంటర్- ఐ.టి.ఐ.- గవర్నమెంటు ఉద్యోగి, చెన్నెయ్-జీతం 20కె.,**కాంటాక్టు:** తండ్రి: వి.వలువన్,బిగ్ కాంచీపురం-631502,సెల్: 09944871889/ 09443233938.

**15.**కాశ్యపస-పతంగి ఆదినారాయణ-2-4-1961-డైవర్సీ-ఒక కుమారై-28సం॥-కొడుకు-27సం॥లు ఉన్నారు,**సొంత ఇల్లు, గుంటూరు **కా.వి:**-ద్వితీయ వివాహం-శాఖాబేధం లేదు-పిల్లలు లేనివారు కావలెను, **కాంటాక్టు:** పతంగి ఆదినారాయణ, గుంటూరు- సెల్: 9397925375/ 7707578187.

**16.మండపాటి నాగవంశీకృష్ణ-అనూరాధ**-బి.యస్.సి.,-కంప్యూటర్ క్యాషియర్-సి.యం.ఆర్,గుంటూరు-నెలకు రూ. 15వేలు, 5.10"-ఛామనఛాయ-200గజాల ఇంటిస్థలం తెనాలి ఐతానగర్‌లో కలదు,**కాంటాక్టు:** 26-34-15/1ఏ, గుంటూరు,సెల్: 9502889221.

**17.ఆరువేల నియోగి-భరద్వాజస**-ఆత్రేయపు యస్.యం.యన్.ఆదిత్య-6-3-1992-నిజామాబాద్,రాత్రి॥ 8.55లకు-ఉత్తరాభాద్ర-4వ పాదం-యం.బి.ఏ.,6.2"-టెక్ మహేంద్రలో ఉద్యోగం-వార్షికంగా రూ. 6లక్షలు,**కాంటాక్టు:** 9963711357/ 9908405089.

**18.ఆరువేలనియోగి**-గౌతమస-దేశరాజు మెహర్‌ప్రకాష్-11-11-1983-రాజమండ్రి,ఉద॥ 8.15-చిత్తా-4వ పాదం-తులారాశి-బి.కామ్.,యం.బి.ఏ.,(ఫైనాన్స్),5.11",ఢిల్లీలో సాఫ్టువేర్ ఇంజనీర్,ఢిల్లీలో,హైదరాబాద్‌లో స్వంత ఇల్లు కలదు, **కాంటాక్టు:** 9100939644/7780555482.

**19.ఆరువేలనియోగులు-భరద్వాజస**-కంభమెట్టు తులసీరామ్-21-1-1990-మధ్యాహ్నం.12.20,భీమడోలు, ప.గో.జిల్లా-

మిగతా ప్రక్క పేజీలో . . .

23వ పేజీ తరువాయి . ....

విశాఖ-4వ పాదం-5.6"-ఎమ్మెస్సీ.,కంప్యూటర్స్,కేఫ్ జెమిని,షికాగో,యు.స్‌లో ఉద్యోగం,వార్షికంగా 72వేల డాలర్లు,**కా.వి:** ఆరువేలనియోగులు,5.2"-5.4" ఎత్తు ఉండాలి.బి.టెక్/ఆపైన,అబ్బాయి అమెరికాలోనే స్థిరపడతాడు,**కాంటాక్టు:** 8096999302/ 9440157434.

**20.కణ్వస-తుర్లపాటి వెంకట జగన్‌మోహన్**-12-4-1984-ఉత్తర,ఫాల్గుణ-4వ పాదం-సూరత్-కన్యారాశి,మధ్యాహ్నం. 4.30-ఆదివారం-సాఫ్టువేర్ ఇంజనీర్-వార్షికంగా రూ. 10లక్షలు,**కాంటాక్టు:** 8121629695/9502045722.

**21.వైదికి-వెలనాడు-హరితస**-వంగవీటి వేణు-(గ్రుడ్డివాడు)-27-2-1980-రాత్రి.6.20-పుష్యమి-కర్కాటక రాశి-మాస్టర్ ఇన్ వెస్టర్న్ మ్యూజిక్-టీచర్:రిహాబిలిటేషన్ డిపార్టుమెంటు-అరిజోనా స్టేట్-6"-చామనఛాయ,స్వస్థలం: విజయవాడ,గత 15సం॥లగా యు.యస్.ఏలో పనిచేస్తున్నాడు,తన పని తానే స్వయంగా చేసుకోగలడు,గ్రీన్‌కార్డు హోల్డర్,**కాంటాక్టు:** **9820160298.**

**బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదికల వారికి విజ్ఞప్తి :-** మీకు సంబంధించిన వివాహ పరిచయవేదికల వివరాలు మీ లెటర్‌ప్యాడ్ లేదా కరపత్రంను మాకు పంపితే చాలు "యజ్ఞోపవీతం" పత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం.ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.. -మేనేజరు.

అంతేకాదు.యజ్ఞోపవీతంలో మీ మ్యాట్రిమోనియల్ సంస్థ పేరుతో "యజ్ఞోపవీతం" పత్రికలో ప్రచురించుటకు అవకాశం కలదు. కాబట్టి తెలంగాణ,ఆంధ్రాలోని బ్రాహ్మణ మ్యాట్రిమోనియల్ నిర్వాహకులు మా కార్యాలయాన్ని సంప్రదించగలరు. -మేనేజరు.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:...........................................................................................

పుట్టిన తేదీ:.........................

నెల:............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:...................................

చదువు:........................................

ఎత్తు:...................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.............................................................

.......................................................................................................................

పూర్తి చిరునామా:: -...............................................................................................

.......................................................................................................................

ఫోన్:...............................సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

# ఉపనిషత్కథలు: శ్వేతకేతు - ప్రవాహణుడు

(పంచాగ్ని విద్య)



**ప్రా**చీనకాలంలో కురు పాంచాల దేశాల్లో ఎంతోమంది గొప్ప గొప్ప పండితులు ఉండేవాళ్ళు. ఆ దేశాలు జ్ఞాన కేంద్రాలుగా ప్రసిద్ధి కెక్కాయి. రాజులకి కూడా వేదజ్ఞానం ఉండేది. పండితులకు జరిపే పరీక్షలు కురుపాంచాల దేశాల్లోనే జరిగేవి. ఆ రోజుల్లో జీవలులడి కుమారుడైన ప్రవాహణుడు పాంచాలదేశానికి రాజు. అతడి సభ ఎప్పుడూ విద్యావంతులతోను, వేదపండితులతోను నిండి జ్ఞాన సంపదతో కళకళలాడేది.

ఆనాటి ఋషుల్లో అరుణఋషి కొడుకు గౌతముడు ప్రసిద్ధికెక్కిన ఋషి, గొప్ప పండితుడు. అతడి కొడుకు శ్వేతకేతుడు. తండ్రి దగ్గర విద్యలన్నీ నేర్చుకుని గొప్ప జ్ఞానవంతుడుగా పేరు తెచ్చుకున్నాడు. అతడికి తనే గొప్ప పండితుణ్ణని అహంకారం ఎక్కువ. అహంకారం మనిషిని అభివృద్ధి వైపు నడవనివ్వదు. పతనం వైపు నడిపిస్తుంది. ఒకరోజు శ్వేతకేతుడికి తన పాండిత్యాన్ని నిరూపించుకోవాలన్న కోరిక కలిగింది.

అలా నిరూపించుకోవడం కోసం పాంచాలదేశాన్ని కేంద్రంగా ఎంచుకున్నాడు. ఒక మంచి రోజు చూసుకుని పాంచాలదేశం చేరుకున్నాడు. గొప్ప అహంకారంతో రాజసభలోకి అడుగు పెట్టాడు. అతడు రాజ్యసభలోకి ప్రవేశిస్తున్నప్పుడే ప్రవాహణుడికి అతడి తీరు తెలిసిపోయింది. మహాగర్విష్టి అని ముందే గ్రహించాడు. పరిపూర్ణమైన జ్ఞానం కలవాడికి, మిడి,మిడి జ్ఞానం కలవాడికి తేడా, పండితులకి చూడగానే తెలుస్తుంది. ప్రవాహణుడు కూడా గొప్ప పండితుడే కదా! అతడి అహంకారం గురించి తెలిసినా కూడా శ్వేతకేతుణ్ణి సాదరంగా ఆహ్వానించి తగిన విధంగా గౌరవించి సత్కరించాడు.

ప్రవాహణుడు శ్వేతకేతుణ్ణి ప్రశ్నిస్తున్నాడు “ **కుమారా! నీ తండ్రి దగ్గర నీ శిక్షణ పూర్తి చేశావా?**

**శ్వేతకేతుడు** : రాజా! నేను మా నాన్నగారి దగ్గర శిక్షణ పూర్తి చేశాను.

**ప్రవాహణుడు:** ఈ లోకంలో మరణించినవాడు ఈ లోకానికి పైన ఉన్న ఏ లోకానికి వెళతాడు?

**శ్వేతకేతుడు:** స్వామీ!నాకు తెలియదు.

**ప్రవాహణుడు:** దేవయానం, పితృయానం అనే రెండు మార్గాలు ఉన్నాయి కదా.... అవి రెండు ఎక్కడ విడిపోతున్నాయి?

**శ్వేతకేతుడు:** మహాత్మా! నాకు తెలియదు!

**ప్రవాహణుడు:**పితృలోకంలోకి ఎంతోమంది వెళుతుంటారు. అయినా అది నిండదు. ఎందుకో నీకు తెలుసా?

**శ్వేతకేతుడు:** దేవా! నాకు తెలియదు!

**ప్రవాహణుడు:** అయిదవ ఆహుతి ఇవ్వడం పూర్తయ్యాక సోమరసం, నెయ్యి మొదలైన ద్రవ పదార్ధాలు **'పురుష'**అనే పేరుని ఎలా పొందుతాయో నీకు తెలుసా? అంటే, అయిదవ ఆహుతి పూర్తయ్యాక జలం పురుష రూపాన్ని ఏ విధంగా పొందుతుంది?

**శ్వేతకేతుడు:** నేను అడిగిన ఏ ప్రశ్నకూ నువ్వు జవాబు చెప్పలేదు. నీ తండ్రి దగ్గర విద్యలన్నీ నేర్చుకున్నానని చెప్పావు. నేను అడిగిన ఏ ప్రశ్నకూ సమాధానం తెలియని నువ్వు శాస్త్ర ప్రకారం అన్నీ చెయ్యనివాడివి పండిత సభలో అన్నీ నాకు తెలుసు అని చెప్ప కూడదు!” అని ప్రవాహణుడు శ్వేతకేతునితో ఆక్షేపణగా మాట్లాడాడు.

పాంచాల దేశంలో రాజ్యసభలో అవమానం పొందిన శ్వేతకేతుడు రాజు వేసిన ప్రశ్నల్లో ఒక్క ప్రశ్నకి కూడా సమాధానం చెప్పలేక దు:ఖంతో తండ్రి దగ్గరికి తిరిగి వచ్చాడు. తండ్రిని అడిగాడు **“తండ్రీ!మీరు గొప్ప పండితులు, జ్ఞానవంతులు. నాకు పూర్తిగా విద్య నేర్పకుండానే విద్య నేర్పడం పూర్తయిందని చెప్పి సమావర్తనం కూడా చేశారు. అందుకే నేను పాంచాల దేశంలో జరుగుతున్న పండిత పరీక్షకు వెళ్ళాను. కాని, అక్కడ నేను రాజు ప్రవాహణుడు అడిగిన ఏ ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోయాను”** అని సభలో జరిగినదాన్ని మొత్తం గౌతముడికి వివరించి చెప్పాడు.

కొడుకు పడుతున్న బాధ గౌతముడికి అర్థమైంది. **“కుమారా! నువ్వు నా దగ్గర విద్య నేర్చుకునే సమయంలో ఈ సందేహాల్ని నన్ను అడిగి ఉంటే, నాకు ఈ విషయాలు తెలియవని ఆనాడే చెప్పి ఉండేవాణ్ణి. నిజంగానే నాకు ఈ విషయాలు తెలియవు. తెలిసి ఉంటే నీకు చెప్పకుండా ఎలా ఉంటాను?”** అన్నాడు. ఇవ్వబడి

**మిగతా ప్రక్క పేజీలో...**

**25వ పేజీ తరువాయి. ..**



వర్షంగా మారింది. ఇక్కడ సోముడు రెండవ ఆహుతి.

ఓ గౌతమ ఋషీ! మూడవ ఆహుతిలో ఈ భూమే అగ్ని.దీనికి సంవత్సరమే సమిధ. ఎందు కంటే సంవత్సర కాలం వల్లనే దాస్యం మొదలైనవి పొందడానికి ఈ భూమి సమర్ధవంతమవుతోంది. ఆకాశమే ధూమం. తమోరూపం గలిగిన రాత్రి జ్వాల. దిక్కులు నిప్పు బొగ్గులు. చిన్నవైన అవాంతర దిశలు నిప్పురవ్వలు.

ఈ పృధివి అనబడే అగ్నిలో ఇంద్రియాభిమానం కలిగిన దేవతలు వర్షాన్ని హెూమం చేస్తారు. (వర్షం రెండవ ఆహుతి వల్ల పుట్టింది. ) అందువల్లే యవలు మొదలైన ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. శ్రద్ధ, చంద్రుడు, వర్షం అనే మూడు ఆహుతులు పూర్తయ్యాయి.

గౌతమా! నాలుగు ఆహుతిలో పురుషుడే అగ్ని. అతడికి వాక్కే సమిధ. వాక్కువల్లనే పురుషుడు శోభిస్తున్నాడు. ప్రాణమే ధూమం. ఎరగ్రా ఉండడం అనే పోలిక వల్ల నాలుకే జ్వాల. ప్రకాశానికి ఆశ్రయం అవడం వల్ల నేత్రాలే నిప్పురవ్వలు. చెవులు విస్ఫులింగాలు, ఈ పురుషుడు అని చెప్పబడే అగ్నిలో అన్నాన్ని హెూమం చేస్తారు. ఆ అన్నరూపమైన ఆహుతుల నుంచి వీర్యం ఉత్పన్నమవుతుంది.

గౌతమా! అయిదవ ఆహుతిలో స్త్రీయే అగ్ని. పుత్రోత్పత్తి కోసం ప్రదీప్తమౌతుంది కనుక, స్త్రీ యొక్క జననేంద్రియం సమిధ. పురుషుడు చేసే ఉపమంత్రణమే ధూమం. యోనియే జ్వాల.అంతర్భాగం అగ్ని సంబంధం వల్ల నిప్పుకణాలు .దాని వల్ల కలిగే సుఖం నిప్పురవ్వలు.

అగ్నిలో దేవతలు వీర్యాన్ని హెూమం చేస్తారు. ఆ ఆహుతి వల్ల గర్భం ఉత్పన్నమౌతుంది. ఈ విధంగా శ్రద్ధ, సోముడు, వర్షం, అన్నం, వీర్యం అనబడే జలాహుతుల్ని వరుసగా ద్యూలోక, పర్జన్య, పృధివి, పురుష, యోషాగ్నుల్లో హెూమం చెయ్యడం వల్ల పురుషుడు జన్మిస్తున్నాడు. అయిదవ ఆహుతి వల్ల జలం ఈ విధంగా పురుష నామాన్ని పొందుతోంది.

ఈ పురుషుడు గర్భకోశంలో పరిశుద్ధుడై తొమ్మిది మాసాలు ఉండి తరువాత జన్మిస్తున్నాడు. ఈ విధంగా అయిదవ ఆహుతిలో గర్భరూపంగా పరిణమించిన పురుషుడు హేయమైన వాయువులతో కూడిన గర్భంలో జరాయువు అనే పొరతో చుట్టబడి తొమ్మిది నెలలు తల్లి గర్భంలో ఉండి గర్భ నరక కారణమైన కర్మ నాశనమయ్యాక తల్లి గర్భం నుంచి బయటకు వస్తున్నాడు.

ఈ విధంగా పుట్టి తనకు నిర్ణయించబడిన ఆయుర్దాయాన్ని అనుభవించి, జీవించి చనిపోయిన తరువాత ఆ మృత శరీరాన్ని ఏ అగ్ని నుంచి కలిగాడో ఆ అగ్నిలోనే ఉంచి దహించేలా చేస్తున్నారు బంధువులు.

చనిపోయిన తరువాత ఇక్కడి నుండి ఈ లోకానికి పైన ఏ లోకానికి వెళతారో తెలుసునా? అనే ప్రశ్నకు సమాధానం. ఈ విధంగా చెప్పబడిన పంచాగ్ని విద్య యొక్క స్వరూపాన్ని గృహస్థుల్లో ఎవరు తెలుసుకుంటున్నారో,ఎవరు వానప్రస్థ ధర్మాన్ని అవలంబిస్తూ అరుణ్యాల్లో నివసిస్తూ శ్రద్ధతో బ్రహ్మన్ని ఉపాసిస్తారో, ఎవరు నిష్ఠగా బ్రహ్మచర్యాన్ని అవలంబిస్తారో వీళ్ళందరూ ఈ లోకాన్ని వదిలి పెట్టాక దేవయానం అనే ఉత్తరాయణ మార్గంలో మొదటి మజిలీ అయిన అగ్ని దేవతని పొందుతారు. ఆ దేవతనుంచి పగటి అభిమాన దేవతని, అక్కడినుండి శుక్లపక్షాభిమాన దేవతని, అక్కడి నుండి ఆరు నెలలు కలిగిన ఉత్తరాయణ దేవతా స్థానాన్ని పొందుతారు.

ఉత్తరాయణం నుండి సంవత్సరాన్ని, సంవత్సరం నుంచి ఆదిత్యుణ్ణి, ఆదిత్యుడి నుంచి చంద్రుణ్ణి, చంద్రుడి నుంచి విద్యుత్తుని పొందుతారు. ఆ విద్యుల్లోకంలో మానవాతీత పురుషుడు ఉపాసకులై విద్యుల్లోకం చేరినవాళ్ళని బ్రహ్మ లోకానికి తీసుకుని వెళతాడు. ఇదే దేవయాన మార్గం.

గృహస్థులైనవాళ్ళు అగ్ని హెూత్రం వంటి వైదిక కర్మల్ని, చెరువులు, బావులు వంటి వాటిని నిర్మించి, దాన ధర్మాలు చేసి తల్లిదండ్రులకు సేవ చెయ్యడం, వంటివి ఆచరించినవాళ్ళు ధూమాభిమాన దేవతని పొందుతారు. అక్కడి నుంచి రాత్ర్యభిమాన దేవతని, అక్కడినుంచి కృష్ణపక్షాభిమాన దేవతని, అక్కడి నుంచి ఆరు నెలల పాటు సూర్యుడు దక్షిణంగా వెళ్ళే మార్గాన్ని పొందుతారు. ముందు చెప్పినట్లు దక్షిణాయణం నుండి ఒక సంవత్సర కాలాన్ని పొందుతారు.

ఇక్కడే మార్గం చీలుతుంది. జ్ఞానులు ఉత్తరాయణ మార్గం ద్వారా బ్రహ్మలోకాన్ని చేరతారు. దీన్నే దేవయానం

**మిగతా ప్రక్కపేజీలో ....**

**"అర్ధముతో ఆడుకోకు"**

26వ పేజీ తరువాయి. ...

అంటారు. కర్మలు చేసిన వాళ్ళు దక్షిణాయణ మార్గం ద్వారా పితృలోకాన్ని చేరతారు. దీన్నే పితృయానం అంటారు.

దక్షిణాయనం నుండి పితృలోకానికి అక్కడి నుంచి ఆకాశాన్ని, ఆకాశం నుంచి చంద్రలోకాన్ని పొందుతున్నారు. ఈ చంద్రుడే బ్రాహ్మణుల సోమరాజు, అతడు దేవతలకి అన్నం. ఆ చంద్రరూపమైన అన్నాన్ని ఇంద్రాది దేవతలు భక్షిస్తారు. ఇష్టకర్మలు, పూర్తకర్మలు చేసినవాళ్ళు ఈ లోకానికి చేరి, తమ అనుభవ కాలం పూర్తయ్యేదాకా ఆ అన్నాన్ని తింటూ అక్కడే ఉంటారు.

ప్రవాహణుడు రెండవ ప్రశ్నకు ఇలా జవాబు చెప్పాడు. చంద్రమండలం పొందిన జీవుడు తన పుణ్యకాలం పూర్తయ్యే వరకు ఉండి, వెళ్ళిన మార్గం ద్వారానే ప్రయాణం చేసి తిరిగి ఈ లోకానికే వస్తున్నాడు. ముందు వెళ్ళిన మార్గంలోనే తిరిగి ఆకాశాన్ని పొందుతున్నాడు. ఆకాశం నుంచి వాయువు, అక్కడి నుంచి ధూమ రూపాన్ని పొందుతున్నాడు. తరువాత మేఘం, ఆ పైన వర్ష రూపంలో భూమిలో ప్రవేశించి వడ్లు మొదలైన ధాన్యాలుగా, ఓషధులుగా, పువ్వులు పళ్ళు ఇచ్చే వృక్షాలుగా, నువ్వులు మొదలైనవిగా పుడుతున్నాడు.


కర్మవాసనతో కూడుకున్న ఈ అన్నాన్ని ఏ భూతం తింటుందో దాని యొక్క రూపంగా పరిణమించి రేతోధారణకు అనువైన స్త్రీ గర్భంతో ప్రవేశించి తిరిగి పుడుతున్నాడు.

ఎవరు చంద్రమండలాన్ని పొందడం కోసం ఈ లోకంలో పుణ్యం చేసుకుని, మంచి సంస్కారంతో ఉంటారో ఆ పుణ్యాన్ని బట్టి మంచి చోటులో పుడతారు. ఎవరైతే పాపపు కర్మలు చేసి ఉన్నారో వాళ్ళు కుక్క ,పంది వంటి హీన జన్మలు పొందుతారు. ఈ విధంగా తిరిగి లోకాలకు ఎలా వస్తారో చెప్పడమైంది.

పాపాత్ములు ఉత్తరాయణ, దక్షిణాయణ మార్గాలు రెండింటిలోను వెళ్ళరు. అటువంటి క్షుద్రులు మాటి మాటికీ చస్తూ, పుడుతూ ఉంటారు. వీళ్ళది మూడవ మార్గం. అందుచేతనే లోకంలో ఇన్ని జీవులు చస్తూ ఉన్నా స్వర్గం మొదలైన పైలోకాలు ఎప్పటికీ నిండవు. వీళ్ళంతా మంచి లోకాలకు వెళ్ళరు కాబట్టి ఈ రకమైన చావు పుట్టుకల్ని అసహ్యించుకోవాలి.

గౌతమా! ఈ పంచాగ్ని విద్యను తెలుసుకున్న వాడు అతి పవిత్రుడు, శుద్ధుడు అయి పుణ్యలోకాన్ని పొందుతున్నాడు" అని ప్రవాహణుడు గౌతముడికి పంచాగ్ని విద్యని ఉపదేశించాడు.

## వికాస మంత్రాలు



నా గురించి నేను చెప్పుకోవడం బాగోదు కానీ, నాలో మీరు నమ్మలేని గొప్ప విషయాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో అత్యద్భుతమైంది, నాలో తప్ప మరెవరిలోనూ నాకు కనిపించనిదీ..నా వినమ్రత!


## సాటి లేని మేటితనం

సాటిలేని మేటి గొప్పతనం నాకు ఎందులో కనిపిస్తుందంటే. . ..కాలాన్ని గానీ మానావమానాల్ని గానీ లక్ష్య పెట్టకుండా, నిశ్శబ్దంగా తన బాధ్యతను నెమ్మదిగా, స్థిరంగా నెరవేర్చే క్రిమిలోనే. . . అని **స్వామి వివేకానంద** అంటారు.

. కవిత్వం రాయడంలో ఎంత గొప్పతనం ఉందో, పొలం దున్నడంలోనూ అంతే గొప్పతనం ఉందని గ్రహించే వరకు. .. ఏ జాతి అయినా నిజమైన అభివృద్ధిని పొందలేదు **అని బుకర్.టి.వాషింగ్టన్** అంటారు.

.మనం ఎంత అల్పులమో గ్రహించే వరకు మనం గొప్పవారం కాలేము అని చెబుతూ **ఎడిసన్** అంటారు.. **"లోకంలో ఏ విషయాన్ని తీసుకున్నా, అందులోని ఒక శాతంలో శత సహస్రాంశం అయినా మనకు తెలియనే తెలియదు"** అని !

. ఓ వ్యక్తికి దేని వల్ల కోపం వస్తుంది అనే దాన్ని బట్టి అతని గొప్పతనాన్ని అంచనా వేయొచ్చు **అని లింకన్** అంటారు.




# వ్యక్తిత్వ వికాసం: మునివర్యులు పట్టిన తిల దానం

శ్రీరాముడు వనవాసం పూర్తి చేసుకొని అయోధ్యకు తిరిగి వచ్చాడు. శ్రీరామ పట్టాభిషేకానికి వసిష్ఠుడు మొదలైనవారు ఘనంగా ఏర్పాట్లు చేయించారు. పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాలు అయోధ్యలో కొన్ని రోజుల దాకా కొనసాగాయి. రావణుడి తో చేసిన యుద్ధంలో అనేకులను వధించిన పాప పరిహారార్థం శ్రీరామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని, అందరికీ అన్ని విధాలైన దానాలు ఇవ్వడానికి వసిష్ఠ మహర్షి ఏర్పాట్లు చేయించాడు.

ఈ విధంగా వసిష్ఠ మహర్షి గావించిన ఏర్పాట్ల గురించి, రాజ్య మంతటా చాటింపు వేయించారు. చాటింపు విని అంత:పురానికి వచ్చిన జనులందరూ అనేక రకాల దానాలను పుచ్చుకొని వెళ్ళసాగారు.

వసిష్ఠుడు ప్రకటించిన దానాల జాబితాలో తిల (నువ్వుల) దానం ఒకటి. ఈ దానాన్ని తప్ప, జనులు తక్కిన అన్ని దానాలను పుచ్చుకొని ఆనందభరితులై వెళ్ళిపోతున్నారు. సజ్జనులు, సంస్కారవంతులు ఎవరూ తిల దానం పుచ్చకోవడానికి ససేమిరా ముందుకు రారు. తిల దానం పుచ్చుకున్నాడంటే, ఆ వ్యక్తి అతి పేదవాడుగానూ, సంస్కారహీనుడుగానూ ఉండి ఉండాలి . **‘తిల దానం పుచ్చుకోవడానికి ఎవరికీ ఇష్టం లేనట్లుంది. అందుచేత తిల దానం పుచ్చుకునే వ్యక్తికి బంగారు దిమ్మలు కానుకగా ఇస్తామని ప్రకటిద్దాం. బంగారానికి ఆశపడి ఎవరైనా తిల దానం పుచ్చు కోవడానికి ముందుకు రావచ్చు** ’ అని వసిష్ఠుడు యోచించాడు.తన యోచన మేరకు వసిష్ఠుడు ఇలా రాజ్యం అంతటా దండోరా వేయించాడు:

**“ శ్రీరామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని చేస్తున్న దాన కార్యక్రమాలలో తిల దానం తప్ప, తక్కిన అన్ని రకాల దానాలను జనులు వచ్చి పుచ్చుకొనిపోతన్నారు. తిల దానానికి ఇంకా శ్రీకారం చుట్టబడలేదు. కనుక తిల దానం పుచ్చుకోవడానికి ముందుకు వచ్చే వ్యక్తికి, పెద్ద బంగారు దిమ్మలు కానుకగా ఇస్తాం!”**

అయోధ్యా నగరానికి పొలిమేరలో సింగారముని కుటీరం ఉంది. అక్కడ ఆయన, భార్య స్వర్ణవల్లితో జీవిస్తున్నాడు.

స్వర్ణవల్లి గుణవతి, ఆధ్యాత్మికంగా పురోగతి చెందిన వ్యక్తి. సింగారముని దంపతులు కటిక పేదరికంలో జీవిస్తున్నారు.

ముని జపం, ధ్యానం, ప్రార్ధన, తపస్సు వంటి ఆధ్యాత్మిక సాధనలోనే జీవితాన్ని అంకితం చేసుకున్నాడు. అశాశ్వతమైన లౌకిక వస్తువుల వంక కన్నెత్తికూడా చూడని ఆ ముని మనస్సు సదా భగవంతుని మీదనే లగ్నమై ఉంటుంది.

తన భర్త మనస్సు ఏ స్థితిలోనూ భగవంతుని తప్ప మరి దేన్నీ ఆకాంక్షించదని భార్యకు బాగా తెలుసు. అయినప్పటికీ ఇంట్లో దారిద్ర్యం గూడుకట్లుకుని ఉండడం స్వర్ణవల్లి భరించలేకపోయింది.

ఆమె వసిష్ఠ మహర్షి వేయించిన తిల దానం గురించిన చాటింపు విన్నది. తిల దానం స్వీకరించడానికి ఆమెకు మనస్కరించ లేదు. అందుకు కారణం, **‘తిల దానం పుచ్చుకున్న వ్యక్తి, పాపాన్ని కూడా స్వీకరించవలసి ఉంటుంది’** అనే సత్యం ఆమె ఎరుగనిది కాదు. కాని ఇంట్లో దారిద్ర్యం తాండవిస్తోంది. అది ఆమెను మరో కోణంలో యోచించేలా చేసింది.

దాంతో ఆమె, **‘ మునివర్యులు తిల దానం పుచ్చుకుంటే, మనకు బంగారు ముద్దలు లభిస్దాయి. పేదరికం దాంతో తొలగిపోతుంది’** అని ఆమె అనుకున్నది. తాను అనుకున్న విషయం వెంటనే మునికి తెలుపడానికి ఆమె ఎంతో సంకోచించింది. తగిన తరుణంలో తన ఆలోచనను ఆయనకు వ్యక్తం చెయ్యాలని నిర్ణయించుకుని, నిరీక్షించ సాగింది. అటువంటి తరుణం ఆసన్నమైంది.

అప్పుడు స్వర్ణవల్లి ఎంతో సంకోచిస్తూ,**“శ్రీ రాముని పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని, అయోధ్యలో అనేక రకాల దానాలను ఇస్తున్నారు. తిల దానం ఒకటి తప్ప, తక్కిన దానాలను జనులందరూ వచ్చి పుచ్చుకుంటున్నారట.**

తిల దానం ఒక్కటి మాత్రమే ఇంకా మిగిలి ఉంది. దానిని పుచ్చుకున్నవారికి, బంగారు దిమ్మెలు కానుకగా ఇస్తామని ప్రకటించారు.

**“మనమో పేదరికంలో మ్రగ్గుతున్నాం. మీరు వెళ్ళి తిల దానం స్వీకరిస్తే, బంగారు దిమ్మెలు మనకు లభిస్తాయి. వాటితో మన దారిద్ర్యం తీరిపోతుంది”** అంటూ ఎలాగో చెప్పగలిగింది.

ఆమె చెప్పింది వినగానే శాంతమూర్తియైన ఆ ముని కంఠం పెంచి, **“ బంగారానికి ప్రలోభం చెంది నా తపస్సును, తేజస్సును కోల్పోమంటున్నావా? నన్ను పాపిని అవమంటున్నావా?”** అన్నాడు కోపంగా.

అందుకు స్వర్ణవల్లి చేతులు జోడించి నమస్కరిస్తూ వినయంగా హీనస్వరంలో, **“ స్వామీ! మీరు మీ తపస్సును కోల్పోవడానికి నేను సమ్మతిస్తానా? మీకు పాపం చుట్టుకోవాలని నేను అనుకుంటానా? భర్త ఆచరించే ధర్మానికి తోడుగా ఉండే భార్యే ధర్మపత్ని . భర్తను పాపం చేయడానికి ప్రేరేపించే భార్య ఎలా ధర్మపత్ని అవుతుంది?**

**“శ్రీ రాముడు ఎవరు? ఆయన సాక్షాత్తు పరబ్రహ్మాం, పరమాత్మ స్వరూపం, దేవాధిదేవుడు. ఆయన ఇప్పుడు మానవ రూపంలో వచ్చి ఉన్నాడు. మీరు తిల దానం పట్ట గానే, శ్రీరాముని ముఖారవిందాన్ని చూడండి! అందువలన తిల దానం**

మిగతా ప్రక్క పేజీలో . . .

28వ పేజీ తరువాయి ....

**పుచ్చుకున్నందువలన వాటిల్లే పాపం, మిమ్మల్ని వీడి ఆ క్షణంలోనే తొలగిపోతుంది. ఎంత పెద్ద కొయ్యదుంగ ను అయినా ఒక చిన్న నిప్పుకణం దగ్ధం చేయడంలేదా! అటువంటప్పుడు పరమాత్ముడైన శ్రీరాముని దివ్యముఖార వింద వీక్షణతో తిల దానం పట్టిన పాపం వెంటనే మిమ్మల్ని విడిచి పోతుంది గదా!**

**తిల దానం స్వీకరించాలన్నది ఎప్పటికీ నా ఉద్దేశం కాదు. దారిద్ర్యం బాధను భరించలేక, సహించలేక ఇలా నేను మాట్లాడవలసి వచ్చింది. నన్ను క్షమించండి"** అంది.

వివరాణత్మకమైన స్వర్ణవల్లి జవాబు విన్న మునివర్యుని మనస్సు ఒకింత రాజీపడింది.

ఇంకా సందిగ్ధంలోనే ఉండి ఆయన చివరికి,**"తిల దానం పుచ్చుకోవడానికి నాకు సమ్మతమే"** అని, అంత:పుర అధికారులకు వార్త పంపించాడు.

**" సింగార మునివర్యులు తిల దానం స్వీకరించడానికి అంగీకరించారు!"** అన్న వార్త కార్చిచ్చులా వ్యాపించింది.

**" సింగార మునివర్యులు తిల దానం పుచ్చుకోబోతున్నారు! ఇదేం చోద్యం! నమ్మలేకపోతున్నాను! ఏం శోచనీయం! ఎంతటి తపశ్శాలి ఆయన! ఆయనకు ఎందుకిలాంటి బుద్ధి పుట్టింది?బంగారానికి ఆశపడి ఆ తపోధనుడు ఇలా తనను హీనపరచుకోకూడదు!"** అంటూ, జనులు తమలో తాము మాట్లాడుకోసాగారు.

**" సింగార మునివర్యులు తిల దానం స్వీకరించడానికి సమ్మతించారు!"** అనే వార్త వసిష్ఠ మహర్షి చెవినపడింది .సింగార మునివర్యులు గొప్ప తపస్వి అని వసిష్ఠునికి తెలుసు . కాబట్టి లోతుగా ఆలోచించిన తరువాత, ఆయనకు సింగార ముని దంపతులు ఏం అనుకున్నారో అన్న విషయం అవగతమయింది.

**'సింగార మునివర్యులు బంగారానికి ఆశపడే వ్యక్తి కాదు. ఆయన నిరుపేద. కాబట్టి భార్య మాట కాదనలేక, దారిద్ర్య నిర్మూలనకై బంగారం స్వీకరింప తిల దానం పుచ్చుకోవడానికి ముందుకు వచ్చాడు. తిలదానం పుచ్చుకోగానే, శ్రీరాముని ముఖాన్ని దర్శించి పాపం తొలగించుకోవాలని అనుకున్నాడు'** అని వసిష్ఠుడు ఊహించి, గ్రహించాడు.

అంతేకాక వసిష్ఠుడు, **'తిల దానం పట్టగానే ముని శ్రీ రాముని ముఖాన్ని వీక్షిస్తే, తిల దాన ఫలితం దక్కకుండా పోతుంది. కాబట్టి తిల దానం పుచ్చుకోగానే, ముని శ్రీరాముని ముఖాన్ని వీక్షించడాన్ని ఒక తెర దింపి అడ్డుకోవాలి'** అనే నిర్ణయం తీసుకున్నాడు. ముందే నిర్ణయించిన సమయానికి సింగార మునివర్యులు అంత:పురానికి వెళ్ళాడు.

అక్కడ ఒక వేదిక మీద తిల దాన కార్యక్రమ ఏర్పాట్లు ఘనంగా చేసి ఉంచారు. తిల దాన స్వీకరణకు సముచితమైన వేదమంత్రాల ఘోష ఒక వైపు వినవస్తోంది.

**'తిల దానం పుచ్చుకోగానే శ్రీరామచంద్రమూర్తి దివ్యముఖారవిందాన్ని దర్శించుకోవాలి!'** అనే భావనతో, సముచిత సమయంలో సింగార మునివర్యులు వేదిక మీదకు వచ్చాడు.

అక్కడ శ్రీరాముడు, మునికి తిలలు దానం ఇచ్చాడు. అంతే! వెంటనే హఠాత్తుగా శ్రీ రామునికీ, మునికీ మధ్య ఒక తెర పడింది. ఇటువంటి సంఘటన జరుగుతుందని శ్రీ రాముడుగాని, మునిగాని సభికులుగాని ఎవరూ ఎదురుచూడలేదు.

**శ్రీరాముని ముఖారవిందాన్ని తిలకించడానికి ముందే తెర పడిపోయిందే!'** అని ముని నీరుకారిపోయాడు. ముని మ్రాన్పడిపోయాడు! ఆయన దిగులులో మునిగి పోయాడు.

**'ఇప్పుడు తిల దానం పట్టినందున, నాకు పాపం చుట్టుకుంటుంది గదా!'** అని తలపోసి ముని హృదయం క్షోభించింది, ఆయన నడక తడబడింది. ఆయన జీవచ్ఛవమే అయ్యాడు! ఎలాగో తన పర్ణశాలకు చేరుకున్నాడు.

అంతలో అంత:పుర భటులు ఒక వాహనంలో వచ్చి, సింగార మునివర్యుల పర్ణశాలలో బంగారు దిమ్మలను దింపి వెళ్ళిపోయారు.

స్వర్ణవల్లి మునివర్యులను ఇంట్లోకి ఆహ్వానింప సంతోష భరితయై సిద్ధం కాసాగింది.

నిరుత్సాహంతో, దిగులుతో తిరిగి వచ్చిన మునివర్యులను చూసి స్వర్ణపల్లి విస్తుబోయింది! జరిగింది తెలసిన తరువాత ఆమె తన తన మీద పిడుగుపడ్డట్లు వణికిపోయింది. మునివర్యులు మాటరాని మౌన స్థితిలో ఉండిపోయాడు.

జరిగింది తలచుకుని స్వర్ణపల్లి మనస్సు క్షోభించింది. **'ఇప్పుడు ఏం చేయాలి?'**అని ప్రగాఢ చింతనలో మునిగిపోయింది. మునివర్యుల దిగులును తొలగించే ఒక దారి ఆమెకు స్ఫురించింది.

ఆమె మునివర్యులను సాంత్వనపరచే ధోరణిలో ఇలా పలికింది: **" స్వామీ! జరిగింది జరిగిపోయింది! ఇక కొన్ని రోజుల్లో పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాల చివరిరోజున మంగళ వాయిద్యాలు మోగుతుండగా శ్రీరాముడు రథంలో ఊరేగుతూ రానున్నాడు. ఆ సమయంలో మీరు శ్రీరాముని సమీపించి దర్శనం చేసుకోండి. వెంటనే తిల దానం పట్టినందున మీకు వాటిల్లిన పాపం తొలగిపోతుంది! దాంతో మీరు కోల్పోయిన తపశ్శక్తి, తేజస్సు మళ్ళీ పొందుతారు!"**

**'పాపం నుండి విడివడే మార్గమే లేదా?'** అని అప్పటిదాకా

మిగతా ప్రక్కపేజీలో.....

29వ పేజీ తరువాయి ....

ఆలోచిస్తూ దు:ఖసముద్రంలో మునిగిన మునివర్యుల మనస్సుకు, స్వర్ణవల్లి చెప్పిన యోచన సబబుగా తోచింది. అంతే! అన్నాహారాలు మాని మునివర్యులు శ్రీరాముని రథ ఊరేగింపు రోజుకై నిరీక్షించ సాగాడు.

ఆ రోజు రానే వచ్చింది. మునివర్యులు కళ్ళల్లో అశ్రువులు ప్రవిస్తుండగా విలపిస్తూ, **రామా, రామా!'** అంటూ పరుగెత్తి రథంలో ఆసీనుడై ఉన్న శ్రీరాముని తనివితీర దర్శించుకుని, సాష్టాంగ దండప్రణామం చేశాడు.

ఆ తరువాత శ్రీరాముడు మునివర్యులతో, **" తిల దానం పట్టిన పాపం కారణంగా మీకు కొద్ది రోజులు దు:ఖం ప్రాప్తించింది. ఇప్పుడు ఆ దు:ఖం ఆసాంతం తొలగిపోయింది. ఇక మీ తపోమయ జీవితం సదా నిరాటకంగా సాగిపోతుంది"** అని చెప్పి ఆయనను సాంత్వనపరిచాడు.

ఆ క్షణమే మునివర్యులు కోల్పోయిన తపోశక్తీ, తేజస్సూ మళ్ళీ పొంది ఆనందంతో తన పర్ణశాలకు తిరిగి వెళ్ళాడు. ఆ తరువాత మునివర్యులు తన వద్ద ఉన్న బంగారు దిమ్మలను కన్నెత్తికూడా చూడలేదు. వాటిని ఆయన తన వేలితో సైతం తాక లేదు.

**సింగార మునివర్యుల గురించిన పైన చూపిన సంఘటనను త్యాగరాజస్వామి ఒక కీర్తనలో, సింగార మునివర్యులు తిల దానం ఫలితంగా పొందిన బంగారాన్ని అనుభవించాడా? విభీషణుడు విన్నపం చేసినప్పటికీ శ్రీరంగనాథుడు లంకకు వెళ్ళాడా? ఏ కార్యమూ విధి ప్రకారమే జరుగుతుంది"** అని పేర్కొనడం గమనార్హం.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.500కోట్లుకేటాయించాలి!

బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణకార్పొరేషన్‌కు రూ. 500 కోట్లు కేటాయిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, వారి ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయకుండా ఛైర్మన్ ఆనంద్‌సూర్య తనకు చెందిన ఆర్‌బీఎస్ అనే బ్రాహ్మణ సంఘాన్ని చేరితేనే కార్పొరేషన్ పథకాల్లో లబ్ధిపొందుతారని బ్రాహ్మణులను భయాందోళనకు గురిచేస్తున్నారని, ఈవిషయంపై చైర్మన్ ఆనంద్‌సూర్యపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం బ్రాహ్మణవెల్ఫేర్ కార్పోరేషన్ నుండి చాణక్య స్కీమ్ ద్వారా వెంకటలక్ష్మీ, నాగభూషణ్‌రావు, జె శ్రీకాంత్ క్యాటరల్స్ ఆయన ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామరావు మాట్లాడుతూ బ్రాహ్మణసంఘాలు తెలపిన సమస్యలన్నింటిని కార్పోరేషన్‌తోపాటు టీడీపీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామన్నారు. జిల్లా కో- ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు మాట్లాడుతూ చైర్మన్ వింత పోకడలను ఇదివరకే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రాష్ట్ర కార్యదర్శి హెచ్‌కే మనోహర్, తదితరులు హాజరయ్యారు.

**ఆనందసూర్యను తొలగించాలి:-** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న వేమూరి ఆనందసూర్యను వెంటనే తొలగించాలని సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ డిమాండ్‌చేశారు. ఆయన పదవిచేపట్టినప్పటి నుండి అవినీతి,ఆశ్రితపక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## జులై నెలలో జరిగే వధూవరుల పరిచయవేదికల వివరాలు

జులై 8వ తేదీన రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదికను కడపకు చెందిన శాస్త్రి మ్యాట్రిమోనియల్స్ వారు నిర్వహిస్తున్నారు. కడపలోని భాగ్యనగర్ కాలని,వ.జంక్షన్,ఆర్.టి.సి.బస్‌స్టాండ్‌సమీపంలోగల అష్టలక్ష్మి కళ్యాణ మండపంలో 8వతేది ఆదివారం ఉదయం నుండి సా॥6గంటల వరకు జరుగుతుంది. వివరాలకు: అప్పజోడు శ్రీనివాసశాస్త్రి,నెం.7396031113,9247156847,అప్పజోడు హర్షవర్ధన్ శాస్త్రి సెల్: 7396031114లను సంప్రదించవచ్చు.

జులై 29వ తేదీన విజయవాడలో:- వైష్ణవి వివాహ సమాచార కేంద్రం ఆధ్వర్యంలో విజయవాడలోని హనుమాన్ పేట,శంకరమఠంలోని శ్రీరాజరాజేశ్వరి కళ్యాణమండపంలో జులై 29వతేదీన నిర్వహిస్తున్నారు. వివరాలకోసం: 9848536386,9666556498, 94929766638812235960,9440158927లను సంప్రదించవచ్చు.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు ! బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు ! ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! . ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి !!**

# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి

-శ్రీయం.పి.సాయినాథ్





*గత సంచిక తరువాయి. ..*

**వి**జయకృష్ణగోస్వామి అప్పుడు తన శిష్యులకు తనవద్దకు పాము రావటం గురించి చెప్పసాగాడు.

విజయకృష్ణగోస్వామి తన శిష్యుల చెవులను, తన గుండె వద్ద పెట్టి వినమన్నాడు. ఒక్కొక్కరే వచ్చి అందరూ వినసాగారు. గుండె కొట్టుకొనుట యధావిధిగా అందరకూ జరిగేదే. సత్పురుషులు తాము ధ్యానం చేయునప్పుడు వారికి పరిసరముల స్పృహగాని,శారీరక స్పృహగాని ఉండదు. కొన్ని సమయములందు అనాహత నాదము ఉద్భవించును. ఈ అనాహతనాదమును పాములు మిక్కుటముగా ఇష్టపడతాయి. అందుకే అవి ఆ సత్పురుషుల వద్దకు, కొన్నికొన్ని సమయాలలో రావటం, వారి శరీరాలపై ప్రాకి, ఆ శబ్దాన్ని వినడం చేస్తాయి అని విజయ కృష్ణగోస్వామి చెప్పారు మనసు మరల యధాస్థితికి వచ్చినప్పుడు, యధావిధిగా గుండె కొట్టుకోవడం జరుగుతుంది. ఇంకా విజయ కృష్ణగోస్వామి అనేక విషయాలను తెలిపారు. మానవుడు పరమసాత్వికుడు అయినప్పుడు, భయద్వేషాదులు ఏవేశమైనా లేనప్పుడు, జంతుజాలము ఏమీ చేయదని చెప్పారు.

ఒక ఉదాహరణ. వివేకానందస్వామి కొంతకాలం ఖేత్రీమహారాజు వద్ద అతిధిగా ఉన్నారు. ఒకసారి వారందరూ అడవికి వేటకు వెళ్ళారు. అందరకూ తుపాకులు ఉన్నాయి. వివేకానందుల వద్ద ఒక కర్ర మాత్రం ఉన్నది. అందరూ దగ్గర దగ్గరలో కూర్చున్నారు. ఆ అడవిలో వివేకానందులు ఒక చెట్టుక్రింద, మరింత దూరంలో కూర్చున్నారు. హఠాత్తుగా ఒక పులి చెట్టు వైపు దూసుకు పోయింది. ఆయుధాలు తీసి ఉపయోగించే సమయమే లేదు. కనుమూసి, కనుతెరచినంత వేగంగా, ఆ పులి వెళ్లిపోయింది. పులి పోగానే తేరుకున్న మహారాజు, తక్కినవారు వివేకానందుల వారి వద్దకు వచ్చి, ఒక తుపాకీని ఉంచుకోమన్నారు. ఒక సన్యాసికి రక్షణార్థం తుపాకీ అవసరం లేదు. ఏ పులి వారిని, ఏమీ చేయదు. నావలన ఏ ప్రాణి భీతిల్లదు అని వివేకానందులు చెప్పి ఏ తుపాకీని తీసుకొనలేదు. క్రూర జంతువులు సయితం సత్పురుషులను ఏమి చేయకపోవటమేకాదు, వారి వద్దకు తమ (జంతువులు) రక్షణ కొరకు ఆశ్రయించడం జరుగుతుంది కూడాను.

త్రైలింగస్వామి తెలుగు వెలుగు. కానీ, ఆయన ఖ్యాతి ఇతర రాష్ట్రాల వారికి, ఇతర దేశాల వారికి ఎక్కువగా తెలుసు. ఒకసారి స్వామి భారతదేశ పర్యటన చేయదలచుకున్నారు. ఆ కార్యక్రమంలో నేపాలు దేశానికి కూడా వెళ్ళారు. అక్కడ ఆయన పేరు గణపతి స్వామి. నేపాలు అడవులలో తపస్సులే చేసుకున్నాడు కొంతకాలం. ఒక చెట్టు క్రింద కూర్చుని ఆయన ధ్యానంలోనికి వెళ్ళారు. అదే అడవికి నేపాల్ దేశ రాజు బంధువు వేటకు వచ్చాడు.వేటాడుతున్నాడు. ఒక పులిని చూశాడు. తుపాకీ పేల్చాడు. అది మరింత చలాకీగా ఉన్నదో, గురి తప్పిందో గాని, ఆ తుపాకీ గుండు పులిని ఏమీ చేయలేదు. ఆ పులి పరుగెత్తుతూ గణపతి స్వామి పాదాల వద్ద కూర్చున్నది ఆశ్చర్యం చూచి రాజు బంధువు ఆశ్చర్యపోయాడు. స్వామి కన్నులు తెరిచారు. చెయ్యి ఎత్తారు. రాజ బంధువు గణపతి స్వామి వద్దకు వచ్చాడు. **" జీవం పోయలేని వారికి ఏ జీవినీ చంపే హక్కులేదు".** అన్నాడు గణపతి స్వామి అంటే త్రైలింగ స్వామి. రాజు బంధువు గణపతిస్వామికి నమస్కారాలు చెప్పి, మహారాజుకు ఈ ఉదంతం చెప్పాడు. మహారాజ్ వచ్చాడు. గణపతి మని ఆ మహరాజ్‌కు దీక్ష ఇచ్చాడు.క్రూర జంతువులు కూడా సత్పురుషుల శరణుకోరతాయి.

విజయకృష్ణగోస్వామి వద్దకు రాత్రి సమయములో ముస్లిం ఫకీర్లు వచ్చేవారు. ఒక ముస్లిం ఫకీరు పులిపై స్వారీ చేసుకుంటూ వచ్చేవాడు. ●

**సమాప్తం**

"సంకుచిత భావం వినాశన హేతువు"

# బిజినెస్ ఐడియాలు మీకోసమే!

డబ్బు సంపాదించడం నిజంగా అంత కష్టమా..... అంటే.. ... కష్టం కాదనే చెప్పవచ్చు. నిజంగా ఆలోచించాలే గానీ నేటి తరుణంలో డబ్బు సంపాదించడం ఎవరికైనా సులభతరమే అని చెప్పవచ్చు. కష్టపడి పనిచేసే ఓర్పు.కొంత నైపుణ్యం,కొంత ఆలోచన ఉండాలే గానీ అస్సలు పెట్టుబడి లేకుండా, లేదా చాలా చిన్నపాటి మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టి కూడా డబ్బు సంపాదించ వచ్చు. లాభాలను ఆర్జించవచ్చు. ఈ క్రమంలోనే అలా డబ్బు సంపాదించాలనే తపన ఉన్న వారి కోసం కింద పలు బిజినెస్ ఐడియాలను అందజేస్తున్నాం. నిజానికి వీటిలో చాలా వరకు పనులకు డబ్బులు అవసరం లేదు. తెలివే పెట్టుబడిగా పనిచేస్తుంది. కొన్నింటికి మాత్రం స్వల్ప మొత్తం డబ్బు పెట్టుబడిగా అవసరం అవుతుంది. అయితే ఏ పని ఎంపిక చేసుకున్నా కొంత కష్టపడితే చాలు, డబ్బు సంపాదన అంత కష్టమేమీ కాదు. మరి ఆ బిజినెస్ ఐడియాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా...!

**1.బేబీ సిట్టింగ్:-** భార్యా భర్తలు ఇద్దరు మాత్రమే ఇంట్లో ఉంటూ వారిద్దరూ పనిచేసే వారు అయితే వారి పిల్లలను చూసుకోవడం కష్టతరమవుతుంది. దీంతో వారికి ఒక్కోసారి క్రచెస్ వంటి వాటిలో పిల్లలను వదలడం కూడా ఇష్టం ఉండదు. అలాంటి వారి కోసం బేబీ సిట్టింగ్ సర్వీస్‌లను ఇవ్వవచ్చు. దీంతో వారి ఇండ్లకే వెళ్లి వారి పిల్లలను చూసుకుంటే చాలు. నెల తిరిగే సరికి డబ్బు సంపాదిం చవచ్చు. ఇందుకు కేవలం సమయం మాత్రమే పెట్టుబడి పెట్టాలి. డబ్బు అవసరం లేదు. చివరకు డబ్బు సంపాదించవచ్చు.

**2.బ్యూటిషియన్:-** నేటి తరుణంలో చాలా మంది బ్యూటీ పార్లర్ సేవలను ఇండ్ల వద్దే అందిస్తున్నారు. ఇందుకు పెట్టుబడి కూడా తక్కువే అవుతుంది. మేకప్ చేసేందుకు అవసరమైన బ్యుటీషియన్ కిట్, ఇతరత్రా సామగ్రి ఉంటే చాలు, ఇండ్ల వద్దే బ్యూటిషియన్ సేవలను అందించి డబ్బులు సంపాదించవచ్చు.

**3.టిఫిన్ సర్వీస్ :-** వంట చేయడంలో ప్రావీణ్యం ఉన్నవారు చిన్నపాటి టిఫీన్లను చేసే టిఫిన్ సెంటర్‌ను పెట్టుకుంటే డబ్బులు బాగా సంపాదించవచ్చు. స్వగృహ ఫుడ్స్, దోశలు, ఇడ్లీలు తదితర టిఫీన్లను మొబైల్ క్యాంటీన్లు లేదా బండ్ల ద్వారా అందిస్తే డబ్బులు బాగా సంపాదించేందుకు వీలుంటుంది. ఇందుకు స్వల్ప మొత్తంలో పెట్టుబడి అవసరం అవుతుంది. లాభాలు మాత్రం బాగానే సంపాదించవచ్చు.

**4.పెట్ కేర్:-** నేటి తరుణంలో చిన్నపాటి పట్టణాలు మొదలుకొని నగరాల్లో పెట్ కేర్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఊళ్లకు వెళ్లేవారు తమ పెంపుడు జంతువులను ఈ సెంటర్‌లలో వదులుతారు.దీంతో వారికి తమ పెట్స్ పట్ల భయం ఉండదు. నిర్భయంగా ఊళ్లకు వెళ్లి రావచ్చు. అలాంటి వారికి పెట్ కేర్ సెంటర్ల ద్వారా సేవలు అందించవచ్చు. అలాగే పెంపుడు జంతువులకు అవసరం అయ్యే ఆహార సామగ్రి. మందులను విక్రయించి కూడా లాభాలను గడించవచ్చు.

**5.ట్యాక్సీ సేవలు:-** నేటి తరుణంలో నగరాలతో పాటు పట్టణాల్లోనూ ఊబర్, ఓలా వంటి ట్యాక్సీ సేవలు విస్తృతమవు తున్నాయి. ఎవరైనా కారును కొనుగోలు చేసి దాన్ని ట్యాక్సీగా తిప్పుకున్నా చాలు, లాభాలను ఆర్జించవచ్చు.

**6.ట్యూషన్స్:-** పిల్లలకు చదువు చెప్పేంత ఓపిక, సామర్థ్యం ఉంటే ఎవరైనా ఇండ్లలోనే ట్యూషన్స్ ఓపెన్ చేయవచ్చు దీంతో నెల తిరిగే సరికి ఎలాంటి పెట్టుబడి లేకుండా డబ్బు సంపాదిం చవచ్చు.

**7.వంట పాఠాలు:-** వంట చేయడం బాగా వచ్చి ఉంటే ఆయా వంటలను ఎలా చేయాలో నేర్పించే వీడియోలు తీసి వాటిని యూట్యూబ్‌లో పెట్టినా చాలు. దీంతో కూడా డబ్బులు సంపాదించ వచ్చు. ఇలా చేసేందుకు పెట్టుబడి కూడా పెద్దగా అవసరం ఉండదు.

**8.డ్యాన్స్, ఎరోబిక్, యోగా:-** డ్యాన్స్, ఎరోబిక్స్, యోగా వంటి అంశాల్లో నిపుణులుగా ఉన్నవారు తమ తమ ఇండ్ల వద్దే ఈ సేవలను అందించవచ్చు. అందుకు పెట్టుబడి కూడా అవసరం ఉండదు.డబ్బులు బాగా ఆర్జించవచ్చు.

**9.కొరియర్ సేవలు:-** నేటి తరుణంలో ఆన్‌లైన్ షాపింగ్ ఎంత ఎక్కువైందో అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో షాపింగ్ చేసే వారికి వారి వారి వస్తువులను వారికి డెలివరీ అందించేందుకు , ఇతరత్రా లెటర్‌లను ఇచ్చేందుకు కొరియర్, లాజిస్టిక్స్ సేవలకు డిమాండ్ ఏర్పడింది. కనుక ఎవరైనా కొరియర్, లాజిస్టిక్స్ కంపెనీలు, ఫ్రాంచైజీలను పెడితే ఆయా సేవలను అందించి డబ్బు సంపాదించవచ్చు.


**10.ఫ్రీ లాన్సర్స్:-** చక్కని కథనాలు రాయడం, వెబ్ డిజైనింగ్, గ్రాఫిక్ డిజైనింగ్ వంటి అంశాల్లో నైపుణ్యం ఉన్నవారు తమతమ ఇండ్ల వద్దే ఉండి ఫ్రీలాన్సర్లుగా పనిచేయవచ్చు. ఇలాంటి వారికి నేటి తరుణంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కనుక వీరు ఫ్రీలాన్సర్స్‌గా పనిచేస్తూ డబ్బు సంపాదించవచ్చు.

**11.ఫైనాన్షియల్ కన్సల్టెంట్:-** ఆర్థిక వ్యవహారాలు చక్కబెట్టడం లో, అకౌంట్స్‌ను నిర్వహించడంలో నైపుణ్యం ఉన్నవారు ఫైనాన్షియల్ కన్సల్టెంట్స్‌గా మారి సేవలను అందించవచ్చు. ఇందుకు పెట్టుబడి కూడా అవసరం లేదు. నైపుణ్యం ఉంటే చాలు. సేవలను అందించవచ్చు. డబ్బును సంపాదించవచ్చు.

# అద్దం పుట్టుక !

నారద గర్వభంగము- శ్రీ శివమహాపురాణము

- శ్రీమునుగోటి
చంద్రశేఖరశర్మ,
బెంగళూరు.



*శ్లో॥ జగత: పితరం శంభుం। జగతో మాతరం శివామ్"*
*తత్పుత్రంచ గణాధీశం । న త్వైత ద్వర్ణయామహే॥*

ఒకానొక సమయాన దేవముని నారదుడు పరబ్రహ్మను గూర్చి హిమాలయాపర్వత సాధువులలో తీవ్రముగా తపస్సుచేయ నారంభించెను. అది చిరకాలము కొనసాగినది. దీనిని చూచిన దేవేంద్రుడు నారదునివలన తనపదవికి యెక్కడ ముప్పు వాటిల్లునోయని భీతిచెంది, అతని తపస్సును భంగము చేయుటకు మన్మధుని పంపెను. కానీ అతని ప్రభావము అక్కడ పనిచేయలేదు. కామదహనము జరిగినపిమ్మట, తన భర్తను కోల్పోయిన రతీదేవి బాధపడి, తన భర్తను బ్రతికించి, తనకు పతిభిక్ష పెట్టమని శివుని పలువిధములుగా ప్రార్ధించినది. అందులకు అతడు కరుణించి, మన్మధుడు తిరిగి బ్రతుకగలడని దీవించి, ఇకపై తాను తపమా చేసిన చోట మన్మధుని బాణముల ప్రభావము పనిచేయదని శపించెను. అందువలననే నారదునిపై మన్మధుని ప్రభావము లేకపోయినది. అయితే ఆ సంగతి తెలియని నారదుడు యిదంతా తన తపస్సు యొక్క ఘనతగా భావించి, గర్వింపసాగెను. ఆ మైకముతో త్రిమూర్తులను దర్శించి, తానెంతో తపోబలము కలిగినవాడని, అందుకే మన్మధుడు తన తపస్సును భంగము చేయలేకపోయినాడని డాంబికములు పలుకసాగెను. దానితో ఆ త్రిమూర్తులు నారదునికి గర్వభంగము చేయవలెనని నిశ్చయించుకొన్నారు.

మన్మధవిజయముతో విఱ్ఱవీగుచున్న నారదుడు ముల్లోకముల తిరుగుచు, శ్రీహరిచే కల్పింపబడిన మాయానగరమును చేరుకున్నాడు. అక్కడ ఆ దేశపు మహారాజైన శీలనిధి తన కుమార్తెయైన శ్రీమతికి స్వయంవర మహోత్సవమును యేర్పాటు చేసియుండెను. మునిశ్రేష్ఠుడైన నారద మహర్షి అక్కడికి రావడం యెంతో శుభదాయకముగా తలంచి, ఆ రాజు అతనికి ఘనముగా స్వాగత సత్కారముల నేర్పాటు చేసెను. అంతేగాక తన కుమార్తెచే అతనికి పాదాభివందనము చేయించి, ఆశీర్వదింపుడని కోరెను. ఆ కన్యకామణి రూపలావ్యముల గావించిన మునీంద్రుడు ముగ్ధుడై పోయాడు. అయినను మనసును నిగ్రహించుకొని, ఆశీర్వదించి, అక్కడి నుంచి కదిలాడు. కానీ మనసు మాత్రము ఆమె వద్దే ఆగిపోయినది.

స్వయంవరమున తాను ఆ కన్యకనెట్లు పొందుగలడో ఆలోచించుచు, నా పిచ్చిగానీ, లోకములో యే కన్యక అయినను నరుని అందచందాలను చూచి (కన్యా వరయతే రూపం...) వరించునే గానీ ,యతిరూపమున వికారముగా నున్న తనను చూచి పెళ్ళాడునా? అది సాధ్యమా? ఆ శ్రీమతి తన శ్రీమతి యెట్లగును? అని పరిపరి విధములుగా ఆలోచించుచు అన్యమనస్కంగా అడుగులు వేస్తున్నారు. తాను కూడా అందరివలె అందగాడుగా మారితే తప్ప తనకా సుందరీమణి లభింపదు. ఈ విషయమూ తనకు ఎవ్వరు సాయపడగలరు? అని ఆలోచించి.. ....ఆలోచించి.....చివరకు అతిసుందరాకారుడైన శ్రీహరియే తనకు సాయంపడునని నిశ్చయించుకొని, వైకుంఠమును చేరుకుని, శ్రీస్వామికి నమస్కరించి, తన మనస్సులోని గాఢమైన కోరికను విన్నవించుకొనెను. శ్రీహరియు నారదుని మర్మము తెలిసిన వాడగుటచే నీ కోరిక మేరకు నీవు అందగాడుగా మారగలవని నమ్మబలికి పంపించి వేసెను. అమితానందముతో నారదుడు అత్యుత్సాహంగా స్వయంవర మంటపమునకు చేరుకొనెను. అక్కడివారందరు అతనిని ఆశ్చర్యముగా చూడసాగిరి. ఎందుకంటే శ్రీహరి మాయచే- నారదుని రూపము పాదములనుండి కంఠము వరకు విష్ణు స్వరూపమును, ఆ పై శిరస్సు వానర రూపములోను ఉండినది.

ఆ సంగతి తెలియని నారదుడు, తానెంతో అందగాడుగా మారానని, తనను తప్పక ఆ సుందరీమణి వరించునని వువ్విళ్ళూరుచు, సభామందిరమున ఠీవిగా కూర్చొనెను. ఎప్పుడెప్పుడు రాకుమారి వచ్చునా? వచ్చి తన కంఠములో వరమాల వేయునా? అని తహ తహలాడసాగెను.

కానీ అతని చుట్టుప్రక్కల కూర్చున్న వారు మాత్రము నారదుని విచిత్రరూపమును చూచి నవ్వుకుంటూ, తమలో తాము గుసగుసలు పోవుచుండిరి.

చివరకు రాకుమారి రానే వచ్చెను. అందరినీ చూసుకొంటూ తనదాకా వచ్చింది. నారదుని మనస్సు తబ్బిబ్బు కాసాగింది. కానీ యేమి ఫలము? ఆమె తనను చూచి, యెగతాళిగా నవ్వుచూ తనను దాటిపోయెను. దానితో అతనిని నిరాశానిస్పృహలు ఆవరించినవి. అది చివరకు కోపంగా మారినది. బాధయు కలిగినది. కానీ యేమి చేయగలడు?

జగదేకసుందరునిగా వున్న తనను ఆ సుందరీమణి యెందులకు వరించలేదని ప్రశ్నించుకొనుచు, పక్కవార్లతో మాటలు కలిపెను. అప్పుడు వారు ఎంతో అందంగా వున్న తమనే ఆమె వరించలేదు. అటువంటిది కోతిరూపములోనున్న నిన్ను ఈమెయే కాదు, ఎవ్వరునూ పెళ్ళాడరు. అని నిర్మోహమాటంగా చెప్పిరి. దానితో ఖంగుతున్న నారదుడు, **" ఏమీ! సాక్షాత్తు శ్రీ మహావిష్ణువే తనను అందగాడుగా కమ్మని ఆశీర్వదిస్తే, వీరంతా యిలా పలుకుతున్నారేమిటి?** అని తనలో తాను తర్కించుకొంటూ, ఆ విషయాన్ని వారికి తెలుపగా, వారు మా మాటను నీవు నమ్మలేదా. నిన్ను నీవే నమ్మేటట్లు చేస్తాము. చూడుమని **అతని ప్రతిబింబము కన్పించునట్లుగా ఒక అద్దమును సృష్టించి, యిచ్చినారు.** నారదుడు ఆశ్చర్యముతో ఆ అద్దములో తన ప్రతిబింబమును చూసికొన్నాడు. అంతే! తనకు తానే అసహ్యంగా కన్పించాడు. అద్దము అబద్దము చెప్పరు గదా?

దానితో ఆ శ్రీహరి తనను మోసగించాడని తెలిసికొని, విసవిసా వైకుంఠానికి వెళ్ళారు. **ఓ శ్రీహరీ! నీవు మోసగాడవు. నమ్మించి నట్టేట ముంచినావు. దీనికి ప్రతిఫలము అనుభవింతువుగాక! ఒక సుందరిని కోరి వచ్చిన నన్ను మోసగించినావు గనుక భవిష్యత్కాలంలో నీ భార్య నీకు దూరమై విరహతాపముననుభవింతువుగాక!**

**ఈనాడు నాకు ఏ రూపమునిచ్చి వంచించినాదో, భావికాలంలో ఆ రూపమున నీకు సాయమడుగు అవసరం దుస్థితి యేర్పడు గాక!** అని శాపమిచ్చెను. చివరకు త్రిమూర్తులు తమ మాయాశక్తిని ఉపసంహరించుకొనిరి. దానితో నారదునికి పూర్వజ్ఞానము కలిగి, తనకు కనువిప్పు కల్పించేందుకే వారు ఆ నాటకమునాడినారని, తన అజ్ఞానమును మన్నింపుడని వేడుకొనెను.

ఆ నాటి నారదుని శాపమే రామాయణ కాలమున సీతాపహరణము, సుగ్రీవాదులైన వానరుల సాయమును శ్రీరాముడు పొందడం జరిగింది. ఆ విధంగా **నారదగర్వభంగమునకై అద్దము సృష్టింపబడి, లోకములోకి వాడుకలోకి వచ్చి, అలంకారవస్త్రమైనది.** ●

**"ఆపత్కాలంలో ఆదుకో"**

# ఆరోగ్య యజ్ఞం

# హార్ట్ ఎటాక్ వచ్చేందుకు నెల ముందు మనలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి?

పిలిచినా సరే దీని బారిన పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. కేవలం మన దేశంలోనేకాదు, ప్రపంచ వ్యాప్తంగా ఏటా హార్ట్ ఎటాక్ బాధితులు పెరుగుతూనే ఉన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించడం అవసరం. లేకపోతే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ఇక హార్ట్ ఎటాక్ వచ్చేముందు మనలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. నిజానికి హార్ట్ ఎటాక్ రిస్క్ ఉన్నవారిలోనూ నెల రోజుల ముందు నుంచే శరీరంలో పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. కానీ వాటిని చాలా మంది పట్టించుకోరు. ఆ లక్షణాలను గమనించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. దీంతో ప్రాణాలను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే హార్ట్ ఎటాక్ వచ్చే నెల రోజుల ముందు మనలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసుకుందాం.

**1.** జలుబు, ఫ్లూ జ్వరం తరచూ వస్తున్నాయా? అవి అసలు తగ్గడం లేదా? అయితే అవి హార్ట్ ఎటాక్ వచ్చేముందు కనిపించే లక్షణాలు. దీంతోపాటు దగ్గు బాగా వస్తున్నా కూడా అనుమానించాల్సిందే. అది కూడా హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఓ సూచికలా మనకు కనిపిస్తుంది. కనుక ఈ లక్షణాలు ఎవరిలో అయినా దీర్ఘకాలికంగా ఉంటే ఎందుకైనా మంచిది వారు గుండె సంబంధ వైద్య పరీక్షలు చేయించుకుని అవసరం అనుకుంటే చికిత్స తీసుకోవాలి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు.

**2.** శ్వాస సరిగ్గా ఆడకపోవడం, గాలి పీల్చుకోవడంలో తరచూ ఇబ్బందులు రావడం వంటి లక్షణాలు కనిపిస్తుంటే అవి హార్ట్ ఎటాక్‌కు సూచికలు కావచ్చు.

**3.** ఛాతిలో బాగా అసౌకర్యంగా ఉండడం, బాగా బరువు పెట్టి ఛాతిపై ఒత్తినట్టు అనిపించడం వంటి లక్షణాలు హార్ట్ ఎటక్‌కు సూచనలు. ఈ లక్షణాలు గనక ఎవరికైనా ఉంటే ఆలస్యం చేయరాదు. వెంటనే వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

**4.** బాగా మత్తుగా ఉండి నిద్ర వచ్చినట్టు ఉంటున్నా, చెమటలు బాగా వస్తున్నా ఈ లక్షణాలు హార్ట్ ఎటాక్‌కు సూచనలుగా భావించాలి.

**5.** బాగా అలసిపోవడం, ఎప్పుడూ ఒళ్లు నొప్పులుగా ఉండడం తదితర లక్షణాలు చాలా కాలం నుంచి ఉంటే వాటిని నిర్లక్ష్యం చేయరాదు. అవి హార్ట్ ఎటాక్ వచ్చేముందు కనిపించే లక్షణాలు కావచ్చు.

## ఆరోగ్యానికి అమృతం మజ్జిగ......

మజ్జిగ ఆరోగ్యానికి అమృతంలాంటిది. మజ్జిగ తీసుకోవడం వలన పలు జబ్బులను దూరం చేస్తుంది. బజార్లో లభించే శీతలపానీయాలకన్నా మజ్జిగ లక్షరెట్లు మంచిది. ఎన్నో లాభాలున్నాయి.

**1.** ఎక్కిళ్ళు వస్తున్నప్పుడు ఒక చెంచా మజ్జిగలో శొంఠి కలుపుకుని సేవించండి. వెంటనే ఉపశమనం కలుగుతుంది.

**2.** వాంతులయ్యేటప్పుడు మజ్జిగతోపాటు జాజికాయను గీసుకుని మజ్జిగలో కలుపుకుని సేవించండి.

**3.** వేసవికాలంలో ప్రతిరోజు రెండుసార్లు మజ్జిగ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో వేయించిన జీలకర కలుపుకుని సేవిస్తే ఉపశమనం కలుగుతుంది.

**4.** కాళ్ళ పగుళ్లకు మజ్జిగ నుంచి తీసిన తాజా వెన్నను పూస్తే ఉపశమనం కలుగుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

**5.** ఊబకాయంతో బాధపడేవారు ప్రతి రోజు క్రమం తప్పకుండా మజ్జిగ తీసుకుంటే ఊబకాయ సమస్య నుండి విముక్తి పొందవచ్చని నిపుణులు అంటున్నారు. మజ్జిగలో విటమిన్ బి 12, పోటాషియం, ఫాస్పరస్, క్యాల్షియం ఉంటాయి. ఊబకాయ నివారణకు ఇవి ఎంతో సహకరిస్తుంది.

**6.** వ్యాధినిరోధక శక్తిని పెంచే గుణం మజ్జిగలో పుష్కలంగా ఉంది.

**7.** ప్రతి రోజు మజ్జిగ తీసుకోవడం వలన జీర్ణక్రియ సాఫీగా జరిగి తీసుకున్న ఆహారం పూర్తిగా జీర్ణమయ్యేందుకు దోహదపడుతుంది.

**8.** మజ్జిగ తీసుకోవడం వలన శరీరానికి కావలసిన విలువైన విటమిన్లు, మినరల్స్ అందుతుంది. వివిధ జబ్బులను రానీయకుండా మజ్జిగ శరీరాన్ని కాపాడుతుంటుంది.

***మజ్జిగ ఆరోగ్యకరమైన పానీయం. కాబట్టి ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు మజ్జిగను తీసుకునేందుకు ప్రయత్నించండి.***

# ఉద్యోగ సమాచారం

## ఆంధ్రా నోటిఫికేషన్లు

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో 14 మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులు.యూజీసీ నెట్ 2018 స్కోరు ద్వారా మేనేజ్‌మెంట్ ట్రైనీల నియామకానికి దరకాస్తులు కోరుతుంది.

స్కోరు ద్వారా మేనేజ్‌మెంట్ ట్రైనీల నియామకానికి దరకాస్తులు కోరుతుంది.హె.ఆర్-8,మార్కెటింగ్-6పోస్టులు,అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఎంబీఏ/పి.జీ డిగ్రీ/పీ.జీ డిప్లొమ ఉండాలి.వయసు: 2018 ఫిబ్రవరి 1నాటికి 27ఏళ్ళు మించకూడదు.యూజీసి నెట్ జులై 2018 స్కోరు.పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా.శిక్షణ: ఏడాది,ఆన్‌లైన్ దరకాస్తుకు ఆఖరుతేది: జులై 16.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో-60పోస్టులు.

అర్హత: డీజీ షిప్పింగ్ గుర్తింపు పొందిన డిప్లొమా ఇన్ నాటికల్ సైన్స్ (డీ ఎస్ ఎస్),దరకాస్తుకు చివరితేది: జులై 1వతేది.

## తెలంగాణ నోటిఫికేషన్లు

హైదరాబాద్‌లో 141 అసిస్టెంట్ పోస్టులు.

మేనేజర్లు-18,అసిస్టెంట్ మేనేజర్లు-122,హైదరాబాద్‌లోని స్త్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన ఈ పోస్టుల బర్తీ చేయబడుతుంది.

అర్హత: 50శాతం మార్కులతో డిగ్రి ఉత్తీర్ణులై ఉండాలి. మేనేజర్ల ఎంపికలో ఎంబిఏ/పిజీడీబీ ఎం(ఫైనాన్స్) ఎంఎస్‌డబ్ల్యు /ఎంకామ్ పూర్తిచేసిన వారికి ప్రాధాన్యం కలదు.

వయసు: మార్చి 31నాటికి మేనేజర్లకు-28 నుండి 35 ఏళ్ల మధ్య,అసిస్టెంట్ మేనేజర్లకు-25 నుండి 35ఏళ్ల వయసుండాలి. ఆన్‌లైన్ దరకాస్తుకు చివరితేది: జులై 11వతేది.

## కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

వండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో 50పోస్టులు.

అర్హత: కనీసం 45శాతం మర్కులతో ఇంటర్ లేదా తస్సమాన పరీక్షలో ఉత్తీర్ణత.వయసు: జూన్ 30వతేదీ నాటికి 18 నుండి 26ఏళ్లు ఉండాలి. దరకాస్తుకు చివరితేది: జులై 7వతేదీ వరకు.పరీక్ష: ఆగష్టు-5వతేది.

ఎయిర్‌ఫోర్సులో 42 కమిషన్డ్ ఆఫీసర్ పోస్టులు:-

20-24 ఏండ్ల వయసు ఉండాలి.ఆన్‌లైన్ దరకాస్తుకు చివరితేది: జులై 15వతేది.

ఇండియన్ ఎయిర్ ఫోర్సులో ఎయిర్‌మెన్ ఉద్యోగాలు:

అర్హత: గ్రూప్ ఎక్స్ ఇంటర్ 10త+2 తత్సమాన  కోర్సు ఉత్తీర్ణత.

వయసు: 1998 జులై 14 నుండి 2002,జూన్ 26 మధ్య జన్మించి ఉండాలి.

ఆన్‌లైన్ చివరితేది: జులై 3వ తేది.

ఎయిమ్‌లో 551 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు-

బిఎస్సీ (ఆనర్స్),నర్సింగ్ లేదా బీఎస్సీ నర్సింగ్ లేదోత్సమాన కోర్సుతోపాటు నర్సింగ్ రిజిస్టర్ అయి ఉండాలి.

వయసు: 18 నుంచి 30ఉళ్ళ మధ్య ఉండాలి. ఫీసు: జనరల్/ఓ.బి.సీలకు రూ.500/-లు,ఎస్సీ/ఎస్టీలకు రూ.100/-లు,దరకాస్తుకు చివరితేది: జులై 13వ తేది. రాతపరీక్ష: సెప్టెంబర్ 16వరకు.


**‘యజ్ఞోపవీతం” జీవితచందా రూ.2000/-మాత్రమే.**
**జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన**
**వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**




చిన్నారుల పేజి

# ఎన్నడూ పారుష్యపు మాటలు మాట్లాడవద్దు

మహాభారతములోని కథ




నహుష మహారాజు ప్రియంపద యొక్క పుత్రుడు యయాతి. అతడు ఎంతో కాలము ధర్మము తప్పకుండా రాజ్యపాలన చేసి యోగ్యుడు, పితృవాక్య పరిపాలకుడు అయిన పూరువునికి రాజ్యభారమొసగి వైరాగ్యముతో తపోవనాలకు తపస్సుకై వెళ్ళిపోయాడు. వేదవేదాంగ పాఇంగులైన పండితులను తోడుగా తీసుకుని కందమూలాదులను భుజిస్తూ కఠిన నియమ వ్రతాలతో తపస్సు సాగించాడు. యయాతి ఆ తపోవనాలలో ఎన్నో యజ్ఞ యాగాదులు చేశాడు. హవిస్సులతో దేవతలను తర్పణలతో పితృదేవతలను సంతోషపెట్టాడు. కామ క్రోధాది అరిషడ్వర్గాలను జయించి సహస్ర దివ్యవర్షములు తీవ్ర నిష్ఠతో తపస్సు చేశాడు. ముప్పది ఏండ్లు నిరాహారిగా, ఒక్క ఏడాది వాయుభక్షణ చేసి తరువాత పంచాగ్నుల మధ్యలో నిలిచి తపస్సు చేశాడు. అటు తరువాత ఒక్క ఏడాది సముద్రమధ్యములో ఒంటికాలుమీద నిలబడి ఏకాగ్రతతో తపస్సు చేశాడు. ఇలా తపస్సు చేసి తన అనంత పుణ్యనిధి ప్రభావంవల్ల దివ్యవిమానములో దేవలోకానికి వెళ్ళాడు. అక్కడ దేవర్షుల పూజలందుకొని బ్రహ్మలోకం చేరాడు. అక్కడ అనేక కల్పములు ఉండి బ్రహ్మర్షుల చేత పూజలందుకొన్నాడు! ఆ తరువాత ఇంద్రలోకానికి వచ్చాడు. ధర్మాత్ముడు మహాతపశ్శక్తి సంపన్నుడు అయిన యయాతి వచ్చాడని తెలిసి దేవేంద్రుడు స్వయముగా వచ్చి అతిధికి అర్ఘ్యపాద్యాదులిచ్చి సత్కరించాడు. మహావిభవోపేతుడైన ఇంద్రుడు ఆ యయాతిని యధావిధి పూజించి ఇలా అన్నాడు **" ఏమి తపస్సు చేశావయ్య మహానుభావా? నువ్వు సామాన్యుడవు కావు! శతసహస్ర వర్షముల తపస్సు సామాన్యులకు సాధ్యమా?"**.సాక్షాత్ దేవేంద్రుడంతటివాడు ఇలా పొగిడేసరిక యయాతి ప్రారబ్ధవశాత్తు ఇలా పారుష్య వాక్యాలు అన్నాడు **" ఓ అమరేంద్రా! సుర దైత్య యక్ష రాక్షస నర ఖేచర సిద్ధ మునిగణముల తపస్సులు నా తపస్సుకు సాటిరావు"? "ఔరా! ఇంత గొప్పవాడయ్యికూడా గర్వమును వీడలేదు కదా!"** అని అనుకొని ఇంద్రుడు యయాతితో **"మహనీయులైన మహర్షుల తపస్సులను గర్వముతో కించపఱచినావు. లోకశ్రేయస్సుకై తమ జీవితాలను ధారపోసిన ఆ మహనీయులనెన్నడూ అవమానించరాదు. ఓ యయాతి! ఈ ఒక్క మాటతో నీవు సంపాదించుకొన్న తపశ్శక్తి అంతా అంతరించి పోయింది. ఇక నీకు ఈ లోకములో ఉండటానికి అర్హతలేదు. అధోలోకానికి పో"** అని శపించాడు.

తన తప్పు తెలుసుకొని పశ్చాత్తాపముతో శరణువేడి యయాతి **" ఓ దేవేంద్రా! ఏ క్షణాన నేను పూజ్యులైన మహర్షులను అవమానించానో ఆ క్షణమే నా శక్తి అంతా కరిగిపోయింది. నన్ను అధోలోకాలకు పంపకు. నాకు సత్సంగత్యం లేకుండా చేయకు. సత్ భువనములో సత్పురుషుల సాంగత్యములో నన్ను ఉండనివ్వు "** అని ప్రార్థించాడు. పశ్చాత్తాపములో కుమిలిపోతున్న యయాతిని కరుణించి దేవేంద్రుడు యయాతికి సద్భువనములో నివసించుటకు అనుజ్ఞ ఇచ్చాడు.సద్భువనములో ఉండి ఆ యయాతి అచిరకాలములోనే అనంత తపశ్శక్తిని మళ్ళీ సంపాదించాడు. అహంకారమును పూర్తిగా విడిచి మహాతేజోమయుడయ్యాడు. ఇలా ఉండగా ఒకసారి ఆ యయాతి దౌహిత్రులైన అష్టకుడు ప్రతర్ధనుడు, వసుమంతుడు, ఔసీనరుడు మరియు శిబి సద్భువనమునకు వచ్చిరి. అనంత పుణ్యసంపదతో వెలిగిపోతున్న యయాతిని పూజించి **" స్వామి ! మీరెవరు"** అని అడిగారు. యయాతి తన కథను చెప్పి నాయనలారా! ఎంత కొంచెమైనా గర్వము ఎన్నడు ఉండరాదు. గర్వముతో నేను పారుష్యవాక్యములు విషము కన్నా, అగ్ని కన్నా భయంకరమైనది అని హితవు చెప్పాడు. యాయాతిని తమ తాతగారిగా గుర్తించి నమస్కరించి ఆయనవద్ద ఎన్నో రహస్యములైన ధర్మోపదేశాలు పొందారు అష్టకాదులు.

*పిల్లలూ ! మనమీ కథలోని నీతులను మరొక్కమాఱు చూద్దాము:* –

గర్వము అహంకారము ఎంత కొంచెముగా ఉన్నా హాని కలుగచేస్తాయి. ఒక్క చిన్న పారుష్యవాక్యం వలన తన తపశ్శక్తినంతా పోగొట్టుకున్నాడు యయాతి. ఎన్నడూ ఉత్తములను అవమానించరాదు. మహర్షుల తపస్సులు తన తపస్సుతో సాటిరావని అని యయాతి వారిని అవమానించాడు. ఒక సజ్జనుడెన్నడూ తప్పుచేయడు. పొరబాటుగా చేసినా దానికి పశ్చాత్తాపము చెంది ఆ తప్పు నెన్నడూ మళ్ళీ చేయడు. సజ్జనుడైన యయాతి తను చేసిన తప్పును దౌహిత్రుల వద్ద చెప్పుకొని ఆ తప్పు చేయవద్దని హితవు చెప్పాడు. ఒక మనిషి యొక్క ఉద్ధారణకు సత్సంగత్యం చాలా అవసరము. ఈ విషయం తెలిసిన యయాతి సత్సంగత్య భాగ్యము కలిగించమని ఇంద్రుని కోరుకున్నాడు.

**"కుమారుని పుట్టుక తల్లికి మాత్రమే తెలుసు"**



# జులై నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి

(దైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



ఇది అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగ/ వ్యాపారాదుల్లో ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. అభివృద్ధికి సంబంధించి శుభవార్త వింటారు. అధికారులు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. బంధుమిత్రులతో కలసి కీలక విషయాలు చర్చిస్తారు. చేపట్టిను పనులను ప్రణాళికబద్ధంగా పూర్తిచేసి అందరి ప్రశంసలను అందుకుంటారు.

**వృషభం:**



కష్టానికి తగ్గ ప్రతిఫలం ఉంటుంది. శుభ కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ వృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. కీలక విషయాల్లో ముందుచూపుతో వ్యవహరించి అందరి మన్ననలు పొందుతారు. కొన్ని సంఘటనలు మనోవిచారాన్ని కలిగిస్తాయి. వ్యాపారంలో నష్టాలు రాకుండా జాగ్రత్తపడాలి. బంధువులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. అస్థిర నిర్ణయాల వల్ల ఇబ్బందులకు గురవుతారు. పెద్దలు చెప్పే అనుభవ సూత్రాలు మంచి ఫలితాన్నిస్తాయి. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సందర్శనం శుభప్రదం.

**మిథునం:**



చేపట్టే పనుల్లో ఆటంకాలు ఎదురైనా సహచరుల సహకారంతో అధిగమిస్తారు. ఒక వ్యవహారంలో ధనం మీ చేతికి అందుతుంది. ఒక శుభవార్త మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. కుటుంబ సభ్యుల్లో ఒకరికి అనారోగ్య సూచన. అధికారుల వల్ల మీకు కొన్ని ఇబ్బందులు ఎదురుకావచ్చు. ఉద్యోగ, వ్యాపారాదుల్లో కాస్త ఇబ్బందులున్నా వాటిని అధిగమిస్తారు. ప్రయాణాల్లో అప్రమత్తత చాలా అవసరం.

**కర్కాటకం:**



శ్రమకు తగ్గ ప్రతిఫలం ఉంటుంది. అనుకున్నది సాధించే వరకు పట్టు వదలకండి. ముఖ్యమైన కార్యాల్లో బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆధ్యాత్మిక చింతన కాపాడుతుంది. ఒకరి కోసం ఎదురుచూడకుండా మీ స్వ శక్తిని నమ్ముకుని ముందుకు సాగితే సత్ఫలితాలు సిద్ధిస్తాయి. ఆర్థికంగా శుభకాలం. శుభకార్యాల్లో పాల్గొంటారు. ముఖ్య విషయాల్లో మాట్లాడేటప్పుడు బాగా ఆలోచించి మాట్లాడాలి. శత్రుబాధ తొలగుతుంది. ఆరోగ్యం ఫర్వా లేదనిపిస్తుంది. ఆదిత్య హృదయం చదివితే మేలు జరుగుతుంది.

**సింహం**



అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికంగా శుభఫలితాలున్నాయి. ఆశయాలు సిద్ధిస్తాయి. క్రమంగా అభి వృద్ధిని సాధిస్తారు. తగినంత ప్రయత్నం అవసరం. సామరస్యంగా ఉండండి.అభివృద్ధిని సాధిస్తారు. తగినంత ప్రయత్నం అవసరం. సామరస్యంగా ఉండండి. తొందరపడి ఎవరికీ డబ్బులివ్వకండి. అప్పు పెరగకుండా చూసుకోవాలి. ఉద్యోగ ఫలితాలు బాగుంటాయి. వ్యాపారంలో లాభాలను అందుకుంటారు. అలసటను దరిచేరనివ్వకండి. సహచరుల సహకా రంతో ఒక మంచి పనిని పూర్తి చేస్తారు.ఆరోగ్యం సహకరిస్తుంది.ప్రయాణాలు సిద్ధిస్తాయి. సూర్యధ్యానం శుభప్రదం.

**కన్య**



గొప్ప ఫలితాలు సొంతమవుతాయి. మీ మీ రంగాల్లో మంచి ఫలితాలున్నాయి. మీ బుద్ధిబలంతో అధికారులను ప్రసన్నం చేసుకుంటారు. పెద్దల అనుగ్రహంతో కొత్త పనులను నిర్విఘ్నంగా ప్రారంభిస్తారు. బుద్ధిబలం బాగా పనిచేస్తుంది. ఒక వార్త ఆనందాన్నిస్తుంది. ధైర్య సాహసాలతో మరువలేని విజయాలు పొందుతారు. తోటివారి సహకారంతో సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. నెలాఖరులో మరింత మంచి జరుగుతుంది. తోటివారికి మేలు చేయాలనే ఆలోచన మిమ్మల్ని గొప్పవారిని చేస్తుంది.

**తుల :**



అదృష్టసిద్ధి కలదు. వృత్తిపరమైన ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకూల వాతావరణం. క్రమంగా ఉన్నతస్థితికి ఎదుగుతారు. మానసికంగా ధృడంగా ఉంటారు. మీ బుద్ధిబలంతో ఆపదలను ఎదుర్కొంటారు. మీ అధికార పరిధి పెరుగుతుంది. మీ స్వధర్మం మిమ్మల్ని రక్షిస్తుంది. బంధుమిత్రులను కలుస్తారు. స్థిరాస్తి కొనుగోలు విషయంలో ముందడుగు వేస్తారు. కీలక వ్యవహారాల్లో పెద్దల ఆశీర్వాదం లభిస్తుంది. ఆత్మీయుల సహకారం లభిస్తుంది. మీ పనితీరుకు ప్రశంసలు అందుతాయి. ఎవరితోనూ విభేదించకండి. నెలాఖరులో మంచి ఫలితాలు సాధిస్తారు. లక్ష్మీదేవి ధ్యానం శుభప్రదం.

**వృశ్చికం:**



ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక శుభవార్త మీ మనోధైర్యాన్ని పెంచుతుంది. శుభకార్యక్రమాల్లో ఖర్చులు అదుపు తప్పే సూచనలున్నాయి. కొన్ని పరిస్థితులు మీ ఉత్సాహాన్ని నీరుగారుస్తాయి. కీలక నిర్ణయాలు తీసుకొనేటప్పుడు అస్థిరంగా వ్యవహరిస్తారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. బంధువుల వ్యవహారాల్లో అతిచొరవ తీసుకోవద్దు. చేపట్టే కార్యక్రమాల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమించే ప్రయత్నం చేస్తారు. దైవారాధన మానవద్దు.

మిగతా ప్రక్క పేజీలో...

37వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:** మీ కల సాకారమవుతుంది. తోటివారి సహాయ సహకారాలు అందుతాయి. అధికారుల అనుగ్రహం పొందడానికి కాస్త కష్టపడాల్సి వస్తుంది. బంధుమిత్రులను కలుపుకొని పోవడం వల్ల సమస్యలను అధిగమిస్తారు. సమస్యలకు కుంగిపోకుండా మనోబలంతో ముందుకు సాగండి, అన్నీ సర్దు కుంటాయి. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. స్థానచలన సూచనలున్నాయి. అనవసర ధనవ్యయాన్ని తగ్గించుకుంటే మంచిది. శివారాధన శుభాన్నిస్తుంది.

**మకరం :** ఇది మిశ్రమకాలం. శారీరక శ్రమ పెరుగుతుంది. ముఖ్యమైన పనులు ప్రారంభించే ముందు కుటుంబసభ్యుల సహకారం తప్పనిసరిగా తీసుకోవాలి. సంపూర్ణ అవగాహనతో పని చేయాలి. ఆర్థికంగా అంత అనుకూలమైన కాలం కాదు. రుణబాధ పెరగకుండా చూసుకోవాలి. ఊహించని ఇబ్బందులు వస్తాయి. వ్యాపారంలో అనుభవజ్ఞుల సలహాలు మేలైన ఫలితాలను ఇస్తాయి. కొన్ని సంఘటనలు కాస్త మనస్తాపాన్ని కలిగిస్తాయి. మనోబలం తగ్గకుండా కాపాడుకోవాలి. దైవారాధన కొనసాగించండి.

**కుంభం :** ఉద్యోగస్తులకు శుభకాలం. కీలక వ్యవహారాల్లో అనుభవజ్ఞుల సలహాలు మేలు చేస్తాయి. ఆర్థిక వ్యవహారాలు లాభిస్తాయి. అనుకున్న సమయానికి పనులను పూర్తి చేస్తారు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. స్నేహితులతో కలసి ఆనందాన్ని పంచుకుంటారు. కొత్త వస్తువులను కొంటారు. పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగండి, మంచి జరుగుతుంది. దైవబలం పెరుగుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. హనుమద్ ఆరాధన శుభప్రదం.

**మీనం :** క్రమంగా ఉన్నత స్థితికి ఎదుగుతారు. ఆత్మవిశ్వాసం మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. అనవసర విషయాలను అతిగా ఆలోచించకండి. ఆర్థింగా కలిసొస్తుంది. ఇబ్బంది పెట్టే సంఘటనలున్నాయి. మనోబలం తగ్గకుండా చూసుకోండి. వృత్తి నిర్వహణలో ప్రోత్సాహకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. చెడ్డవాళ్లతో చేరడం వల్ల మీ నిర్ణయాల్లో స్థిరత్వం ఉండదు. దగ్గరి వారితో విభేదాలు రాకుండా చూసుకోవాలి. ఆంజనేయస్వామిని ఆరాధించండి.

# క్లాసిఫైడ్స్


**యజుర్వేద సంధ్యావందనం వి.సి.డి**

యజుర్వేద సంధ్యావందనం వి.సి.డి మరియు సంధ్యావందనం పుస్తకం వెల రూ. 150/-, యం.ఓ లేదా పేటి.యం లేదా యస్.బి.ఐ ఆన్‌లైన్‌ద్వారా చెల్లించవచ్చు. గ్రామీణ ప్రాంతాల వారు మరియు ఇతర రాష్ట్రాలవారు రిజిష్టర్‌పోస్టులో పంపుటకు రూ. 200/- చెల్లించవలెను. వివరాలకు: యజ్ఞోపవీతం కార్యాలయం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా, సెల్:9966250 595ను సంప్రదించగలరు

**యజ్ఞోపవీతం' పత్రిక**
**పాఠకులకు, వ్యాపారస్తులకు అద్భుత అవకాశం**

జ్యోతిష్యం, వాస్తు, యంత్రం, పుస్తకాలు, వస్తువులు, స్థలం, ప్లాటు ఇలాంటి ప్రకటనలు ఏవైనా తదితర **"యజ్ఞోపవీతం"** పత్రికలో ఒక నెల ప్రచురించుటకు కేవలం రూ. 200/-మాత్రమే, **వరుసగా 3నెలలు ప్రకటన ఇచ్చిన, మరో నెల ఉచితంగా ప్రచురించబడుతుంది.** వివరాలకు: 9966250595ను సంప్రదించండి!

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5**

**వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధం :- 4.**

**600మంది వధూ, వరుల జాబితా అన్ని శాఖల** వారికి, అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. **రెండూకలిపివెల రూ.500/-**, కావలసిన వారు సంప్రదించగలరు- **యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966**


Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com



Cell : 9966250595
9440458966



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

**శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,**
**త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ పలలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పక్విమాత్రం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన
**శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.

## సత్రంలో గల సదుపాయములు

- మినరల్ వాటర్ సౌకర్యం.
- అందరికీ టేబుల్ మీల్స్ సాంప్రదాయంగా క్రింద కూర్చునే వారికి కూడా అవకాశం కలదు.
- సత్రంలో 16 గదులు కలవు. వాటిలో 6 గదులకు ఏ. సి. సౌకర్యం కలదు.
- వేడి నీటి సౌకర్యం కలదు.
- శ్రీమత్ బాల త్రిపుర సుందరీ అమ్మవారి దేవస్థానికి 20 అడుగుల దూరంలో ఈ సత్రం కలదు.
- సత్రం ఆవరణలో పూల మొక్కలు ఆహ్లాదమైన వాతావరణం కలదు.
- వాహనాల పార్కింగ్ అవకాశం కలదు. గోపూజ చేయించుకోవచ్చును.

అమ్మవారి వద్ద మొక్కుబడులుగా బారసాల, ఉపనయనం, వివాహం చేసుకొనేందుకు
ప్రత్యేక హాలు " శ్రీమత్ బాల త్రిపుర సుందరి కళ్యాణ సదన్ " కలదు. ముందుగా రిజర్వ్ చేసుకొనగలరు.

**Bank of Baroda : A/c. No. 41750100010473 IFS Code : BARB0MARKAP**


అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 /
IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్టులో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
SBI Online Tripuranthakam Current A/c No. 34626806882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Licensed to Post Without Prepayment No. PMGK/RNP/Yagnopaveetham 2016-2018 Despatch Date : every Month 4th
July 2018 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20596/2007 Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019

# బ్రాహ్మణ వధూవరులకు యజ్ఞోపవీతం పత్రిక అద్భుత అవకాశం !





యజ్ఞోపవీతం మాసపత్రిక మార్చి 2018 నుండి ఇక ప్రతి నెలా **8 పేజీల వధూవరుల తాజా సమాచారం** అందిస్తున్నది. కావున వధూవరుల తల్లిదండ్రులు ఈ అద్భుత అవకాశాన్ని వినియోగించుకోండి.

మీ అబ్బాయి / అమ్మాయి వివరాలకు కేవలం రూ. 100/-, 6 నెలలకు రూ. 500/-, ఫోటోతో నెలకు రూ. 200/-లు, 6 నెలలకు రూ. 1000/- లకు ప్రచురించబడును. మీ వివరాలు 99662 50595 కు వాట్సాప్‌లోను లేదా యజ్ఞోపవీతం Email కు గాని పంపవచ్చు.

| | |
|---|---|
| వార్షిక చందా | : రూ. 200/- |
| 2 సం॥లకు | : రూ. 390/- |
| 3 సం॥లకు | : రూ. 580/- |
| 5 సం॥లకు | : రూ. 950/- |
| జీవితచందా | : రూ. 2000/- |

జీవిత చందాదారులకు మాత్రమే యజుర్వేద సంధ్యావందనం VCD + పుస్తకం ఉచితంగా పంపబడును.

అమౌంట్ Paytm 99662 50595 కు లేదా SBI A/c. No. 30186257965 IFS Code : SBIN0012918 కు పంపవచ్చు. లేదా M.O. యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 94404 58966 కు సంప్రదించవచ్చు.

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell : 9440458966
Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph 08596 222325 Editor : ORUGANTI MALLIK